RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :190 శుక్రవారం , అక్టోబర్ 31, 2025, పేజీలు -20 వెల :5/-

# వరంగల్‌ను ముంచెత్తిన తుపాను

## నేడు వరంగల్‌కు సీఎం రేవంత్

## సీఎం రేవంత్ కీలక ఆదేశాలు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** మొంథా తుపాను వరంగల్ జిల్లాను ముంచెత్తింది. భారీ వరదలకు అనేక ప్రాంతాలు నీటమునిగాయి. ఈ క్రమంలో జిల్లాలో వరదలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. వరంగల్?లో వరద బాధితులకు అందించే సహాయక చర్యలను ముమ్మరం చేయాలని సీఎం ఆదేశించారు. వెంటనే అవసరమైనన్ని - **మిగతా2లో**



## తెలంగాణలో భారీ వర్షాలు..

## నీటమునిగిన పంట పొలాలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** మొంథా తుఫాన్ కారణంగా భారీ వర్షాలు కురిస్తున్నాయి. హుజురాబాద్, శంకరపట్నం, సైదాపూర్ మండలాల్లో వందలాది ఎకరాల్లో వరి పంట నీట మునిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేశవపట్నం వాగు ఉప్పొంగడంతో ఐకేపీ కేంద్రం గోడ కూలి నిల్వ ఉంచిన వరి ధాన్యం కొట్టుకుపోయినట్లు రైతులు తెలిపారు. వాగు ఉప్పొంగడంతో.. సైదాపూర్‌కు రాకపోకలు నిలిచిపోయాయి. హుజురాబాద్‌లో కూడా చిలుకవాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో.. జూపాక రోడ్డు తెగి పోయింది. భారీ వర్షం కారణంగా రోడ్డుపై ఆరబెట్టిన వడ్లు కూడా కొట్టుకుపోయినట్లు రైతులు ఆందోళన **మిగతా2లో**

## మొంథా తుపాన్ ప్రభావంపై కలెక్టర్లతో

## సీఎం రేవంత్ వీడియో కాన్ఫరెన్స్

డేంజర్‌లో 16 జిల్లాలు..

-ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్, ఉమ్మడి నల్గొండ జిల్లాల్లో మొంథా తుపాన్ ప్రభావం అధికంగా ఉండగా, హైదరాబాద్ సహా ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తుండడంతో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

-మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ జంక్షన్‌లో గోల్కొండ ఎక్స్‌ప్రెస్, గుండ్రాతి మడుగు స్టేషన్‌లో కోణార్క్ ఎక్స్‌ప్రెస్ నిలిచిపోవడంతో పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే అధికారులు దారిమళ్లించిన నేపథ్యంలో ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు.- మిగతా2లో



## కేంద్ర సహకారంతో

## రైతులను ఆదుకుంటాం: మంత్రి పొన్నం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**



సిద్దిపేట జిల్లా కోహెడలో వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం పర్యటించారు. పోరెడ్డిపల్లి గ్రామంలో భారీ వర్షం కారణంగా జరిగిన పంట నష్టాన్ని పరిశీలించారు. వరదలతో దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించారు. పంట నష్టంతో ఆవేదన చెందుతున్న రైతులతో మాట్లాడారు. అనంతరం మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ.. హుస్నాబాద్ నియోజకవర్గం మూడు జిల్లాల పరిధిలో ఉందని.. పూర్తిగా జలమయం అయిందని తెలిపారు. రైతాంగం పూర్తిగా నష్టపోయిందన్నారు. వేలాది ఎకరాల్లో ధాన్యం దెబ్బతిన్నదని.. **-మిగతా2లో**

## నోడౌట్.. జూబ్లీహిల్స్‌లో

## బీఆర్ఎస్ విజయం ఖాయం..




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధించడం ఖాయమని మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ముషీరాబాద్‌కు చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు మద్దతుగా ప్రచారం చేసేందుకు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్‌తో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ హయాంలోనే తెలంగాణ అన్ని విధాలా అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. **-మిగతా2లో**



- మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్

## బిజెపిది ద్వంద్వ వైఖరి

-మహేష్ కుమార్ గౌడ్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** దేశ క్రీడాకారుడు అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తే బిజెపి నాయకులు ద్వంద్వ వైఖరితో అడ్డుకుంటున్నారని పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. గురువారం నగరంలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో బిజెపి రాజస్థాన్‌లోని గంగానగర్ జిల్లా శ్రీ కరుణ్‌పూర్ నియోజకవర్గం ఉప ఎన్నిక బిజెపి అభ్యర్థిగా ఉన్న సురేంద్ర పాల్‌సింగ్‌ను క్యాబినెట్‌లో మంత్రిగా చేశారు. ఉప ఎన్నిక అభ్యర్థిని మంత్రిగా చేస్తే తప్పులేనిది? అజారుద్దీన్ మంత్రి చేస్తే తప్పేంటని బిజెపి నేతలను సూటిగా ప్రశ్నించారు. బిజెపి, బిఆర్ఎస్ చీకటి ఒప్పందాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని తెలిపారు. అజారుద్దీన్ కేబినెట్‌లోకి తీసుకోవాలని సిఎం భావిస్తే దాన్ని అడ్డుకునేందుకు బిజెపి కుటీల ప్రయత్నం చేస్తోందని **-మిగతా2లో**

## కేబినెట్ లోకి తీసుకుంటే ఎవరైనా

## స్వాగతించాలి: భట్టి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**



దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చిన క్రీడాకారుడు.. ముహమ్మద్ అజారుద్దీన్ అని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. అజారుద్దీన్ ను కేబినెట్ లోకి తీసుకోవద్దని లేఖలు రాస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్ బిడ్డ.. మన కీర్తిపతాకాలను **-2లో**

## విమానంలో గుండెపోటు..

### ఆస్పత్రికి ప్రయాణికుడి తరలింపు

### అప్పటికే మృతి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**

జెడ్డా నుంచి శంషాబాద్ వస్తున్న విమానంలో ప్రయాణికుడికి గుండెపోటు వచ్చింది. జెడ్డా నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వస్తున్న 6ఈ68 ఇండిగో విమానంలో నగరంలోని అంబర్‌పేటకు చెందిన మహ్మద్ ఖాసీం(79)కు ఊపిరి పీల్చుకోవడంలో ఇబ్బంది పడ్డాడు. మరికొద్ది సేపట్లో విమానం ల్యాండ్ అవుతుందనగా చాతీలో నొప్పి వస్తున్నట్లు ఎయిర్‌లైన్స్ సిబ్బందికి చెప్పారు. **-2లో**

## ప్రభుత్వ ఆసుపత్రిలో దారుణం..

### బ్రతికుండగానే మార్చురీలో..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**




ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్య ఘటనపై ప్రజలు మండిపడుతున్నారు. అనారోగ్యంతో చికిత్స కోసం ఆస్పత్రికి వచ్చిన ఓ రోగిని.. ఆధార్ కార్డు లేదనే నెపంతో సిబ్బంది ఆసుపత్రిలో చేర్చుకోకపోవడం అమానుషంగా మారింది. అతడి ఆరోగ్య పరిస్థితి ఏంటని, ఆ సిబ్బంది కనీసం కనికరించి చికిత్స చేయడానికి కూడా **-మిగతా2లో**

## చిన్నపిల్లల కిడ్నాపర్ రోహిత్ ఎన్‌కౌంటర్..



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ముంబైలో కిడ్నాపైన 20 మంది చిన్నారులను పోలీసులు సురక్షితంగా కాపాడు. చిన్నారులను రక్షించే ప్రయత్నంలో కిడ్నాపర్ రోహిత్ ఆర్యను పోలీసులు ఎన్‌కౌంటర్ చేశారు. గురువారం (అక్టోబర్ 30) ముంబైలోని పోవై ప్రాంతంలోని ఆర్ఏ స్టూడియోలో కిడ్నాపర్ రోహిత్ చాలా మంది పిల్లలను బందించాడు.సమాచారం అందుకున్న ముంబై **-మిగతా2లో**

## జోరుగా మంత్రులు జూపల్లి, దామోదర

## ఎన్నికల ప్రచారం



### -నవీన్ యాదవ్ స్థానికుడు, ప్రజా నాయకుడు

### -అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరిన మంత్రులు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహా. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రచారం జోరుగా సాగుతోంది. ఎర్రగడ్డ డివిజన్ లో మంత్రులు జూపల్లి కృష్టారావు, దామోదర రాజనర్సింహా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ **-మిగతా2లో**

## భీకర ప్రవాహం..

### తెలంగాణ ప్రాజెక్టులకు పోటెత్తుతోన్న వరద

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణాలోని అన్ని ప్రాజెక్టులకు వరద ప్రవాహం పోటెత్తుతోంది. నిజాంసాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో 3 గేట్లు ఎత్తివేశారు. ప్రాజెక్టు ఇన్ ఫ్లో 20 వేల క్యూసెక్కులుగా ఉండగా, ఔట్ ఫ్లో కూడా 20 వేల క్యూసెక్కులు ఉంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 1405 అడుగులు కాగా, ప్రస్తుతం 1405 అడుగులుకు చేరిపోయింది. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి సామర్థ్యం 17 టిఎంసిలు కాగా, ప్రస్తుతం 17 టిఎంసిల నీరు ప్రాజెక్టులో ఉంది. దీంతో మూడు గేట్లు ఎత్తివేసి నీటిని దిగువకు వదులుతున్నారు. కాగా, నిజాంసాగర్ ప్రాజెక్టు కామారెడ్డి జిల్లా, నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట గ్రామం వద్ద మంజీరా నదిపై నిర్మించిన సంగతి తెలిసిందే.అటు, శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టులోకి సైతం భారీగా వరద పోటెత్తుతోంది. ఈ ప్రాజెక్టు ఇన్ ఫ్లో 1,09,654 క్యూసెక్కులు ఉండటంతో, 32 గేట్ల ఎత్తివేసి నీటిని కిందికి వదులుతున్నారు. **-మిగతా2లో**



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం
GENERAL NEWS

## కేంద్ర సహకారంతో రైతులను ఆదుకుంటాం

**-మొదటి పేజీ తరువాయి:** ఇప్పుడే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారని.. హుస్నాబాద్‌లో పర్యటించాలని ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేశామన్నారు. రైతులను ఆదుకుంటామని ప్రభుత్వం హామీ ఇస్తుందని తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ రాజకీయాలకు అతీతంగా రైతాంగాన్ని ఆదుకోవాలని.. ఇక్కడ పర్యటించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారం తీసుకొని బాధ్యతగా రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వరదలు వచ్చినప్పుడు అధికారులు ప్రజల మధ్యే ఉండి నష్టపోయిన పంటలను అంచనా వేయాలని, భారీ వరదలకు జరిగిన నష్టాన్ని మొత్తం రికార్డ్ చేయాలని అధికారులను ఆదేశించామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## నోడౌట్.. జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ విజయం ఖాయం..

**-మొదటి పేజీ తరువాయి:** జూబ్లీహిల్స్‌లో ప్రజలు బీఆర్ఎసకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా మైనార్టీలు బీఆర్ఎస్ వెంటే ఉన్నారని పేర్కొన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించడంతో ప్రజలు కాంగ్రెస్?పై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని ఈ ఉప ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ చేసిన అభివృద్ధిని ప్రజలు మరిచిపోరని అన్నారు. షేక్‌పేటలో త్వరలో జరిగే కేటీఆర్ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా ముఠా జైసింహ కొప్పుల ఈశ్వర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు వై. శ్రీనివాసరావు, సీనియర్ నాయకుడు బింగి నవీన్, డివిజన్ ఉపాధ్యక్షుడు శంకర్‌గౌడ్, సోషల్‌మీడియా ఇన్‌చార్జి ప్రవీణ్, సాయి పాల్గొన్నారు.

## కేబినెట్ లోకి తీసుకుంటే ఎవరైనా స్వాగతించాలి: భట్టి

**-మొదటి పేజీ తరువాయి :** మన కీర్తిపతాకాలను రెపరెపలాడించిన వ్యక్తి అని దేశ రాశారని ఔన్నత్యాన్ని ప్రపంచపటంలో నిలబెట్టిన వ్యక్తి అజారుద్దీన్ అని ప్రశంసించారు. అజారుద్దీన్ ను కేబినెట్ లోకి తీసుకుంటే ఎవరైనా స్వాగతించాలని సూచించారు. బిఆర్ఎస్ ను గెలిపించడంలో భాగంగానే బిజెపి నేతలు లేఖలు రాశారని అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి బిఆర్ఎస్ పార్టీ సహకరించిందని భట్టి మండిపడారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బిజెపి బలహీన వ్యక్తిని నిలబెట్టారని, అజారుద్దీన్ కు కేబినెట్ లో స్థానం కల్పించవద్దనే కుట్ర కనిపిస్తోందని ధ్వజమెత్తారు. అజారుద్దీన్ ను కేబినెట్ లోకి తీసుకోకుండా గవర్నర్ పైనా ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తోందని, గవర్నర్ గొప్ప వ్యక్తి.. ఇలాంటి ఒత్తిళ్లకు లొంగరని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## విమానంలో గుండెపోటు..

**-మొదటి పేజీ తరువాయి :** వారు అతనికి సీపీఆర్ చేశారు. ఉదయం 9.27 గంటలకు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో విమానం ల్యాండ్ అయిన వెంటనే ఎయిర్‌పోర్టులోని అపోలో ఆస్పత్రికి తరలించారు. ఖాసీంను పరిశీలించిన డాక్టర్లు అప్పటికే గుండెపోటుతో మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతదేహాన్ని ప్రైవేటు అంబులెన్స్‌లో అంబర్‌పేటలోని స్వగ్రహానికి తరలించారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో దారుణం..

**-మొదటి పేజీ తరువాయి :** ఆస్పత్రి ఆవరణలోనే బాధితుడు రెండు రోజులు పడిగాపులుకాసినా పట్టించుకోలేదు. అయితే, అతడు ఏ మాత్రం ఉలుకు పలుకు లేకుండా ఉండటంతో, అతడి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంది? ఏంటి అని ఏ మాత్రం తెలుసుకోకుండా మృతి చెందాడనే అనుమానంతో అతడి బాడీని మార్చురీకి పంపించారు. అయితే, ఉదయం మార్చురీ గదిని శుభ్రం చేయడానికి వచ్చిన స్వీపర్లు రోగి కదలికలను గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు ఆస్పత్రిలో చేర్పించి అతడికి చికిత్స చేయిస్తున్నారు. రోగి చిన్నగూడూరు మండలం జయ్యారం గ్రామానికి చెందిన రవిగా అధికారులు గుర్తించారు. అయితే, ఈ ఘటన వెలుగులోకి రావడంతో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆధార్ కార్డు లేకుండా ఆసుపత్రిలో చికిత్స చేయరా? మరి అలాంటప్పుడు ప్రభుత్వ ఆసుపత్రి అని పేరు పెట్టడం ఎందుకు? అని విమర్శలు గుప్పిస్తున్నారు. అధికారులు ఈ ఘటనపై స్పందించాలని, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## చిన్నపిల్లల కిడ్నాపర్ రోహిత్ ఎన్‌కౌంటర్..

**-మొదటి పేజీ తరువాయి :** ముంబై పోలీసులు రంగంలోకి దిగి చిన్నారులకు కాపాడారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. “ చిన్నారులను కాపాడేందుకు ఆర్ఏ స్టూడియోలోకి పోలీసులు బాత్రూమ్ డోర్ నుంచి ప్రవేశించారు. అయితే, నిందితుడి వద్ద ఎయిర్ గన్ తోపాటు పలు రసాయన పదార్థాలు ఉన్నాయి. పోలీసులు పదేపదే లొంగిపోవాలని కోరారు. కానీ నిందితుడు అంగీకరించలేదు. ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. పరిస్థితి దిగజారడంతో పోలీసులు కాల్పులు జరపాల్సి వచ్చింది. ఈ ఘర్షణలో ఆర్యకు తుపాకీ గాయం అయింది. దీంతో అతన్ని వెంటనే చికిత్స కోసం జోగేశ్వరి ట్రామా ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయం కావడంతో చికిత్స పొందుతూ కిడ్నాపర్ రోహిత్ మరణించాడు. తర్వాత పిల్లలందరినీ స్టూడియో నుంచి సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ఈ ఘటనపై దర్యాప్తు జరుగుతోంది” అని తెలిపారు.

# వరంగల్‌ను ముంచెత్తిన తుపాను...

**-మొదటి పేజీ తరువాయి :** పడవలను అక్కడికి పంపించాలని, వివిధ జిల్లాల్లో అందుబాటులో ఉన్న ఎస్?డీఆర్?ఎఫ్? సిబ్బందిని తక్షణమే తరలించాలని సీఎస్?, డీజీపీకి ఆదేశాలు జారీ చేశారు. హైడ్రా సిబ్బందిని, హైడ్రా వద్ద ఉన్న వరద సహాయక సామాగ్రిని కూడా అత్యవసరమైన చోట వినియోగించుకునే చర్యలు చేపట్టాలన్నారు. ముంపు ప్రాంతాల్లో ఉన్న వారిని వెంటనే సురక్షిత ప్రాంతానికి తరలించాలని, ఎక్కడైనా వరదలో ఇండ్ల కప్పులు, బంగ్లాలపై చిక్కుకున్న కుటుంబాలకు డ్రోన్ల ద్వారా తాగు నీటితో పాటు?, ఫుడ్ పాకెట్లు సరఫరా చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. కాగా.. శుక్రవారం వరంగల్ జిల్లాకు వెళ్లనున్న సీఎం... వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించనున్నారు. రేపు వరంగల్, హుస్నాబాద్ ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించనున్నారు. కాగా.. వరంగల్ నగరాన్ని మొంథా తుపాను అతలాకుతలం చేసింది. భారీ వర్షాలకు జనజీవనం స్తంభించింది. అనేక ప్రాంతాలు వరద నీటిలో చిక్కుకున్నాయి. వరంగల్ నగరంలోని 30 ముంపు కాలనీలతో పాటు హనుమకొండలోని 15 ముంపు కాలనీవాసులను సురక్షితంగా పునరావాస కేంద్రాలకు డిజాస్టర్ సిబ్బంది తరలించింది. హనుమకొండలో మూడు పునరావాస కేంద్రాలు, వరంగల్లో 9 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 1200 మందిని సురక్షితంగా పునరావాస కేంద్రాలకు తరలించారు. గ్రేటర్ పరిధిలో ఏడు ప్రత్యేక బృందాలను వరంగల్ మహా నగర పాలక సంస్థ కమిషనర్ ఏర్పాటు చేసింది. ఏడు బృందాల ద్వారా సహాయ చర్యలను సిబ్బంది చేపట్టింది. మరోవైపు భారీ వర్షం నేపథ్యంలో పాఠశాలలకు జిల్లా కలెక్టర్ సెలవు ప్రకటించారు.

## మొంథా తుపాన్ ప్రభావంపై కలెక్టర్లతో సీఎం రేవంత్ వీడియో కాన్ఫరెన్స్

**-మొదటి పేజీ తరువాయి :**

-ధాన్యం సేకరణ కేంద్రాల్లో జాగ్రత్తలు తీసుకోవాలి

-తుపాన్ ప్రభావం అధికంగా ఉన్న జిల్లాల్లో ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు సమన్వయంతో పనిచేయాలని, జిల్లా కలెక్టర్లు ఆయా బృందాలకు తగిన మార్గదర్శకత్వం వహించాలని సూచించారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండి, లోతట్టు ప్రాంతాల కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలన్నారు.

లినీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లకు మరియు క్షేత్రస్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలన్నారు.

-రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లో లెవల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలను పూర్తిగా నిషేధించాలని, పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.

-తుపాన్ ప్రభావంతో వర్షపు నీరు నిలువ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించే అవకాశం ఉన్నందున నగర, పురపాలక, గ్రామ పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి చెప్పారు.

-వైద్యారోగ్య శాఖ తగినంత మందులు అందుబాటులో ఉంచుకోవాలని, అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రాణనష్టం, ఆస్తినష్టం, పశునష్టం చోటుచేసుకోకుండా అన్ని శాఖలు జాగ్రత్తలు వహించాలన్నారు.

-రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి గారు సూచించారు. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్‌డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలని ఆదేశించారు.

## తెలంగాణలో భారీ వర్షాలు.. నీటమునిగిన పంట పొలాలు

**-మొదటి పేజీ తరువాయి :** అలాగే.. సిద్దిపేట జిల్లా చేర్యాల, కొమురవెల్లి, మద్దూర్, దూల్మిట్ట మండలల్లో వరి పంటకు అపార నష్టం వాటిల్లింది. చేర్యాల మండలంలో.. భారీగా వరద నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు ముస్త్యాల వద్ద రాగికుంట పొంగిపొర్లడంతో చేర్యాల - హుస్నాబాద్‌కు రాకపోకలు నిలిచిపోయాయి. వర్షం కారణంగా.. భారీగా ధాన్యం తడిసినట్లు రైతులు తెలిపారు. తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. మద్దూర్‌లో 22 సెం.మీ, దూల్మిట్ట 19 సెం.మీ, చేర్యాల 17సెం.మీ, కొమురవెల్లి 12సెం.మీల వర్షపాతం నమోదు అయినట్లు అధికారులు వెల్లడించారు. మొంథా తుఫాన్ కారణంగా.. తెలంగాణలోని పలు జిల్లాల్లో కురిసిన భారీ వర్షం బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిశాయి. వర్షాల కారణంగా భారీగా పంట నష్టం వాటిల్లింది. కుండపోత వర్షాలకు వరంగల్ - ఖమ్మం ప్రధాన రహదారిపై భారీగా వరదనీరు చేరింది. దీంతో ఆ రూట్‌ని పోలీసులు తాత్కాలికంగా మూసివేశారు. తుఫాన్ ప్రభావంతో వరంగల్, హనుమకొండ తడిసి ముద్దయింది. ఈ మేరకు జిల్లాల్లో ఆకస్మిక వరదలు వచ్చే ప్రమాదం ఉందని, ప్రజలు బయటకు రావొద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు. అయితే చాలా జిల్లాల్లో వరి ధాన్యం, మొక్క జొన్న పంటలు, చేతి కొచ్చిన పత్తి పంట తడిసి పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

## బిజెపిది ద్వంద్వ వైఖరి:మహేష్ కుమార్ గౌడ్

**-మొదటి పేజీ తరువాయి :** క్రీడా ప్రపంచానికే కాదు ఎంపీగా అజారుద్దీన్ ప్రజలకు సేవలందించారు. అజారుద్దీన్‌ను మంత్రి కాకుండా ఎలక్షన్ కమిషన్‌కు బిజెపి నేతలు ఫిర్యాదు చేయడం విచారం వ్యక్తం చేశారు. అనైతికంగా అజారుద్దీన్ మంత్రి కాకుండా బిజెపి, బిఆర్ఎస్ అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అజారుద్దీన్‌తో ప్రమాణ స్వీకారం చేయించకుండా రాష్ట్ర గవర్నర్‌పైన బిజెపి ఒత్తిడి తీసుకువస్తోందని సమాచారం ఉందని తెలిపారు. బిజెపితో బిఆర్ఎస్ కుమ్మక్కై ఉందని కెసిఆర్ కూతురు కవిత స్వయంగా చెప్పారని గుర్తు చేశారు. మైనార్టీలకు లబ్ది చేకూరుతుందనే ఉద్దేశ్యంతోనే అజారుద్దీన్ ప్రమాణ స్వీకారాన్ని బిజెపి అడ్డుకుంటోందని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడం ఖాయమని జోస్యం చెప్పారు. అజారుద్దీన్, కోదండరాంను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసి కేబినెట్ గవర్నర్‌కి పంపింది. అక్కడ పెండింగ్‌లో ఉంది. కోర్టులో గెలిచి తీరుతామన్న నమ్మకముందని అన్నారు. అజారుద్దీన్ కేబినెట్‌లోకి రావడం ఖాయమని ఖరాఖండిగా పేర్కొన్నారు. కార్యక్రమంలో గడుగు గంగాధర్, అరికెల నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా మంత్రులు జూపల్లి, దామోదర ఎన్నికల ప్రచారం

**-మొదటి పేజీ తరువాయి :** జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహా. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రచారం జోరుగా సాగుతోంది. ఎర్రగడ్డ డివిజన్ లో మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఛత్రపతి శివాజీ నగర్, ఆనంద్ నగర్, బంజారా నగర్, ప్రేమ్ నగర్, ఓల్డ్ సుల్తాన్ నగర్, నూర్ మజిద్, న్యూ సుల్తాన్ నగర్, జామా మజిద్, నేతాజీ నగర్, రాజీవ్ నగర్ లో గడగడపకు తిరుగుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. పేదల సంక్షేమం కోసం ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, రూ. 500కే సబ్సిడీ గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం, నూతన రేషన్ కార్డులు పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. నవీన్ యాదవ్ స్థానికుడు కావడంతో ప్రజల సమస్యలపై పూర్తి అవగాహన ఉందని చెప్పారు. నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే నియోజకవర్గంలో రోడ్లు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామన్నారు. ఆయన గెలుపుతో జూబ్లీహిల్స్ అభివృద్ధి వేగవంతం అవుతుందని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కలిసి పని చేస్తున్నాయని మంత్రులు ధ్వజమెత్తారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ దండే విఠల్, ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి, డా. రాజేష్ రెడ్డి, శ్రీగణేష్, డైరీ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాములు, కార్పొరేటర్ విజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భీకర ప్రవాహం.. తెలంగాణ ప్రాజెక్టులకు పోటెత్తుతోన్న వరద

**-మొదటి పేజీతరువాయి :** ప్రస్తుతం ప్రాజెక్టు ఔట్ ఫ్లో 1,09,654 క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్టు ప్రస్తుత నీటి మట్టం 1091 అడుగులు, 80.5 టీఎంసీలు గా కొనసాగుతోంది. గోదావరి నదిపై నిజామాబాదు జిల్లా బాల్కొండ మండలములో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఉంది. దీని పూర్వపు పేరు పోచంపాడు ప్రాజెక్టు. గోదావరి నదిపై తెలంగాణలో ఇది మొట్టమొదటి ప్రాజెక్టు. మహారాష్ట్రలోని జైక్వాడి ప్రాజెక్టు తరువాత గోదావరి నదిపై దీనిని నిర్మించారు. ఇది.. రామగుండం థర్మల్ విద్యుత్ కేంద్రానికి నీరు సరఫరా చేసే ప్రాజెక్టు. తుఫాన్ నేపథ్యంలో భారీగా కురిసిన వర్షాలకు సింగూరు ప్రాజెక్టుకు కూడా వరద ప్రవాహం ఎక్కువగా ఉంది. ఎగువ నుంచి భారీగా వరద నీరు వస్తుండటంతో ఒక గేటు ఎత్తి అధికారులు నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుత ఇన్ ఫ్లో- 13388 క్యూసెక్కులుగా ఉంటే, ఔట్ ఫ్లో- 9581 క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్టులో ప్రస్తుతం నీటి నిల్వ- 17.133 టీఎంసీలు ఉంటే, దీని పూర్తి స్థాయి నీటి సామర్థ్యం- 29.917 టీఎంసీలు. సింగూరు డ్యాం తెలంగాణలోని సంగారెడ్డి పట్టణానికి సమీపంలోని సింగూరు గ్రామంలో ఉంది. ఇది నీటిపారుదల, జలవిద్యుత్, తాగునీటి ప్రాజెక్ట్ గా సేవలందిస్తోంది. హైదరాబాద్ నగరానికి త్రాగునీరు సింగూర్ డ్యాం నుండే వెళ్తుంది. సింగూర్ డ్యాం మంజీరా నదిపై నిర్మించారు. అటు, ఎల్లంపల్లి ప్రాజెక్టుకు కూడా భారీగా వరద నీరు వస్తోంది. దీంతో 23గేట్లు ఎత్తి వేసి, 2లక్షల క్యూ సెక్కుల నీరు దిగువకు విడుదల చేశారు. గడ్డెన్న వాగు ప్రాజెక్టు 2 గేట్లు ఎత్తి వేసి, 14 వేల క్యూ సెక్కుల నీరు కిందికి వదులుతున్నారు.

## యాదాద్రిలో రూ.1,90,000 లంచం తీసుకుంటూ ఎసిబి వలకు చిక్కిన దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** దేవాదాయ ధర్మాదాయ శాఖ ఎస్ఈ రామారావు ఎసిబి వలకు చిక్కారు. మిషనరీ ఖరీదు ఇప్పించడానికి రూ. 1, 90,000 లంచం ఓ కాంట్రక్టర్ నుంచి తీసుకుంటున్న ఎస్ఇ రామారావును ఎసిబి అధికారులు వలపన్ని పట్టుకున్నారు. వారం రోజుల క్రితం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఎస్ఇగా రామారావు బాధ్యతలు స్వీకరించారు. యాదగిరిగుట్టలో లడ్డు కౌంటర్లు టెండర్ ద్వారా ఓ కాంట్రాక్టర్ మిషనరీ సప్లై చేశాడు. మిషనరీ ఖరీదు 11,50,000 ఆ బిల్లు కాగా ఇప్పించడానికి 20% కమిషన్ ను ఆ కాంట్రాక్టర్ ను రామారావు అడిగారు. ఇద్దరి మధ్యలో ఒక లక్ష 90 వేల రూపాయలకు ఒప్పందం కుదిరింది. కాంట్రాక్టర్ ఎసిబి వాళ్ళని కలవడంతో నల్గొండ ఎసిబి అధికారులను కలిశారు. రామారావు ఆడియో కాల్స్ డేటాను సేకరించి మేడిపల్లిలో నిన్న సాయంత్రం రూ. 1,90,000 ఇస్తుండగా ఎసిబి అధికారులు పట్టుకున్నారు. రామారావుకు సంబంధించిన యాదగిరిగుట్ట దేవస్థానంలో కూడా కొన్ని ఫైల్స్ స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. రామారావుకు హైదరాబాదులోని ఎల్బీనగర్ లో ఉన్న ఇంటిపై కూడా ఎసిబి అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు. పూర్తి సమాచారం ఈ రోజు మధ్యాహ్నం వరకి తెలుస్తుందని ఎసిబి డిఎస్ పి చెప్పాడు. రామారావును జ్యూడిషియల్ రిమాండ్ కోసం నాంపల్లి కోర్టుకు తరలించారు. ఉమ్మడి నలగొండ జిల్లా ప్రజలకు ఇలాంటి సమాచారం ఉంటే మాకు ఇవ్వాలని ఎసిబి అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కోట్ల విలువచేసే ప్రభుత్వ భూమిని కాపాడిన హైడ్రా

**- ఫెన్సింగ్ వేసి పార్క్‌గా గుర్తింపు...**

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 30:**

నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని బృందావన్ కాలనీ లో ప్రజల విజ్ఞతతో మరోసారి ప్రభుత్వ ఆస్తిని హైడ్రా కాపాడిందని ఆకుల సతీష్ అన్నారు. 10 కోట్ల రూపాయల విలువైన పార్క్ స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించిన కబ్జాదారుల యత్నాలను అడ్డుకున్న హైడ్రా అధికారులు, ప్రజల సహకారంతో భూమికి ఫెన్సింగ్ వేసి ప్రభుత్వ ఆస్తిగా గుర్తించారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సర్వే నంబర్ 93లో ఉన్న 20 గుంటల స్థలం పార్క్‌గా 2020లో కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే మున్సిపల్ అధికారులు అభివృద్ధి పనులు చేయకపోవడంతో, గత రెండు నెలల క్రితం కొందరు కబ్జాదారులు ఆ స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించారు. ఈ ఘటనను గుర్తించిన




కాలనీవాసులు, ఆకుల సతీష్ టీం వెంటనే స్పందించి అడ్డుకున్నారు. హైడ్రా అధికారుల దిశానిర్దేశాల మేరకు బాచుపల్లి పోలీసులు ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేశారు. ఆపై ఆర్డీవో, కలెక్టర్ లను కలిసి డీఐ సర్వే చేయించడంతో భూమి ప్రభుత్వ ఆస్తిగా నిర్ధారితమైంది. దానికి సంబంధించిన స్కెచ్ ప్లాన్, పత్రాలతో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కలసి ఆకుల సతీష్ బృందం మెమోరాండం సమర్పించారు. హైడ్రా కమిషనర్ హామీ మేరకు, సీఐ నరేష్ ఆధ్వర్యంలో బుధవారం పార్క్ స్థలానికి ఫెన్సింగ్ వేసి, ప్రభుత్వ బోర్డు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేస్తూ హైడ్రా అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ, ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ పార్క్ కు నిధులు కేటాయించి అభివృద్ధి చేసి ప్రజా అవసరాలకు వినియోగంలోకి తేవాలి," అని కోరారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, చంద్రశేఖర్, కమేశ్వర్ రావు, మురళీధర్ రావు, సతీష్, శరత్ కుమార్, సుదీంద్ర వేర్ణా, ఎస్. కమేశ్వర రావు, సైలజా, కుసుమ, స్వాతి, కృష్ణ కుమార్, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# భిక్నూర్‌లో ఐక్యతా దినోత్సవం సందర్భంగా యూనిటీ రన్

**భిక్నూర్, అక్టోబర్ 30 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)**

భారత ఐక్యతకు ప్రతీకగా నిలిచిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా భిక్నూర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక యూనిటీ రన్ కార్యక్రమం నిర్వహించబడుతోంది. దేశం మొత్తం ఐక్యతా భావాన్ని ప్రతిబింబించే ఈ 2కి.మీ యూనిటీ రన్ అక్టోబర్ 31న ఉదయం 8 గంటలకు చర్చి గేట్, భిక్నూర్ నుండి ప్రారంభమవుతుంది. ఈ సందర్భంగా సబ్ఇన్స్పెక్టర్ డి. అంజనేయులు




మాట్లాడుతూ, "సర్దార్ పటేల్ గారి ఆలోచనలు, ఆయన స్ఫూర్తి మనందరికీ ఐక్యతా మార్గం చూపిస్తాయి" అని తెలిపారు. ప్రజలు, విద్యార్థులు, యువత ఈ రన్‌లో చురుకుగా పాల్గొని దేశ ఐక్యతా సందేశాన్ని మరింత విస్తరించాలని ఆయన పిలుపునిచ్చారు. భిక్నూర్ పోలీస్ శాఖ పర్యవేక్షణలో నిర్వహించబడే ఈ యూనిటీ రన్ స్థానిక ప్రజల ఉత్సాహం మధ్య విజయవంతంగా సాగాలి అని కోరారు.

# నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**-గంభీరావుపేట బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పెద్దవేని వెంకట్ యాదవ్**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 30**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పెద్దవేని వెంకట్ యాదవ్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రైతుల పంటలను వ్యవసాయ అధికారులతో ప్రభుత్వం వెంటనే అంచనా వేయించి ఆదుకోవాలనీ డిమాండ్ చేశారు అకాల వర్షాల వలన నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50 వేల చొప్పున నష్టపరిహారం అందించాలన్నారు. పంట చేతికి వచ్చే సమయంలో తుఫాను కురియటం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారు అన్నారు గాలికి వరి చేను అడ్డం పడిందని, గింజలు మొలక వచ్చే ప్రమాదం



ఉందన్నారు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి కనీసం కష్టం కూడా చేతికి రాకుండా నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కల్లాల్లో తడిసిన వడ్లను ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు ప్రభుత్వానికి ఎలక్షన్ల పైన ఉన్న శ్రద్ధ రైతులపై లేకపోవడం దురదృష్టకరమన్నారు. రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సహాయం చేసి తమ చిత్తశుద్ధి చాటుకోవాలన్నారు. రైతులకు పంట బీమా అమలు చేసి రైతులందరికీ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. వెంటనే ప్రభుత్వం కళ్ళు తెరిచి రాజకీయాలు మాని నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం అందించే దిశగా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# ములకలపల్లి లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాలల బంద్ విజయవంతం

**-పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి**

**-ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ముదిగొండ ప్రశాంత్ డిమాండ్.**

**ములకలపల్లి అక్టోబర్ 30 తెలంగాణ పత్రిక**

పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ముదిగొండ ప్రశాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిగ్రీ ఇంటర్ పీజీ యూనివర్సిటీ కళాశాలల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా భాగంగా మండల కేంద్రంలోని ఇంటర్ జూనియర్ కళాశాలలో విద్యార్థులు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఆయన




మాట్లాడుతూ... పేద విద్యార్థులు స్కాలర్షిప్ ఫీజు రెంబర్స్ మెంట్ బిల్లులపై ఆధారపడి విద్య ను అభ్యసిస్తున్న విద్యార్థులు ఫీజులు చెల్లించలేని పరిస్థితి విద్యా కు దూరం అయ్యే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగం పై విద్యార్థుల పై నిర్లక్ష్య ధోరణి తో వ్యవహరిస్తుందని అన్నారు. విద్యార్థులను విద్యా కు దూరం చేస్తూ ప్రభుత్వ రంగ విద్యా రంగాన్ని విస్మరిస్తుందని ఆరోపించారు. విద్యార్థులకు విద్యార్థి తల్లి తండ్రుల కి ప్రభుత్వ కాలేజీల పై నమ్మకం లేని పరిస్థితి ఏర్పడుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని నెలకొన్న విద్యారంగ సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నాగచైతన్య, అశ్విన్,అశోక్,మధు,సౌమ్య,సావ్య,కావ్య, స్వాతి,చందన,జాస్విక, నరేష్,దీపక్, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమల్లారెడ్డిలో సివిల్ రైట్స్ డే వేడుకలు

**భిక్నూర్, అక్టోబర్ 30 ( తెలంగాణ మండల ప్రతినిధి )**

భిక్నూర్ మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో గురువారం సివిల్ రైట్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజల సక్రమ హాజరుతో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ వేడుకలకు రెవిన్యూ ఇన్స్పెక్టర్ బాలయ్య, హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్, సబ్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు, జిపిఓ అశోక్ పీఎస్ హాజరై పౌర హక్కుల ప్రాముఖ్యతపై వివరాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి సభ్యుడు ఎస్ రాజలింగం, ఎమ్మార్పీఎస్ నాయకుడు నడి పోల్ల రామస్వామి, సొసైటీ



డైరెక్టర్ సల్మెడ బాబు, వంగూరు వెంకటేష్ కుమార్, సత్తూరి సిద్ధ రాములు, ఏరువ బిక్షపతి, ఎర్ర ధనరాజ్, దాకని రమేష్, గ్రామస్తులు పాల్గొని తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. వక్తలు మాట్లాడుతూ పౌర హక్కులు ప్రతి వ్యక్తికి లభించే మౌలిక హక్కులు అని, వాటిని కాపాడడం అందరి బాధ్యతగా పేర్కొన్నారు.

# నవీన్ యాదవ్ కు మద్దతుగా కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ నేతల ప్రచారం

**కూకట్‌పల్లి అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక)**

జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతూ వెంగళరావునగర్ 99వ డివిజన్ లో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ నాయకత్వంలో కేపీహెచ్‌బీ కాలనీ 114 డివిజన్ కాంగ్రెస్ నాయకులు మందలపు సాయిబాబుచౌదరి ప్రభృతులు



గురువారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. డివిజన్ పరిధిలోని మధురానగర్ తోపాటు వివిధ ప్రాంతాల్లో వారు ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ కరపత్రాలను అందజేసి నవీన్ యాదవ్ కు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వెంగళరావునగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కిలారి మనోహర్, నాయకులు ఈడుపుగంటి సుబ్బారావు, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ, హనుమంతరావు, మల్లేష్ యాదవ్, రత్నాకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్ర యూట్యూబ్ ఛానల్ లో అసత్య ప్రచారాలు. బోధన్ సబ్ కలెక్టర్కు వినతి పత్రం ఇచ్చిన గౌడ సంఘ సభ్యులు




**తెలంగాణ పత్రిక బోధన్ అక్టోబర్ 30:**

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని బోధన్ గౌడ్ సంఘం అధ్యక్షుడు పి.గంగాధర్ టి.సి.ఎస్ .1 అధ్యక్షునిపై బోధన్ ల ఎక్సైజ్ శాఖ ఉన్నందున ప్రభుత్వ గిడ్డంగుల శాఖ గోదాంలో కల్లు డిపో నిర్భయంగా నడుపుతున్న వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ అధికారులు ముఖ్యంగా ఎక్సైజ్ శాఖ వారు పట్టించుకోకపోవడం పి గంగాధర్ అనే వ్యక్తి అసత్య ప్రచారాల తో ఫిర్యాదు చేయడం ఇతను పై శాఖ పరిరమైన చర్యలు తీసుకోవాలని అలాగే చంద్ర యూట్యూబ్ ఛానల్ లో అసత్య ప్రచారాలు చేయించడం. ఒకటవ మరియు రెండవ సొసైటీల మధ్య గొడవలు. మూలంగా లా అండ్ ఆర్డర్ కు టిసిఎస్ ఒకటవ నంబర్ కల్లు డిపో ముయించాలని అదేవిధంగా గంగాధర్ గౌడ్ అనే వ్యక్తి బైరపురమని సాయి గౌడ్ అనే నన్ను చంపుతానని బెదిరించడం నువ్వేం చేస్తావో చెయ్యి అంటూ నన్ను బెదిరిస్తున్నాడు నా ఆస్తి నష్టం జరిగిన నాకు ప్రాణహాని ఉందని నాకు ఏం జరిగినా గంగాధర్ గౌడ్ మరియు వారి కుమారుల నుంచి నాకు చంపుతానని బెదిరించడం జరుగుతుంది నాకు ఏం జరిగినా వాళ్లే కారకులు ఇట్టి విషయంపై ప్రభుత్వ అధికారులు ఆయనపై తప్పనిసరిగా చర్య తీసుకోవాలని బైరపురం సాయి గౌడ్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

**-ఏఐటీయూసీ ఇచ్చోడ మండల కార్యదర్శి కల్లేపల్లి గంగయ్య**

**బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 30 :-**

అక్టోబర్ 31న ఏఐటీయూసీ 106వ వ్యవస్థాపక దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ ఇచ్చోడ మండల కార్యదర్శి కల్లేపల్లి గంగయ్య కోరారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ... .కార్మికుల కోసం కార్మిక చట్టాలను ఏర్పాటు చేయడం లో కీలక పాత్ర పోషించిన ఏకైక కార్మిక సంఘం ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అన్నారు. కార్మికులు కర్షకులు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



## ఫ్లాష్ ఫ్లాష్ ఫ్లాష్ వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే నాయిని పర్యటన.



**తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 30**

నీటీ ప్రవాహానికి అడ్డుగా ఉన్న వాటిని తొలగింపు. ఉదయం నుంచి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో గోకుల్ నగర్, గాంధీ నగర్, సమ్మయ్య నగర్ ప్రాంతాల్లో పర్యటించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి . ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## సమాజ రక్షణలో పోలీసులే నిజమైన హీరోలు

**- ఎస్సై అశోక్**

**- మండల కేంద్రంలో పోలీసుల కొవ్వొత్తుల ర్యాలీ**

**లోకేశ్వరం అక్టోబర్ 30 ( తెలంగాణ పత్రిక):**

సమాజ రక్షణలో భాగంగా తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించే పోలీసులే నిజమైన హీరోలని లోకేశ్వరం ఎస్ఐ అశోక్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా బుధవారం



రాత్రి లోకేశ్వరంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని భగత్ సింగ్ చౌరస్తా నుండి స్థానిక పోలీస్ స్టేషన్ వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరులకు జోహార్లు అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఎస్సై అశోక్ మాట్లాడుతూ.. ప్రజల భద్రత కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బంది త్యాగం ఎంతో గొప్పదని అన్నారు. ప్రజల రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాన్ని స్మరించుకోవాలని, వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# సమ్మయ్య నగర్ లో ఇదీ పరిస్థితి



తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 30

మొంథా తుఫాన్ ఎఫెక్ట్ నేపథ్యంలో హనుమకొండ జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. సమ్మయ్య నగర్ ప్రాంతంలో కురిసిన వర్షానికి భారీగా వరద నీరు రోడ్లపై నుంచి ప్రవహిస్తోంది. వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, ప్రజలు శిథిలావస్థకు చేరిన ఇళ్లల్లో ఉండకూడదని ప్రజాప్రతినిధులు, అధికారులు సూచిస్తున్నారు.

## ప్రభుత్వాలు మారుతున్నా సమస్యలు మారడం లేదు: గోపాల్పూర్ ప్రజలు



తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 30

ప్రభుత్వాలు మారుతున్నా తమ సమస్యలు మాత్రం మారడం లేదని హనుమకొండలోని గోపాల్పూర్ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ముందస్తుగా ఏ అధికారి కూడా తమకు సమాచారం ఇవ్వలేదన్నారు. తమ ఇండ్లలోకి వర్షపు నీరు చేరడంతో తమ సామగ్రి పూర్తిగా తడిసిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

## కటాక్షాపూర్ చెరువు వద్ద ఇదీ పరిస్థితి



తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 30

తుఫాన్ నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా వర్షం బీభత్సం సృష్టించింది. హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం కటాక్షపూర్ గ్రామంలోని చెరువులోకి భారీగా వర్షపు నీరు చేరి రోడ్డుపై నుంచి ఉధృతంగా ప్రవహిస్తోంది. తుఫాన్ ప్రభావం నేపథ్యంలో నేడు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పాఠశాలలకు అధికారులు సెలవు ప్రకటించారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## కేయూ ఎల్ఎల్బీ పరీక్షలు వాయిదా

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 30




భారీ వర్షాల ప్రభావంతో కాకతీయ యూనివర్సిటీ పరిధిలో గురువారం జరగాల్సిన న్యాయశాస్త్ర విభాగం సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ కట్ల రాజేందర్, అదనపు నియంత్రణాధికారి డాక్టర్ అసీం ఇక్బాల్ తెలిపారు. మూడు, ఐదు సంవత్సరాల ఎల్ఎల్బీ సెమిస్టర్ పరీక్షలు, బీటెక్ మొదటి ఏడాది మొదటి సెమిస్టర్ పరీక్షలు వాయిదా పడ్డాయి. కొత్త తేదీలను త్వరలో ప్రకటించనున్నట్లు అధికారులు తెలిపారు.

## రైతులకు వెంటనే పంట నష్టం నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వంపై డిమాండ్

-అజయ్ రెడ్డి యార

ఉమ్మడి వరంగల్ జిల్లా అక్టోబర్ 30 తెలంగాణ పత్రిక



రెండు తెలుగు రాష్ట్రాల్లో 'మొంథా' తుఫాన్ బీభత్సం సృష్టిస్తోంది. ముఖ్యంగా రైతులపై భారీ ప్రభావం చూపుతోంది. తుఫాన్ ప్రభావంతో అన్ని జిల్లాల్లో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. దాంతో వాగులు, వంకలు ఉదృతంగా ప్రవహిస్తున్నాయి. భారీ వరదలతో రైతుల పంటలు అన్నీ నీట మునిగాయి. ముఖ్యంగా పత్తి, వరి, అరటి, మొక్కజొన్న, చాపల చెరువుల రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకుడు అజయ్ రెడ్డి అన్నారు. రైతులకు వెంటనే పంట నష్టం నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మత సామర్యంకు అతీతంగా శివాలయంలో అన్నప్రసాద వితరణ

- అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ముస్లిం సోదరి అన్న ప్రసాద వితర
- అభినందించిన సేవా సమితి సభ్యులు

జమ్మికుంట,అక్టోబర్30 (తెలంగాణ పత్రిక)





మతాలు వేరయినా దేవుడు ఒక్కడే.. పూజించే విధానం వేరైనా ప్రార్థన ఒక్కటే.. ఎవరు తిన్నా ఆ అన్నమే.. ఎవరు తాగినా ఆ నీళ్లే.. మంచి మనసు ఉండాలి కానీ.. స్వీకరించే మనస్సులు చాలా ఉన్నాయని నిరూపించిన ఘటన జమ్మికుంట లో చోటు చేసుకుంది. జమ్మికుంట పట్టణంలోని బొమ్మలగుడి శివాలయంలో ముస్లిం కుటుంబానికి చెందిన మహమ్మద్ భాను - ఉస్మాన్ ల కూతురు అస్మా 23 జన్మదినం సందర్భంగా అన్నపూర్ణ సేవ సమతి ఆధ్వర్యంలో నిర్వహించే అన్నప్రసాద వితరణ 200మందికి చేశారు. ఈ సందర్భంగా భాను మాట్లాడుతూ... తమ కూతురు అస్మా జన్మదినం సందర్భంగా ప్రతి సంవత్సరం 10మందికి అన్నదానం చేసేదని, అస్మా ప్రస్తుతం ఉన్నత చదువుల కోసం లండన్ లో చదువుతోందని ఆమె కోరిక మేరకు పేదలకు అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. దేవుడు అందరికీ వివిధ రూపాల్లో దర్శనం ఇస్తారని.. హిందూ ముస్లింలు అనే బేధం మనం ధరించే వేషానికే దుస్తులకు తప్ప.. మనసుకు కాదని.. అందరం ఒక్కటే.. అందరి దేవుడు ఒక్కడేనని.. శివుడు, అల్లా అయిన మనే చేసే పూజని బట్టి సంతృప్తిని ఇస్తుందని తెలిపారు. కుల మతాలకు అతీతంగా పేద ప్రజలకు భోజనం ఏర్పాటు చేసి మతసామరస్యాన్ని చాటిన ముస్లిం కుటుంబం ను హాజరైన భక్తులు ఆశీర్వదించారు.. ఈ సందర్భంగా అన్నప్రసాద వితరణ చేసిన భాను కుటుంబాన్ని అన్నపూర్ణ సేవా సమితి భక్తులు సభ్యులు భాను ని శాలువతో సత్కరించి, కులమతాలకు అతీతంగా అన్న ప్రసాద వితరణ చేసినందుకు గాను అభినందించారు. అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం చిదురాల నిశాంత్ పుట్టినరోజు సందర్భంగా కృష్ణమూర్తి రాధిక కొమురవెల్లి వేదాన్ష్ పుట్టినరోజు సందర్భంగా స్వాతి - మురళీకృష్ణ, మహమ్మద్ అస్మా పుట్టినరోజు సందర్భంగా భాను - ఉస్మాన్ అన్న ప్రసాద వితరణ చేసినట్లు అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

-జంక్షన్ల వద్ద ప్రమాదాల నియంత్రణకు పకడ్బందీ కార్యాచరణ అమలు

-రోడ్డు ప్రమాదాల నియంత్రణ పై నిర్వహించిన సమావేశం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 30 ( తెలంగాణ పత్రిక )





జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ, డి.సి.పి కరుణాకర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ బి.వనజ లతో కలిసి జిల్లా రోడ్డు భద్రతపై రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్లను గుర్తించి, నివారణ చర్యలు తీసుకోవాలన్నారు గత సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం సుల్తానాబాద్, పెద్దపల్లి, బసంత్ నగర్, ఎన్.టి.పిసి, గోదావరిఖని 1 టౌన్ లో అధికంగా ప్రమాదాలు జరిగే 28 హాట్ స్పాట్ లను గుర్తించి 27 లక్షలతో ఎల్.ఈ.డి. హై మాస్ లైట్ లను ఏర్పాటు చేయడం జరిగిందని బసంత్ నగర్ లో మరో 2 చోట్ల 5 లక్షల రూపాయలతో హై మాస్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని పట్టణంలో 15 లక్షల ఖర్చుతో నూతన ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేశామని . రోడ్డు పై వాహనాల వేగాన్ని తగ్గించేందుకు అవసరమైన మేర స్ప్రింక్లర్స్ ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు పై పశువులు విడిచిపెట్టే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ 10 వేల రూపాయల జరిమానా విధించాలని, పశువులను గోశాలలకు తరలించాలన్నారు. పెద్దపల్లి జిల్లాలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. హెచ్.కే.ఆర్ సిబ్బంది మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకుంటూ పెద్దపల్లి పట్టణ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన మేర రొడ్డు విస్తరణ కు చర్యలు తీసుకోవాలన్నారు. రొడ్డు విస్తరణ సజావుగా జరిగేలా మున్సిపల్ అధికారులు చొరవ తీసుకుని సంబంధిత వీధి వ్యాపారులను ఒప్పించాలని అన్నారు. డివైడర్ లను పరిశీలించి అక్కడ ప్రమాదాల జర్గకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రామగుండం నగరంలో అవసరమైన చోట సిసి కేమేరాల ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా గత సంవత్సరం జరిగిన ప్రమాదాలపై రిపోర్ట్ అందించాలని అన్నారు. పట్టణ ప్రాంతాలలో రోడ్డు స్ట్రిప్స్ , రేడియం స్టిక్కరింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. టౌన్ లో ట్రాఫిక్ నియంత్రణ కోసం యూ టర్న్ ల పై సమీక్షించి నిర్ణయం తీసుకోవాలన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పట్టిష్ట చర్యలు తీసుకోవాలని, రోడ్డు భద్రత ప్రమాణాల పై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో అధికంగా ట్రాఫిక్ ఉండే జంక్షన్ల వద్ద అవసరమైన జాగ్రత్తలు చేపట్టాలని ప్రతి పాఠశాల వద్ద స్కూల్ జోన్ బోర్డులు ఉండాలన్నారు.హిట్ అండ్ కేసుల బాధితులకు నష్టపరిహారం అందించేందుకు ప్రతిపాదనలు త్వరగా పంపాలని కలెక్టర్ పోలీస్ అధికారులకు సూచించారు. జిల్లాలోని రహదారి పక్కన ఉన్న పిచ్చి మొక్కల తొలగింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. లారీలు, ట్రాక్టర్ లు, భారీ వాహనాలు, కార్లకు ముందు వెనుక తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. హెల్మెట్ ధరించకపోవడం, ట్రిబుల్ రైడింగ్, మద్యం తాగి వాహనం నడపడం, సీట్ బెల్ట్ ధరించడం మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, అతివేగం వంటివి ప్రమాదకరమని, చట్ట ప్రకారం నేరమని ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య, ఈఈ ఆర్ అండ్ బి భావ్ సింగ్ , పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ఏసీపీలు రమేష్ ,కృష్ణ, కలెక్టరేట్ పర్యవేక్షకులు బండి ప్రకాష్, ట్రాఫిక్ ఏసిపి , సిఐ, ఎస్ఐ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ బీభత్సం - నీట మునిగిన పొలాలు







-పెద్ద చెరువు మత్తడి పడటంతో పొంగి పొర్లిన వాగులు

-ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

-నీట మునిగిన పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలన జరపాలి

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (అక్టోబర్ 30)

మొంథా తుఫాన్ దాటికి కమలాపూర్ మండలంలో బుధవారం కురిసిన వర్షంతో వరి ధాన్యం పంటలు నీటి మునిగిపోయాయని, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట నెలమట్టం అయిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. పూర్తిగా వివరాల్లోకెళ్తే కమలాపూర్ మండల పరిధిలో ఉన్నా గ్రామాలలో కమలాపూర్ పెద్ద చెరువులోకి భారీగా వరద నీరు రావడంతో మత్తడి పడి వాగులు పొంగి పొర్లి కొన్ని వందల ఎకరాలు నీట మునిగాయి. వరి పంట కోతకు సిద్ధంగా ఉన్న పంట దాదాపుపూర్తిగా నష్టపోయామాని రేపో మాపో పంట చేతులకు వస్తుందనగా ఆకల వర్షంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. రైతులు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి పంట వేస్తే కళ్ళముందే పంట నీటమునిగిపోవడంతో రైతులు ప్రభుత్వం నుండి పంట నష్టపరిహారం అందిస్తారా ఆశతో ఎదురుచూస్తున్నారు. మండల ప్రభుత్వ అధికారులు రైతులకు మద్దతుగా పంట సర్వే కార్యక్రమాలు చేపట్టి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. మండల వ్యవసాయ అధికారి, ఎమ్మార్వో కలిసి నీట మునిగిన పొలాలను పూర్తి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నష్టపోయిన పంటలకు నష్టపరిహారం అందించేలా ప్రభుత్వానికి నివేదిక అందించాలని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్పల్లి అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక)

కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని అల్లాపూర్ డివిజన్ కు చెందిన పేరేంట్ల శంకర్ కుమార్తె పవిత్ర, దుర్గాప్రసాద్ వివాహానికి గురువారం నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో కలిసి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, పెద్దసంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.



# రామగుండం వైద్య కళాశాలలో నిర్వహించిన వైట్ కోట్ సేర్మనీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష








**-విపత్కర పరిస్థితుల్లో ధైర్యంగా ఉండాలి.**

పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 30 ( తెలంగాణ పత్రిక )

వైద్యవృత్తిని ఎంచుకున్న విద్యార్థులు ఎటువంటి విపత్కర పరిస్థితిలోనైనా ధైర్యంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం రామగుండంలోని సింగరేణి వైద్య కళాశాలలో నిర్వహించిన వైట్ కోట్ సేర్మనీలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జ్యోతి ప్రజ్వలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూవైద్య కోర్సును ఎంపిక చేసుకుని మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన వైద్య కళాశాలలో రామగుండం సింగరేణి వైద్య కళాశాల వద్ద మెరుగైన వసతులు సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.సింగరేణి వైద్య కళాశాలలో కమిట్మెంట్ తో పని చేసే ఫ్యాకల్టీ అందుబాటులో ఉందని ఇక్కడ విద్యార్థులకు మంచి టీచింగ్ అందుతుందని అన్నారు. వైద్యులుగా ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా నిర్దేశించుకున్న లక్ష్యాలను వైట్ కోట్ సేర్మనీ గుర్తు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. గత 2.5 సంవత్సరాలుగా మీరు చేసిన కృషి ఫలితంగా ఈ రోజు వైట్ కోట్ సర్మనీ లో పాల్గొంటున్నారని, ఇక్కడ విద్యార్థులు వివిధ ప్రాంతాలు, సామాజిక ఆర్థిక పరిస్థితుల నుంచి వచ్చిన వారు ఉన్నారని, ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన కృషి ఉందని సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ గత 4 సంవత్సరాలుగా ఉన్నతమైన సేవలు అందిస్తుందని, విద్యార్థులకు మెరుగైన సేవలు అందిస్తూ రాష్ట్రంలోనే అత్యుత్తమ వైద్య కళాశాల గా తీర్చిదిద్దే దిశగా కృషి చేస్తున్నారని రాబోయే 4,5 సంవత్సరాలు మీ జీవితంలో చాలా కీలకం కాబోతుందని, అనేక సార్లు నిరుత్సాహపడే పరిస్థితులు రావచ్చని, ఒత్తిడి పెరగవచ్చని, ఎటువంటి పరిస్థితుల్లోనూ నమ్మకం ఆత్మవిశ్వాసం కోల్పోవద్దని, గత రెండున్నర సంవత్సరాలుగా చూపించిన ధైర్యం భవిష్యత్తులోనూ కొనసాగించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్లు నరేందర్, లావణ్య, ప్రదీప్ చంద్రు భాను లక్ష్మీ, ఫరీద్,అనూష,రాజు శిరీష సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ ప్రభావం వలన అపార నష్టాన్ని నివారించుటకు రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- అక్టోబర్ 30. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో మొంథా తుఫాన్ సృష్టించిన బీభత్సంతో వరి, మొక్కజొన్న, పత్తి పంటలు నేలకొరిగి నీళ్లలో నానుతూ ఉన్న పంటలకు తీవ్రమైన నష్టం వాటిల్లకుండా నివారణ చర్యలలో భాగంగా, గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల వ్యవసాయ శాఖ అధికారులు, రైతులకు కొన్ని సూచనలు ఇచ్చారు. వాటిలో

**వరిపైరు నేలకొరిగితే**

వరి పంట గింజ గట్టి పడే దశ, కోత దశలో ఉండటం వల్ల కింద పడిపోవచ్చు. వరిపైరు నేలకొరిగితే ధాన్యం మొలకెత్త కుండా పొలం నుంచి మురుగు నీటిని వీలైనంత త్వరగా తీసివేయాలి. నేలకొరిగిన పంటను జడలుకట్టి నిటారుగా నిలబెట్టాలి. దాన్యం మొలకెత్త కుండా 5శాతం



సోడియం క్లోరైడ్ (సాధారణ ఉప్పు) ద్రావణాన్ని పిచికారీ చేయాలి. భారీ వర్షాల నేపథ్యంలో పంటలకు ఎరువులు వేయవద్దు. వరి కోతలను వాయిదా వేసుకోవాలి. కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యాన్ని కుప్పగా చేర్చి టార్పాలిన్ కవర్లతో కప్పి ఉంచాలి.

**మొక్కజొన్న పంట**

పూత లేదా గింజ అభివృద్ధి దశలో పంటలు నేలకొరిగే అవకాశముంది. మొక్కలను దగ్గరగా గట్టి ఒకదానికొ కటి ఆసరా ఉండేలా చేయాలి. పంట పొలాల్లో వర్షం నీరు నిలవ కుండా చూసుకోవాలి. కోతకు వచ్చిన మొక్కజొన్న పంటను వర్షం తగ్గే వరకు కోయకుండా వాయిదా వేయాలి.ఆరబెట్టిన గింజలను టార్పాలిన్ కవర్ల కింద కప్పి ఉంచాలి.



**పత్తి పంట**

తుపాను నేపథ్యంలో పత్తితీతను వాయిదా వేసుకోవాలని, గూడూరు మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ అబ్దుల్ మాలిక్, అదేవిధంగా కొత్తగూడ, గంగారం మండలాల వ్యవసాయ అధికారులు కూడా రైతులకు పలు సూచనలు చేశారు.

# కామన్ పల్లి గడ్డ నుంచి కదంతొక్కిన యువ నాయకుడు

**-టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా కత్తెరపాక రాజేశ్ నియామకం**

**-ఖానాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పట్టు పెంచే బాధ్యత రాజేశ్ భుజాలపై**

తెలంగాణ పత్రిక, మంచిర్యాల అర్బీ జితేందర్, అక్టోబర్ 30:

మంచిర్యాల/జన్నారం: జిల్లా కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపుతూ... మంచిర్యాల జిల్లా, జన్నారం మండలం, మారుమూల గ్రామం కామన్ పల్లి కి చెందిన యువ నాయకుడు కత్తెరపాక రాజేశ్ కు అరుదైన పదవి దక్కింది. ఆయన్ను టీపీసీసీ (తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ) ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా నియమిస్తూ పార్టీ రాష్ట్ర నాయకత్వం కీలక నిర్ణయం తీసుకుంది.

**నియామక పత్రం అందజేత:**

గురువారం నాడు హైదరాబాద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు నగరి గారి ప్రీతం స్వయంగా కత్తెరపాక రాజేశ్‌కు నియామక పత్రాన్ని అందజేశారు.



**యువ నాయకుడికి ప్రత్యేక సూచన:**

ఈ సందర్భంగా ప్రీతం గారు రాజేశ్‌తో మాట్లాడుతూ, "జిల్లాకు చెందిన ఒక క్రియాశీలక యువకుడిగా, నీపై పార్టీ పెద్ద బాధ్యత పెట్టింది. ఈ నియామకం కేవలం వ్యక్తిగతం కాదు, నీ ప్రాంతానికి దక్కిన గౌరవం. నువ్వు వెంటనే రంగంలోకి దిగి, నీ స్వస్థలం జన్నారం మండలంలోనే కాకుండా, పక్కనే ఉన్న కీలక నియోజకవర్గం ఖానాపూర్‌లో కూడా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ఎస్సీల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేయాలి," అని దిశానిర్దేశం చేశారు.



**ఉద్వేగభరిత స్పందన:**

నియామకం అందుకున్న రాజేశ్ ఆనందం వ్యక్తం చేస్తూ, "చిన్న గ్రామం నుంచి వచ్చిన కార్యకర్తగా, ఈ అరుదైన పదవి దక్కడం నా అదృష్టం. నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయను. రాష్ట్ర అధ్యక్షులు ప్రీతం గారు ఇచ్చిన ఆదేశాల మేరకు, కాంగ్రెస్ సిద్ధాంతాలను, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి... పార్టీ పటిష్టత కోసం కట్టుబడి పనిచేస్తాను," అని ప్రకటించారు. రాజేశ్ నియామకం పట్ల స్థానిక కాంగ్రెస్ నేతలు, మండల కార్యకర్తలు, జిల్లా నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ నియామకం పార్టీకి కొత్త ఉత్సాహాన్ని ఇస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# ప్రజల కష్టసుఖాలలో నేనున్నానంటూ ధైర్యం నింపే వ్యక్తి ప్రణవ్- డా" మౌటం కుమారస్వామి

**-మృతుని కుటుంబానికి బియ్యం పంపిణి**

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (అక్టోబర్ 30)

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల పరిధిలో మర్రిపెల్లి గూడెం గ్రామానికి చెందిన ఎరుకల రాజయ్య ఇటీవల మరణించగా వారి ఆర్థిక పరిస్థితిని చూసి మర్రిపెల్లి గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ దృష్టికి తీసుకువెళ్లగా అందుకు స్పందించిన ఒడితల ప్రణవ్ మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ మృతుని కుటుంబానికి యాభై కేజీల బియ్యాన్ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చేతుల



మీదిగా అందజేశారు . ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా,,మౌటం కుమారస్వామి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల కష్టసుఖాలలో ఒడితలప్రణవ్ బాబు ఎల్లప్పుడూ ముందు ఉంటాడని ప్రజల సంక్షేమమే తన ధ్యేయంగా పనిచేస్తున్నాడని ఇంకా రానున్న రోజుల్లో రాజకీయాలకతీతంగా ప్రజా సేవచేయడానికి ముందు వరుసలో ఉంటాడని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి అంకుష్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ పైసా శరత్, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పుల్లా వెంకటేష్, గ్రామ శాఖ అధ్యక్షులు జక్కుల రాజు, ఇనగాల బిక్షపతి, పోరండ్ల ప్రభాకర్,ఎనుగాల సాయిరెడ్డి,పెనుగాల రాజు సుదర్శన్ ఎనుగాల కాళీ కుమ్మరి రవి సల్పాల తిరుపతి కాస్తూరి సాంబయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మైనింగ్,క్వారీలీజు రెన్యువల్ కు అనుమతి తప్పనిసరి

**జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 30

జగిత్యాల జిల్లాలో మైనింగ్, క్వారీ లీజు రెన్యువల్, నూతన క్వారీల మంజూరు కోసం రాష్ట్ర స్థాయి పర్యావరణ ప్రభావ అధ్యాయనం సంస్థ జారీ చేసిన పర్యావరణం అనుమతి తప్పనిసరి అని కలెక్టర్ సత్యప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.అనుమతికి అత్యంత ఆవశ్యకమైన జిల్లా సర్వే నివేదికను పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ,సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం జిల్లా సర్వే నివేదికను రూపొందించినట్లు తెలిపారు. ఈ డ్రాఫ్ట్ జిల్లా సర్వే నివేదికను ప్రజా అభిప్రాయం కోసం జిల్లా వెబ్ సైట్లో పొందుపర్చినట్లు పేర్కొన్నారు.ఈ డ్రాఫ్ట్ జిల్లా సర్వే నివేదికపై అభిప్రాయాలను జిల్లా మైనింగ్ కార్యాలయంనకు 21 రోజుల లోపు పంపగలరని కలెక్టర్ తెలిపారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 30 ( తెలంగాణ పత్రిక )



ఆర్టీసీ బస్సులు ఢీకొని మరణిస్తున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతుంది.ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన గురువారం ఉదయం పెద్దపల్లి జిల్లాలో చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దపల్లి బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తా మూలమలుపు వద్ద నడుచుకుంటూ వెళ్తున్న పెద్దపల్లి పట్టణం శాంతి నగర్ కు చెందిన పెంజర్ల లక్ష్మీ నారాయణను కరీంనగర్ నుండి గోదావరిఖని వెళ్లే ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది తీవ్ర గాయాలైన లక్ష్మి నారాయణను ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. అనంతరం కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## నిబంధనలు పాటించకపోతే ప్రైవేటు స్కూల్ బస్సులు ట్రావెల్స్ పై కొరడా జూ లిపించిన బోధన్ ఆర్టిఏ అధికారులు




తెలంగాణ పత్రిక. బోధన్ అక్టోబర్ 30:

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని బోధన్ ఆర్టీఏ శ్రీనివాస్ తన సిబ్బందితో ప్రైవేటు స్కూల్ బస్సులను మరియు ట్రావెల్స్ నడుపుతున్న వారు నియమ ని బంధాలను పాటించకపోతే వాహనాలను తగిన జరిమానా విధించడం జరుగుతుంది బోధన్ ఆర్టీఏ శ్రీనివాస్ మరియు టౌన్ సిఐ వెంకటనారాయణ తన పోలీస్ సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు ఇట్టి తనిఖీలో భాగంగా బోధన్ పట్టణంలో నారాయణ హై స్కూల్ కు సంబంధించిన ఒక ప్రైవేటు బస్సును హ్యాపీ బస్సు యొక్క కండిషన్ తెలుసుకున్నారు ట్రావెల్స్ ప్రైవేటు బస్సులు కండిషన్ లేకపోతే నిర్మాణక తప్పనిసరిగా విధిస్తామని మొన్న కర్నూల్ లో బస్సు దగ్ధమైన సందర్భంగా ఈరోజు బోధన్ లో తనిఖీలు నిర్వహించడం జరిగింది.

# జూబ్లీహిల్స్ లో డోర్ టు డోర్ ప్రచారం చేసిన ఎర్రబెల్లి సతీష్ రావు



కూకట్‌పల్లి అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక)

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ను భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ఆధ్వర్యంలో గురువారం ఇంటింటికీ వెళ్ళి కరపత్రాల ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కూకట్ పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణతో కలసి ఎర్రబెల్లి సతీష్ రావు నేతృత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని పలు కాలనీలు, బస్తీల్లో కారు గుర్తుకు ఓటు వేయలంటూ డోర్ టు డోర్ ప్రచారం కొనసాగించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ నేతృత్వంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని సంక్షేమ పథకాలను కరపత్రాల ద్వారా ఎర్రబెల్లి సతీష్ రావు స్థానికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కు చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేములవాడ పట్టణంలో ఘనంగా గోపాష్టమి

వేములవాడ, అక్టోబర్,30,తెలంగాణ పత్రిక.



పట్టణంలోని స్థానిక గోశాలలో గోపాష్టమి ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా గోమాతలకు పూజ జరిపి గోగ్రాసం పెట్టి అనంతరం ముఖ్య వక్త రాష్ట్ర బజరంగ్దళ్ కన్వీనర్ శివరాములు మాట్లాడుతూ.ద్వాపర యుగంలో బాలకృష్ణుడు 5 సంవత్సరాల వయసులో తండ్రి ఆజ్ఞతో సోదరుడు బలరాములతో కలిసి గోవుల రక్షణ కోసం మొదటిసారిగా గోవుల మందను తోలుకొని అడవికి వెళ్ళిన రోజు, శ్రీకృష్ణ పరమాత్మ గోపాలుడుగా మారిన రోజు కార్తీక శుద్ధ అష్టమిని కావున ఈరోజున ప్రతి సంవత్సరం గోపాష్టమి కార్యక్రమాన్ని విశ్వహిందూ పరిషత్ జరుపుకుంటుందని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో గడప కిషోర్ రావు, నాగుల రాము,గౌరిశెట్టి శ్రీనివాస్,లక్ష్మణ్,ననుగుల భాస్కర్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులను పరామర్శించిన BRS రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి



(తెలంగాణ పత్రిక అక్టోబర్ 30 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

మొంథా తుఫాన్ బీభత్సం కారణంగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని పలు లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. ఈ నేపథ్యంలో పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి తన బృందంతో కలిసి గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. రాకేష్ రెడ్డి వరద బాధిత ప్రాంతాల్లో ప్రజలను కలుసుకుని వారి సమస్యలను ఆరా తీశారు. ప్రభుత్వం తక్షణ సాయ చర్యలు చేపట్టాలని, ప్రజల కష్టాలను అర్థం చేసుకొని అవసరమైన సహాయాన్ని అందించాలని ఆయన కోరారు. పర్యటించిన ప్రాంతాలు: జులై వాడ, అమరావతి నగర్, సమ్మయ్య నగర్, ప్రగతి నగర్, డ్రైవర్స్ కాలనీ తదుపరి పర్యటనా ప్రదేశాలు: కుమార్ పల్లె, మార్కెట్ ప్రాంతం, బొక్కలగడ్డ, హన్మకొండ చౌరస్తా, గుండ్లసింగారం పునరావాస కేంద్రం, రామన్నపేట, హంటర్ రోడ్

## గొల్లగూడెం 14వ డివిజన్ తోట ప్రసాద్ కుమార్తె వివాహ వేడుకలో ప్రముఖుల సందడి



(తెలంగాణ పత్రిక అక్టోబర్ 30 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం నగరంలోని గొల్లగూడెం 14వ డివిజన్ కు చెందిన ప్రముఖ నేత తోట ప్రసాద్ గారి కుమార్తె వివాహ మహోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఈ శుభ సందర్భంగా పలు రాజకీయ, సామాజిక నాయకులు, బంధుమిత్రులు, అభిమానులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చల్లా రామకృష్ణారెడ్డి, కాంపాటి రమేష్, మొగిలిచర్ల సైదులు, ఎనిగండ్ల నాగేశ్వరరావు, కరాటే వేణు తదితరులు పాల్గొని తోట ప్రసాద్ కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేశారు. వివాహ వేదిక సాంప్రదాయ వైభవం నడుమ ఆనందోత్సాహాలతో కళకళలాడింది. అతిథులను ఆత్మీయంగా ఆహ్వానించిన తోట ప్రసాద్ ఈ సందర్భంగా అందరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు పాల్గొని వేడుకను మరింత వైభవంగా మార్చారు.

## దళితుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి

-జిల్లా ఎమ్మార్పీఎస్ కార్యదర్శి సోంపూర్ పోచిరాం మాదిగ



పోతంగల్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 30.

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు దళితుల ఆత్మగౌరవ సభ నవంబర్ 1న హైదరాబాద్ లో జరిగే సభను దళితులంతా ఏకమై విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి సోంపూర్ పోచిరాం పిలుపునిచ్చారు . పోతంగల్ మండల కేంద్రంలోని గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీఆర్. ఘవై పై జరిగిన దాడిని ఖండిస్తూ మానవ హక్కులు ఈ విషయంపై ఖండించకపోవడం ప్రజాస్వామ్యానికి ఇలాంటి ఘటనలు విరుద్ధమని, బాధాకరమైన విషయమన్నారు. నవంబర్ 1న. చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని దళితుల ఆత్మగౌరవ ప్రదర్శనకు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఉమ్మడి మండలాల ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు దళితులు ఏకమై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేరోళ్ల సాయిలు, మారాజ్ భూమయ్య, సోనాయి పోచయ్య, శీను, నక్కేవర్, సంజు, గంగాధర్, ఎల్లప్ప, బాలయ్య, ఎమ్మార్పీఎస్,నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలలో అంగన్వాడీ కేంద్రాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పన ,విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలి

-జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

సంగారెడ్డి అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి







బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని పాఠశాలలు, అంగన్‌వాడీకేంద్రాల లో మౌలిక సదుపాయాల పనుల పురోగతిని సమీక్షించేందుకు విద్యాశాఖ అధికారులు, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు ,సంబంధిత విభాగాల అధికారులు, ఇంజినీర్లు, పీఎం శ్రీ పాఠశాలల హెడ్‌మాస్టర్ల తో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య , అధ్యక్షతన విస్తృత స్థాయిలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడారు ం- ప్రభుత్వ నిధులను సమర్థవంతంగా వినియోగించి, పాఠశాలల మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా విద్యార్థుల అభ్యాస వాతావరణం మెరుగుపడేలా చూడాలని అధికారులు ఆదేశించారు. పీఎం శ్రీ పాఠశాలల విద్యార్థులకు నైపుణ్య ఆధారిత బోధన అందించడానికి డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, స్మార్ట్ బోర్డులు ఏర్పాటు ,స్పోర్ట్స్, ఆర్ట్స్, సాంస్కృతిక కార్యకలాపాలు ప్రోత్సహించేందుకు ప్రత్యేక నిధుల వినియోగించాలని అన్నారు . పనులు పూర్తయిన పాఠశాలల వివరాలు, ఇంకా కొనసాగుతున్న పనుల జాబితాను సంబంధిత అధికారులు సమర్పించాలని ఆదేశించారు. పాఠశాలల్లో మంజూరు చేసిన టాయిలెట్ పనులు, వంటగది షెడ్లు, ,మరమ్మత్తు పనులు వేగవంతం చేయాలని సూచించారు. విద్యార్థుల సౌకర్యం కోసం మరుగుదొడ్లు సక్రమంగా పనిచేయేలా చూడాలని, పనుల నాణ్యతపై రాజీ పడకూడదని స్పష్టం చేశారు. వర్షాకాలంలో దెబ్బతిన్న పాఠశాలల్లో మరమ్మత్తు పనులు తక్షణమే పూర్తి చేయాలని, విద్యార్థుల భద్రతకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిసెంబర్ 25 లోగా అన్ని పనులు పూర్తి కావాలనే లక్ష్యంతో పనిచేయాలని అన్నారు .చేసిన పనులకు హెచ్ఓడీల ద్వారా బిల్లుల సకాలంలో చెల్లింపులు జరుగుతాయని పేర్కొన్నారు . విద్యార్థులకు భవితా సెంటర్ నమోదు ఆరోగ్య పరీక్షలు సమయానికి పూర్తి చేయాలని సూచించారు.పాఠశాలల్లో సానిటైజేషన్ గ్రాంట్, స్కూల్ మెయింటెనెన్స్ గ్రాంట్ సద్వినియోగం చేయాలని తెలిపారు. ప్రతి పని నాణ్యతతో, గడువు లోపల పూర్తవ్వాలని, పనుల పర్యవేక్షణలో నిర్లక్ష్యం చోటు చేసుకోరాదని, ప్రతి వారానికి ఒకసారి ప్రగతి నివేదికలు సమర్పించాలని సూచించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా పర్యవేక్షించాలని, మధ్యాహ్న భోజన వంట గదులలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా మండల విద్యాధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఎ. ఎక్స్. ఎల్., ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ప్రాజెక్టు లో నమోదైన పాఠశాలలలో సమర్థవంతంగా అమలు చేయాలని, ఉపాధ్యాయులు తమ ఆపారు గుర్తింపు కార్డులను తక్షణమే తీసుకోవాలనిసూచించారు . ఫిజిక్స్ వాలా ఖాన్ అకాడమీ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ లో అందిస్తున్న బోధన తీరును పర్యవేక్షించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించాలని తెలిపారు. భవిత కేంద్రాల ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అవసరమైన సౌకర్యాలు కల్పించి వారి సంక్షేమం దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న భవిత సెంటర్ల ద్వారా విద్యార్థుల ఆరోగ్య ప్రొఫైల్ నిర్వహణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి విద్యార్థి ఆరోగ్య స్థితి, బరువు, ఎత్తు, కంటి చూపు, హీమోగ్లోబిన్, సాధారణ ఆరోగ్య పరీక్షలు వంటి వివరాలను నమోదు చేయడం ద్వారా విద్యార్థుల సమగ్ర ఆరోగ్య పరిరక్షణకు దోహదం చేయాలన్నారు.పాఠశాల వారీగా విద్యార్థుల హెల్త్ ప్రొఫైల్‌లు నవీకరించబడాలని ఆమె సూచించారు. పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తప్పనిసరిగా FRS (Face Recognition System) ద్వారా తమ హాజరును నమోదు చేయాలని.హాజరు నమోదు చేయని పాఠశాలలపై జిల్లా విద్యాశాఖ చర్యలు చేపట్టాలని ఆదేశించారు . ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,పి డి డి ఆర్ డి ఓ జ్యోతి డి ఇ ఓ వెంకటేశ్వర్లు , EWIDC & PR ఇంజనీరింగ్ అధికారులు ఏంఇ ఓ లు హెడ్‌మాస్టర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 3న జరగాల్సిన కా,, రాసూరి యాకన్న స్థూపం ఆవిష్కరణ సభ, నవంబర్ 9 కి వాయిదా

-సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ గూడూరు సబ్ డివిజన్ నాయకుడు కామ్రేడ్ జోగా రణధీర్

పెద్ద గూడూరు/ కొత్తగూడెం/ గంగారం:- అక్టోబర్ 30. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని మచ్చర్ల గ్రామం బస్ స్టేజ్ వద్ద నిర్మించ తలపెట్టిన, కామ్రేడ్ రాసూరి యాకన్న స్తూపం భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో, స్థూపం నిర్మాణం పూర్తి కానందున నవంబర్ 3న జరగాల్సిన, కా,, రాసూరి యాకన్న స్థూపం ఆవిష్కరణ సభ నవంబర్ 9 కి వాయిదా వేసినట్లు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ గూడూరు సబ్ డివిజన్ నాయకుడు కామ్రేడ్ జోగ రణధీర్ తెలిపారు. అందుకుగాను నవంబర్ 9న జరిగే కా,, రాసూరి యాకన్న స్థూపం ఆవిష్కరణ సభ, మచ్చర్ల బస్సు స్టేజి వద్ద నిర్వహించే సభను జయప్రదం చేయాలని సిపిఐ(ఎం ఎల్ )న్యూడెమోక్రసీ పార్టీ గూడూరు సబ్ డివిజన్ కమిటీ నాయకుడు కా,, జోగ రణదీర్, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా, మండల, గ్రామాల నాయకులకు, కార్యకర్తలకు, సానుభూతిపరులకు, ప్రజలకు పిలపునిచ్చారు. ఈ సభ కామ్రేడ్ జోగ రణదీర్ అధ్యక్షతన, వక్తలు సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కా,,ఆరెల్లి కృష్ణ, అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కా,,మొగిలి ప్రతాప్ రెడ్డి, కా,, బొక్కల భాస్కర్, అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు, కార్యదర్శి కా,, ఆలకుంట్ల సాయన్న, కా,, సిద్ద బోయిన జీవన్, జిట్ట బోయిన రామ చంద్రు, జిల్లాకోశాధికారి కా,, పడిగె శ్రీను, జిల్లా నాయకులు కా,, మన్నెం నారాయణ, కా,, దారం నరేష్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర నాయకులు కా,, గుండె శ్రీను, ప్రగతి శీల మహిళ సంఘం జిల్లా నాయకురాలు కా,, ముయ్యబోయిన కా,, సుమలత, టి డి ఎస్ యు. రాష్ట్ర అధ్యక్షుడు కా,, మొగిలి వెంకట్ రెడ్డి, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ వరంగల్ జిల్లా నాయకులు కా,, నున్నా అప్పారావు, కా,, ఆబర్ల రాజన్న, ప్రగతి శీల యువజన సంఘం ( పీ వై ఎల్ ) జిల్లా నాయకులు కా,, వల్లపు సాంబ రాజు, ఏ ఐ కె ఎమ్ ఎస్. జిల్లా నాయకులు కా,, గొగ్గెల రాంబాబు, తదితరులు ఈ సభలో పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు.

## చేతికొచ్చే సమయంలోభారీ గా దెబ్బ తిన్న వరి, మక్కజొన్న

-పంటను చూసి రైతు కళ్ళల్లో కన్నీరు..

-అకాల వర్షాల వల్ల రైతుల కష్టం నీటి పాలు..

గొల్లపల్లి అక్టోబర్ 30 తెలంగాణ పత్రిక



గొల్లపల్లి మండలంలోని పలు గ్రామాల్లో అకాల వర్షం కారణంగా రైతుల యొక్క వరి పంట నీట మునిగి తీవ్ర స్థాయిలో నష్టం వాటిల్లింది తడిసి ముద్దైన వరి చేతికి వొస్తున్న వేళలో అకాల వర్షం కారణంగా పంట నీట మునగడం అన్నదాతలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది మరో పక్క ప్రకృతి పసిగట్టి రైతులను దిగ్భ్రాంతికి గురి చేస్తున్నాయ్ అన్ని రంగాల్లో అభివృద్ధి కన బడుతున్న రైతు ను మాత్రం ఆదుకునే నాధుడే లేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రైతు లేకుంటే రాజ్యం లేదు అని చెప్పుకోవడానికి తప్ప ఎటువంటి ఉపయోగం లేదని రైతు పరిస్థితి మరింత దినస్థితిలో ఉందని ప్రస్తుత పరిస్థితిలో రైతులు తీవ్రంగా నష్ట పోవడం జరుగుతుంది పండించిన రైతులు అప్పుల పాలు కావడం జరుగుతుంది వరి పంట సైతం దెబ్బ తినడం జరిగింది ఎవరో వస్తారు రైతు బాధలు తీరుస్తారు అని అన్నదాత ఎదురు చూపులు ప్రభుత్వం తమకు ఎలాగైనా సాయం అందించి రైతు కు అండగా నిలబడలని రైతులు మాట్లాడారు ప్రభుత్వం స్పందించి తడిచిన ధాన్యం తక్షణమే కొనుగోలు చేయాలని మండల రైతులు కోరుకుంటున్నారు

## మండలంలో వర్షం రైతుల జీవితాలను అతలాకుతలం చేసింది

వాంకిడి, అక్టోబర్ 30 (తెలంగాణ):-





మండలంలో బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం వరకు కురిసిన భారీ వర్షం రైతుల జీవితాలను అతలాకుతలం చేసింది. మొత్తం 62.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదవగా, పత్తి, కంది, వరి పంటలు నీటమునిగాయి. చాలాచోట్ల పొలాలు ఇంకా నీటిలోనే ఉన్నాయి. ఒకవైపు రైతులు భూమిని దుక్కి దున్ని, ఎరువులు వేసి, విత్తనాలు చల్లి, చీడపీడలను దూరం చేస్తూ ఎంతో శ్రమించి పంటను పెంచారు. కానీ పంట కోత సమయానికి కురిసిన ఈ వర్షం ఆ శ్రమను వృథా చేసింది. చేతికొచ్చిన పంట వాన నీటిలో తడిసి, కొంత వరదలో కొట్టుకుపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పులు తెచ్చి వ్యవసాయం చేసిన వారికి ఇప్పుడు మిగిలింది కన్నీళ్లు, బాధలే. ప్రతి సంవత్సరం లాభం వస్తుందనే ఆశతో కష్టపడుతున్న రైతులు ఈ ఏడాది కూడా ఇలాంటి పరిస్థితి ఎదుర్కోవడం పట్ల విచారం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పంటనష్టం అంచనా వేసి రైతులకు తగిన పరిహారం అందించాలని రైతులు కోరుకుంటున్నారు.

# ధర్పల్లి శ్రీనివాసరావు కుమార్తె వివాహ వేడుకలో ప్రముఖుల సందడి

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 30 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తెలంగాణ శాలివాహన కుమ్మర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్పల్లి శ్రీనివాసరావు కళావతి దంపతుల కుమార్తె వివాహ మహోత్సవం గురువారం ఘనంగా జరిగింది. వివాహ వేడుకలో తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు, సంఘ నాయకులు, స్నేహితులు, బంధువులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకలో కాంపాటి రమేష్, మొగలచర్ల సైదులు, వెనగల నాగేశ్వరరావు, చల్లా రామకృష్ణారెడ్డి, కరాటే వేణు తదితర ప్రముఖులు పాల్గొని ధర్పల్లి కుటుంబానికి శు



భాకాంక్షలు తెలియజేశారు. వివాహ వేదికను ఆహ్లాదకరంగా అలంకరించి, సాంప్రదాయ వైభవంతో కార్యక్రమం సాగింది. వివాహ వేడుక సందర్భంగా ధర్పల్లి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులతో కలిసి అతిథులను ఆత్మీయంగా ఆహ్వానించారు. వధూవరులను ఆశీర్వదించిన అతిథులు సుహాసినీ – సుముఖ జీవనాన్ని కలిగి సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. సమావేశానికి హాజరైన అతిథులు, సంఘ ప్రతినిధులు ఈ సందర్భంగా ధర్పల్లి శ్రీనివాసరావు సేవాభావాన్ని, సంఘ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని ప్రశంసించారు.

# దేవాలయ భూమి నిరుపయోగం ట్రాక్టర్లతో సాగు పనులు ప్రారంభించనున్న గ్రామ రైతులు

-దేవాలయ భూమి కోసం రైతుల సమర శంఖం

-ఆలయ భూమి వేలం నిర్వహించాలి గ్రామ ప్రజలు

వనపర్తి జిల్లా అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక):

పెబ్బేరు మండలంలోని తిప్పాయిపల్లి గ్రామంలో శ్రీ శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానానికి చెందిన 23 ఎకరాలు 5 గుంటల భూమి గత రెండు సంవత్సరాలుగా పంట సాగుకు నోచుకోకుండా ఖాళీగా ఉంది. ఈ భూమిని సాగులోకి తేవాలన్న సంకల్పంతో గ్రామ రైతులు, పెద్దలు రచ్చకట్ట వద్ద సమావేశమై ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు. గతంలో దేవాలయ భూమి సాగుకై వేలంపాటలో గుమ్మడం గ్రామ రైతులు కూడా పాల్గొనేవారు, ఇక నుంచి గుమ్మడం గ్రామ రైతులు మా గ్రామ దేవాలయ భూమికి ఎలాంటి సంబంధం లేదు ఎండోమెంట్ అధికారులు వేలం నిర్వహించే సమయంలో వేలంల్లో పాల్గొనవద్దు అని తిప్పాయిపల్లి గ్రామ రైతులు ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు. గ్రామంలో రాజకీయ అండతో రైతుల సమన్వయ కమిటీకి సంబంధం లేకుండా, రాజకీయ లబ్ధి కోసం కొందరు వ్యక్తులు దేవాదాయ శాఖ భూమిని సాగుకు అడ్డంకులు సృష్టిస్తున్నారని గ్రామస్థులు ఆరోపించారు. వేలం పాడినవారు ఎండోమెంట్ శాఖ కు డబ్బులు చెల్లించ లేదు. ఎండోమెంట్ అధికారులు వారి వేలాన్ని రద్దు చేసి తిరిగి ఈనెల 30 తేదీన





వేలం నిర్వహించటానికి గ్రామంలో చాటింపు వేయించారు. కానీ రాత్రికి రాత్రే ఎండోమెంట్ అధికారులు ఆలయ కమిటీ సభ్యులకు వేలం వేయటం లేదని ఫోన్ ద్వార తెలిపినట్లు వారు తెలిపారు. భూమి నిరుపయోగంగా మారిపోతే దేవాలయానికి ఆదాయం లేకుండపోయింది అన్ని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీప నైవేద్యానికి కూడా ఖర్చులకు డబ్బులు లేకుండా పోయింది. ప్రతి సంవత్సరం లాగానే ఎండోమెంట్ అధికారులు ఈ నెల 15 తేదీన 23.05 ఎకరాల భూమికి వేలం నిర్వహించారు. వేలం పాడినవారు ఎండోమెంట్ శాఖకు డబ్బులు చెల్లించ లేదు. ఎండోమెంట్ అధికారులు వారి వేలాన్ని రద్దు చేసి తిరిగి ఈనెల 30 తేదీన వేలం నిర్వహించటానికి గ్రామంలో చాటింపు వేయించారు. కానీ రాత్రికి రాత్రే ఎండోమెంట్ అధికారులు ఆలయ కమిటీ సభ్యులకు వేలం వేయటం లేదని ఫోన్ ద్వార తెలిపినట్లు వారు తెలిపారు. గత కొన్ని సంవత్సరాల నుండి వేల



నిర్వహించి వచ్చే ఆదాయంతో గ్రామంలోని వేణుగోపాలస్వామి ధూప, దీప నైవేద్య ఖర్చులు నిమిత్తం ఉపయోగించుకునే వాళ్ళమని తెలిపారు. ఈ నేపథ్యంలో గ్రామ రైతులు స్వంత ఖర్చులతో ట్రాక్టర్లను సమకూర్చుకొని భూమి శుభ్రపరిచే పనులు నేడు ప్రారంభించనున్నారు. భూమిని సాగుకు అనుకూలంగా మార్చి దేవాలయానికి ఆదాయ మార్గం కల్పించాలన్నదే వారి ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామాభివృద్ధి దృష్ట్యా, ఎండోమెంట్ అధికారులు వెంటనే ముందుకు వచ్చి భూమిని పారదర్శకంగా వేలం వేసి, సాగు చేసే అవకాశాన్ని గ్రామా రైతులకు ఇవ్వాలని రైతులు విజ్ఞప్తి చేశారు. దేవస్థాన భూమి పంట సాగులోకి వస్తే గ్రామానికి కూడా అభివృద్ధి దిశగా వస్తుందనీ, అంజనేయస్వామి ఆశీర్వాదంతో గ్రామం సస్యశ్యామలం అవుతుందనే విశ్వాసం వ్యక్తమైంది. ఈ కార్యక్రమంలో గ్రామ దేవాలయ కమిటీ చైర్మన్ రాముడు, గ్రామ రైతులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన ఇండస్ట్రీ కాంక్లేవ్

-విద్యా సంస్థలు-పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించేలా అర్థవంతమైన చర్చలు

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 30 తెలంగాణ పత్రిక

గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో 'కృత్రిమ మేధస్సు (ఏఐ) కాలంలో జెన్-జెడ్: పునర్నిర్మించే పని' అనే అంశంపై ఒక రోజు ఇండస్ట్రీ కాంక్లేవ్ విజయవంతంగా నిర్వహించారు. ఆధునిక ఉద్యోగ ప్రపంచంలో మారుతున్న పరిస్థితులపై చర్చించేందుకు ప్రముఖ పరిశ్రమ నిపుణులు, విద్యావేత్తలు, విద్యార్థులు ఒక వేదికపై సమావేశమయ్యారు. మూన్‌లైట్ సహ వ్యవస్థాపకుడు, వ్యాపార సలహాదారు, హచ్-వోడాఫోన్ మాజీ కార్యనిర్వహణాధికారి సామ్యూల్ సెల్వకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని కీలకోపన్యాసం చేశారు. అదానీ గ్రూప్ మాజీ ఉపాధ్యక్షుడు, ప్రస్తుతం బిట్స్-పిలానీ అనుబంధ అధ్యాపకుడు అనిల్ కలప విశిష్ట వక్తగా వ్యవహరించారు. కాంక్లేవ్‌లో రెండు ప్యానెల్ చర్చలు జరిగాయి. మొదటి ప్యానెల్‌లో వరుణ్ గోయల్ (నోకియా), ఎం. అజయ్ (ఓక్‌ట్రీ క్యాపిటల్),



జయశ్రీ సాథి (స్టేట్ స్ట్రీట్) పాల్గొని 'ఏకాగ్రతను భంగపరిచే ప్రపంచంలో స్థిరమైన కెరీర్లు' అంశంపై చర్చించారు. రెండవ ప్యానెల్‌లో షాలిని సహాయ్ (భారత్ ఫైనాన్షియల్ ఇంక్లూజన్ లిమిటెడ్), నాగార్జున మల్లాడి (టెక్ మహీంద్రా), గిరి ప్రసాద్ తేజోమూర్తి (రాణే మద్రాస్ లిమిటెడ్) పాల్గొని 'మానవ-కృత్రిమ మేధస్సు భాగస్వామ్యం: ఉద్యోగాలను భర్తీ చేయడం కాదు, పాత్రలను పునర్నిర్వచించడం' అంశంపై అభిప్రాయాలు పంచుకున్నారు. దీపక్ తాదూరు, హర్షవర్ధన్ నాయకత్వం, మార్గదర్శకతపై ప్రసంగించారు. పీడబ్ల్యూసీ ఉమెన్ లీడర్‌షిప్ డెవలప్‌మెంట్





ప్రోగ్రామ్‌ను పూర్తిచేసిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, వేసవి ఇంటర్న్‌షిప్‌లో ప్రతిభ కనబరచిన ఎంబీఏ విద్యార్థులకు అవార్డులు అందజేశారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా సమావేశ లక్ష్యాన్ని వివరించి అతిథులను స్వాగతించారు. మార్కెటింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్, కెరీర్ సర్వీసెస్-పీజీ ప్రోగ్రామ్ చైర్ డాక్టర్ రాకేష్ నాయుడు వందన సమర్పణ చేశారు. విద్యా సంస్థలు-పరిశ్రమల మధ్య అర్థవంతమైన పరస్పర చర్యలను బలపరిచే నెట్‌వర్కింగ్ భోజనంతో ఈ కాంక్లేవ్ ముగిసింది.

# సంగారెడ్డిలో నవంబర్ 05 నా సదర్ సమ్మేళనం టి పి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

సంగారెడ్డి అక్టోబర్ 30(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి పట్టణంలో ప్రభుత్వ అతిథి గృహం వద్దా నవంబర్ 5వ తేదీన సాయంత్రం 06 గంటల నుంచి సర్ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. సంగారెడ్డి ఆయన క్యాంపు కార్యాలయంలో సదరు ఉత్సవాల పోస్టర్లను ఆవిష్కరించడం జరిగినది బుధవారం రోజున ఆవిష్కరించి సదరు ఉత్సవాలు జరుగుతాయని



ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి ప్రజలందరూ రావాలని ఆయన కోరారు. సాగర్ ఉత్సవాలు ఎట్లా ఉంటాయో అని చూపించే కార్యక్రమంలో ఆయన సంగారెడ్డిలో ప్రత్యేకంగా ఈ సంవత్సరం సదర ఉత్సవాలు పెట్టించడం జరిగినది. అందువలన సంగారెడ్డి ప్రజానీకాలకు తెలియజేయడమేమనగా అందరూ సదర ఉత్సవాలకు పాల్గొని యాదవుల యొక్క ఆవశ్యకత సదరు ఉత్సవాల ఆవశ్యకత ఎలా ఉంటుందని దానిపై అందరూ చూసుకోవాలని ఆయన తెలియజేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే యశస్విని

మునగాల – ప్రతినిధి, అక్టోబర్ 30, తెలంగాణ పత్రిక

మునగాల మండలం ముకుందాపురం గ్రామ మాజీ ఎంపీటీసీ నర్రా ఇంద్రశేఖర్ రెడ్డి అన్నపూర్ణ దంపతుల కుమార్తె డాక్టర్ రూపారెడ్డి, ఘనశ్యాంరెడ్డి వివాహ మహోత్సవం కోదాడ గుడుగుంట్ల అప్పయ్య కళ్యాణవేదికలో బుధవారం నిర్వహించారు. గురువారం వారి స్వగృహం ముకుందాపురం నందు పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నూతన వదువరులని ఆశీర్వదించారు. కార్యక్రమంలో కుటుంబసభ్యులు, బంధువులు పాల్గొన్నారు.



# తెలంగాణ లో రైతులను నిండా ముంచింది బిఆర్ఎస్

-ఆనాడు ఖమ్మం లో మిర్చి రైతులకు బేడీ లేసింది ఈ బిఆర్ఎస్ నాయకులు కాదా...

-లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని చెప్పి బోల్తా కొట్టిన బిఆర్ఎస్ కాదా..

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక- అక్టోబర్ 30:-



ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ లో రైతులను నిండా ముంచింది బిఆర్ఎస్ ... ఆనాడు ఖమ్మం లో మిర్చి రైతులకు బేడీ లేసింది ఈ బిఆర్ఎస్ నాయకులు కాదా... లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని చెప్పి బోల్తా కొట్టిన బిఆర్ఎస్ కాదా కనీసం రైతులు తమ గోసలు చెప్పుకుందామని ధర్నాలు చేస్తామంటే ధర్నా చౌక్ ను ఏత్తేసింది ఈ బిఆర్ఎస్ కాదా... వరి ఏస్తే ఉరి అని చెప్పింది బిఆర్ఎస్ కాదా.... లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని చెప్పి ఎగ్గొట్టిన దద్దమ్మలు ఈ బిఆర్ఎస్ నాయకులు కాదా... ఇంత నీచపు పనులు చేసిన బిఆర్ఎస్ నాయకులు ఎదో ఇయ్యాల రైతుల పట్ల ప్రేమ ఉన్నట్టు నటిస్తూ దొంగ నాటకాలు ఆడటం చూస్తే నవ్వొస్తుంది.. అని అన్నారు..

# అధిక వర్షాల వల్ల నష్ట పోయిన పత్తి రైతులు



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, అక్టోబర్, 30)

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలోని గ్రామాలలో నిన్న రాత్రి కురిసిన భారీ వర్షానికి వందల ఎకరాలలో పత్తి పంట నెలకు ఒరగడం పూత రాలిపోవడం కాయ రంగు మారడం వంటివి జరగడంతో దిగుబడి తగ్గుతుందని పత్తి రైతులు ఆందోళన చెందుతున్నారు.గత సంవత్సరం ఎకరాకు 10 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది కాని ఇప్పుడు మాత్రం మూడు నుండి నాలుగు క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం ఉందని పత్తి రైతులు అంటున్నారు.కాబట్టి మండలంలోని గ్రామాల్లో వందల ఎకరాల పత్తి పంట పైనే అత్యధిక ప్రభావం పడింది. అందుకని తక్షణమే పంట నష్టాన్ని సర్వే చేసి,ప్రభుత్వం రైతులకు నష్ట పరిహారాన్ని అందించాలి.ఈ వర్షా బావపరిస్థితుల దృష్ట్యా, రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు, కనీసం పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి రాకపోవడంతో ఆర్థికంగా నష్టపోతామని. ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుకుంటున్నారు.

# రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

-యర్రవరం పిఎసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు



కోదాడ : అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక)

రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని యర్రవరం పిఎసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండల పరిధిలోని యర్రవరం గ్రామ పరిధిలో తుఫాన్ దాటికి నీట మునిగిన, నేలకొరిగిన పంట పొలాలను మండల వ్యవసాయ అధికారిని రజని తో కలిసి పరిశీలించి మాట్లాడారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంట నేలకొరిగిందని, దీంతో పంట దిగుబడి తక్కువగా వచ్చి రైతులు ఆర్థికంగా నష్టపోతారని అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లు రైతులకు అండగా ఉంటారని తెలిపారు. విషయాన్ని వారి దృష్టికి తీసుకుని వెళ్లి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులందరికీ నష్టపరిహారం అందేలా అధికారులు చూడాలని తెలిపారు. వారి వెంట ఏఈఓ సల్మా, సీఈఓ మౌలానా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

-బిఆర్ఎస్ పార్టీ మంగళ తండా గ్రామ అధ్యక్షులు ధారావత్ వీరు నాయక్

కోదాడ : అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక)



మొంథా తుఫాన్ వల్ల కురిసిన అకాల కురిసిన భారీ వర్షపు గాలివానకు చేతికి అందిన వరి పంట నీట మునగడంతో ఆర్థికంగా నష్టపోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలని.వడ్లు తడిసి నష్టపోయి, రైతులు ఆర్థికంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బి ఆర్ ఎస్ పార్టీ మండల మంగళ్ తండా గ్రామ అధ్యక్షులు ధరావత్ వీరు నాయక్ కోరారు.

# చట్టాలపై అవగాహన కల్పించేందుకే 'కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం'

– నయాబాదిలో పోలీసుల తనిఖీలు



ముథోల్:30అక్టోబర్(తెలంగాణ పత్రిక)

ప్రజలకు పోలీసు చట్టాలు, చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై అవగాహన కల్పించేందుకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని ముథోల్ సీఐ మల్లేష్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన ముథోల్ లోని నయాబాది కాలనీలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు వేకువజామున ఇంటింటా పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ .. ద్విచక్ర వాహనాలు 31, ఆటోలు 04, ఫోర్ వీలర్స్ 06, మొత్తం 45 వాహనాలను సీజ్ చేసి పెండింగ్ లో రూ.10వేల చలాన్లను కట్టించడం జరిగిందన్నారు.ప్రజలు చట్ట విరుద్ధమైన కార్యక్రమాలకు దూరంగా ఉండాలన్నారు. ముఖ్యంగా యువత కేసుల్లో ఇరుక్కుంటే భవిష్యత్తులో ఇబ్బందికరంగా మారుతున్నదని అన్నారు. వాహనాలు నడిపేవారు సంబంధిత వాహనాల ధ్రువీకరణ పత్రలతో పాటు హెల్మెట్ ధరించాలని సూచించారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వవద్దన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.ఈ తనిఖీల్లో ముథోల్,తానూర్,లోకేశ్వరం,బాసర ఎస్సైలు బిట్ల పెర్సిస్, గంగాధర్,జుబేర్, అశోక్, శ్రీనివాస్ తో పాటు 30 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రధాన రహదారిపై నిలిచిన వర్షపు నీరు

– ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రయాణికులు



ముథోల్:30అక్టోబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముథోల్ లోని స్థానిక పోలీస్ స్టేషన్ ముందర, బాసర – భైంసా జాతీయ రహదారి వద్ద రాత్రి కురిసిన వర్షానికి నీరు నిలిచిపోవడంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఈ రోడ్డు గుండా మండలంలోని విట్టోలి , అష్ట, గన్నోర, బ్రాహ్మణ గావ్ , బోరిగాం తోపాటు తదితర గ్రామాలకు ప్రధాన రహదారి కావడం విశేషం. వర్షపు నీరు ఎక్కువ మొత్తం లో ఉండడంతో ఎక్కడ ఏ గుంత ఉందోనని ప్రయాణికులు రాకపోకలకు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ద్విచక్ర వాహనాలు వెళ్లాలంటేనే నిలిచిన వర్షపు నీటిలో ఇరుక్కుపోయి ప్రమాదాలకు గురవుతున్నారు. గతంలో వర్షపు నీరు నిల్వ ఉండేది కాదని ..ఇటీవలే నాలాలు కబ్జాలకు గురై వర్షపు నీరు రోడ్డుపై ఇబ్బందికరంగా ఏర్పడిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. సంబంధిత అధికారులు స్పందించి నాలా పునరుద్ధరించి వర్షపు నీరు వెళ్లేందుకు నాలాలను ఏర్పాటు చేయాలని ప్రయాణికులు, గ్రామస్తులు కోరుతున్నారు.ం

# కొట్టం కూలి పాడి ఆవులు మృతి.

గుండాల తెలంగాణ పత్రిక ప్రతినిధి :( యాదాద్రి )



కొట్టం కూలి పాడి ఆవులు మృతి చెందిన ఘటన గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే ఇటీవల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండల పరిధిలోని వెల్మజాల గ్రామానికి చెందిన రైతు నరాముల యాదయ్య రెండు ఆవులు పశువుల కొట్టం కూలి ప్రమాదవశాత్తు మృతి చెందాయి. సుమారు వాటి విలువ 1,20,000 ఉంటుందని బాధితకుటుంబాన్ని జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఆవుల మృతితో రైతు రోదిస్తున్న తీరు వర్ణనాతీతం.

# విజయవంతంగా ఉచిత క్యాన్సర్ పరీక్ష శిబిరం

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 30 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం గండుగులపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ పరీక్షా శిబిరం విజయవంతంగా కొనసాగింది ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ బసవతారకం ఇండో–అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ %&% రీసెర్చ్ సెంటర్ వారు ఏర్పాటు చేయగా ఉదయం 9 గంటల నుండి పరీక్షలు నిర్వహించారు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి పురుషులు మహిళలు వృద్ధులు పొగాకు మరియు మద్యం సేవించే వారు ఉచిత పరీక్షలు చేయించుకున్నారు వైద్యులు ప్రజలకు క్యాన్సర్ ఎలా వస్తుంది దాని మొదటి లక్షణాలు



ఏమిటి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు ఈ ఉచిత శిబిరాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే ఆలోచనతో ప్రజల ఆరోగ్యాలను కాపాడటమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు ఆర్థిక



సమస్యలు తొలగించడం కోసమే ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమం నిర్వహించి నియోజకవర్గ ప్రజలకు అండగా నిలిచిన బసవతారకం హాస్పిటల్ యాజమాన్యానికి వైద్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# సెంటర్లలో తడిసిన వడ్లు రైతు కళ్ళల్లో కన్నీళ్ళు

-తడిసిన వడ్లను ప్రభుత్వం వెంటనే కొనాలని రైతుల డిమాండ్

-తడిసిన ధాన్యంతో అవస్థలుపడుతున్న రైతులు

బోయినపల్లి(తెలంగాణ పత్రిక, అక్టోబర్,30)

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల వ్యాప్తంగా నిన్నటి నుండి ఈ రోజు ఉదయం వరకు భారీ వర్షం కురవడంతో వరి ధాన్యం కుప్పలు తడిసి ముద్ద కావడం జరిగింది.వరి కోతలు కోసిన రైతులు తమ ధాన్యాన్ని ఐకేపీ సెంటర్ లో పోసి అరబెట్టడానికి నానాఅవస్థలు పడుతున్నారు. సాధారణంగా రైతులు ఒకసారి ధాన్యాన్ని ఆరబోస్తే పూర్తిగా ఆరినాక కుప్పగా చేసుకొని పరదాలు కప్పుకుంటారు. తుఫాన్ ప్రభావంతో పరిస్థితులు అంతగా అనుకూలంగా లేకపోవడంతో భారీ వర్షం కురవడంతో ధాన్యం



తడిసి ముద్ద అవుతున్నాయి వర్షపు నీటిలో వడ్లు కొట్టుకుపోతాయని రైతులను ఆందోళన చెందుతున్నారు . ధాన్యం కొనుగోలు కేంద్రాలు పూర్తిస్థాయిలో ఓపెన్ కాకపోవడంతో వర్షం పడితే కప్పడానికి టార్పాలిన్స్ లేకపోవడం వలన రైతులు అవస్థలు పడుతున్నారు.కొంతమంది వద్ద కుప్పలపై కప్పిన పరదాలు గాలికి ఎగిరిపోయి మరికొన్ని చినిగిపోయి, ధాన్యం తడిసి చేతి కాడికి వచ్చిన పంట నోటి దాకా రాదేమోనన్న భయం రైతుల కళ్లల్లో కనబడుతుంది. తుఫాను ప్రభావం మరో రెండు మూడు రోజులు ఉంటుందన్న విషయం వార్తలలో వస్తున్న కథనాలతో రైతులు ఆందోళన చెందుతున్నారు.కొంతమంది వరి కోతలు కోసేందుకు సిద్ధంగా ఉండడంతో తుఫాన్ మూలంగా రైతులు కోతలను కోయలేకపోతున్నారు.కాని కొనుగోలు కేంద్రాలలో తడిసిన వడ్లను వెంటనే కొనుగోలు చేసి ప్రభుత్వం ధాన్యాన్ని కాంట వేయించి వెంటనే తరలించే విధంగా ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

# అస్తవ్యస్తంగా మారిన స్థంభంపల్లి హై లెవల్ బ్రిడ్జి

-వాహనదారులు ఇబ్బంది పడుతున్న పట్టించుకోని ప్రభుత్వం..

బోయినపల్లి(తెలంగాణ పత్రిక, అక్టోబర్, 30)

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం స్థంభంపల్లి హై లెవల్ బ్రిడ్జి దాదాపుగా 20 నెలలు దాటిన సమస్యకు పరిష్కారం చూపెట్టాలని పోరాడుతున్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే,యొక్క వైఖరి దున్నపోతు మీద వర్షం పడ్డట్లే ఉంది తప్ప ఏలాంటి స్పందన లేదు గత రెండు రోజులుగా కురుస్తున్న మొంథా తుఫాన్ వర్షాల కారణంగా స్థంభంపల్లి గంజి వాగు హై లెవెల్ వంతెన వద్ద తాత్కాలికంగా



ఏర్పాటుచేసిన కల్వర్టు కుంగిపోయి ప్రమాదంగా మారడం వలన బోయినిపల్లి నుండి స్థంభంపల్లి మీదుగా వేములవాడకు వెళ్లే ప్రధాన రహదారి పై ప్రయాణం చేసే రెండు నియోజకవర్గాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలియజేస్తున్నాం. ముఖ్యంగా హెవీ వెహికిల్స్ మాత్రం ఎట్టి పరిస్థితుల్లో ఈ మార్గం గుండా రాకపోవడం మంచిది ఎలాంటి ప్రమాదం జరగకూడదని ప్రయాణికులను హెచ్చరించడం జరుగుతుంది.ఈ సమస్యపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, దృష్టికి తీసుకువెళ్లిన ఏలాంటి స్పందన లేకపోవడం నియోజకవర్గ ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేయడం జరుగుతుంది.స్థంభంపల్లి తాజా మాజీ సర్పంచ్ అక్కెనపెల్లి జ్యోతి కరుణాకర్, అన్నారు.

# బుధవారం కురిసిన అకాల వర్షంతో తడిసిన ధాన్యం

-వాతావరణం కూడా రైతులకు అనుకూలంగా లేదు కాబట్టి మ్యాచర్ కండిషన్ లేకుండా కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని

-రాష్ట్ర ప్రభుత్వాన్ని బిజెపి మండల అధ్యక్షులు మల్యాల మారుతి డిమాండ్ చేశారు

కథలాపూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 30

గురువారం రోజున కథలాపూర్ మండల కేంద్రంలో మక్కల కొనుగోలు కేంద్రాను సందర్శించిన బిజెపి నాయకులు రైతులను కలిసి తడిసిన మక్కలను పరిశీలించారు బాధిత రైతులను కలిసి వారితో మాట్లాడి పరిస్థితి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పది రోజుల క్రితం మక్కల కొనుగోలు కేంద్రాలు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటికీ ఇప్పటి వరకు నిన్నటి రోజున కురిసిన అకాల వర్షం కారణంగా వరి మక్కల కుప్పలు పూర్తిగా తడిసినందున వాతావరణం కూడా రైతులకు అనుకూలంగా లేదు కాబట్టి మ్యాచర్



కండిషన్ లేకుండా కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని రైతులకు నష్టం కాకుండా చూడాలని అదేవిధంగా గౌరవ కలెక్టర్ గారు బాధ్యత తీసుకోవాలి మాచర్ల పట్టించుకోకుండా రైతులందరికీ న్యాయం చేసే విధంగా తొందరగా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి తప్పకుండా రైతులందరికీ న్యాయం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా రైతులకు క్వింటాలుకు 500 బోనస్ ఇస్తాను ఇవ్వలేదు మరియు రైతులకు పాలిథిన్ కవర్లు అందించాలని రైతులను విస్మరించకూడదని రైతుల పక్షాన ఈ



కోరిక కోరుతున్నాం అదేవిధంగా ఈ లారీల సమస్యను కూడా ఎవరైతే టెండర్ చేశారో వాళ్లు పంపితే గాని లారీలు వచ్చే పరిస్థితి లేదు దానివల్ల కూడా రైతులకు ఆలస్యం అవుతుంది కనుక రైతులందరికీ న్యాయం చేసే విధంగా ఈ మాచర్ల కండిషన్ లేకుండా తొందరగా కొనుగోలు చేయాలని భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వర్రావు,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కొడిపెల్లి గోపాల్ రెడ్డి,కథలాపూర్ మహేష్, గడ్డం జీవన్ రెడ్డి,కాసోజీ ప్రతాప్,మల్యాల శ్రీకర్,అంధే భూమేష్,తాలుక మల్లేష్ పాల్గొన్నారు.

# శ్రవణా నక్షత్రం సందర్భంగా శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి.4వ గిరి ప్రదక్షిణ

?కొడిమ్యాల అక్టోబర్ 30 తెలంగాణ పత్రిక.

జగిత్యాల జిల్లా ?కొడిమ్యాల మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రవణ నక్షత్రం సందర్భంగా గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.స్వామివారికి పుష్పాభిషేకం, గోపూజ నిర్వహించారు.శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని భక్తుల ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కొండ చుట్టూ నాలుగవ గిరి ప్రదక్షిణ కార్యక్రమం జరిగింది. భక్తులు భక్తిశ్రద్ధలతో గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు.పూజలు, భజన కార్యక్రమాల అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు భక్తులకు



తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు నాగరాజు రమేష్ నిర్వహించారు.పూజా కార్యక్రమాలు ముగిసిన తర్వాత భక్తులకు ఘనంగా అన్నప్రసాద వితరణ



కార్యక్రమం జరిగింది. పాల్గొన్నవారు: ఈ కార్యక్రమాలలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, దాతలు, అధిక సంఖ్యలో మహిళా భక్తులు, పరిసర గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం బిజెపికి ఓటు వేయండి

**– ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి**

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 30 తెలంగాణ పత్రిక

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో అభివృద్ధి కోసం బిజెపి అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్సీ డాక్టర్ చిన్న మైల్ అంజిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం శ్రీనగర్ కాలనీ, ఎల్లారెడ్డి గూడ తదితర ప్రాంతాల్లో బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి తరపున ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం మాట్లాడుతూ – "పదేళ్లుగా అధికారంలో ఉన్న బీ ఆర్ ఎస్ పార్టీ, ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ




ప్రజల కోసం చేసినది ఏమీలేదు. ఎన్నికల కోసం అడ్డగోలు వాగ్దానాలు చేయడం, సినీ కార్మికులకు తప్పుడు హామీలు ఇవ్వడం,మాజీ క్రికెటర్ అజారుద్దీన్ ను కేబినెట్‌లోకి తీసుకోవడం, మంత్రులు హైదరాబాదు వీధుల్లో హడావుడిగా తిరగడం ఇవన్నీ ఆ పార్టీ తీవ్ర ఒత్తిడిలో ఉందనడానికి నిదర్శనాలు" అని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, నలువందల ఇరవై హామీలను అమలు చేయకుండానే ప్రజల ఓట్లు అడుగుతున్న కాంగ్రెస్ పార్టీ సిగ్గు పడాలని ఆయన విమర్శించారు. "ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్, బీ ఆర్ ఎస్ పార్టీలకు గుణపాఠం చెప్పే వేదికగా జూబ్లీహిల్స్ ఉపఎన్నికను మార్చుకుందాం" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి భారత్, సీనియర్ నాయకురాలు రామ పద్మా రెడ్డి, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీట మునిగిన వరి పంటను సందర్శించిన అగ్రికల్చర్ అధికారులు

**– గురువారం నాడు మండల వ్యవసాయ అధికారి**

ఏన్కూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 30:

ఏ నరసింహారావు అరికాయలపాడు గ్రామాలలోని నీట మునిగిన వరి పంటను సందర్శించినారు. మొంతా తుపాన్ ప్రభావంతో విస్తృతంగా కురిసిన వర్షాల వల్ల ఏన్కూర్ మండలంలో నీట మునిగి పోయాయి. నీట మునిగిన పంటను కాపాడుకునేందుకు రైతులకు తగిన సూచనలు చేశారు. వర్షంతో నీట మునిగిన పంటలను సకాలంలో జాగ్రత్తలు తీసుకుంటే చాలావరకు నష్టం తగ్గించవచ్చు అని మండల వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ మేరకు పలు సూచనలు రైతులకు చేసినారు. పొలం మడులలో నీరు నిల్వ ఉండకుండా వచ్చిన వరద వచ్చినట్లు బయటకు వెళ్లేలా గండ్లు పెట్టాలి. ఈదురు గాలులు వర్షం ప్రభావంతో నేలవాలిన వరి కంకులు నీటిలో తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. వర్షం తగ్గాక కింద పడిన వరిని కట్టలుగా కట్టాలి. దీంతో నీటిలో తడిచే గింజ రంగు మారదు. కోతకు సమయం ఉన్న పంట తెగుళ్ల కట్టడికి లీటర్



నీటికి ఒక గ్రాము కార్బండిజం పిచికారి చేయాలి. బ్యాక్టీరియా, ఎండాకు, మాగుడు తెగుళ్ల నివారణకు ఎకరాకు 200 మిల్లీలీటర్ల ప్రొపికొనజల్ చల్లాలి. కోతకు సిద్ధంగా ఉంటే లీటర్ నీటిలో 5 శాతం ఉప్పు ద్రావణాన్ని కలిపి చల్లాలి. రైతులు పంట నష్టంపై తమ ఆవేదనను వ్యవసాయాధికారికి వివరించారు. నష్టపోయిన పంటల పై పరి శీలనలు నిర్వహించి అంచనాలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కె.కమలాకర్, గ్రామ పాలనాధికారి మౌలా సాహెబ్ గారు మరియు రైతులు బట్టు హనుమంతు రెడ్డి,లేళ్ళ వెంకటేశ్వర్లు, దొంతేబోయిన నాగరాజు, ఎర్రగాని రమేష్, లేళ్ళ తిరుపతి స్వామి, లేళ్ళ స్వామి, మోదుగు కాంతారావు తదితర రైతులు పాల్గొన్నారు. అలాగే ఏనుకూరు మండలంలో కృషి విజ్ఞాన కేంద్రం వైరా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ టీ. సుచరిత దేవి మరియు శాస్త్రవేత్తలు డాక్టర్ టి పావని, ఫణి శ్రీ వరి పొలాలను సందర్శించారు ఈ సందర్భంగా రైతులకు కొన్ని సలహాలు సూచనలను చెప్పడం జరిగింది.వరి పొలం మడులలో నీరు నిల్వ ఉంచకుండా వచ్చిన వరద వచ్చినట్టు బయటకు వెళ్లలా చేసుకోవాలి. వర్షం తగ్గాక కింద పడిన వరిని కట్టలుగా కట్టాలి. దీనితో నీటిలో తడిచిన గింజ రంగు మారదు. కోతకు సమయం ఉన్న పంటలో తెగుళ్ల కట్టడికి ప్రోపికొనజోల్ 1 ఎం.ఎల్ లేదా టేబుకొనజోల్+ట్రైఫ్లాక్సీస్ట్రాబిన్ 0.49 లీటర్ నీటికీ పిచికారి చేయాలి. కోసిన ధాన్యం మొలకెత్తకుండా ఐదు శాతం ఉప్పు ద్రావణాన్ని కలిపి పిచికారి చేయాలి అని రైతులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు భాగ్యలహరి బాలకృష్ణ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# అకాలవర్షం తీరని నష్టం ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల ఆవేదన

మునగాల – ప్రతినిధి, అక్టోబర్ 30, తెలంగాణ పత్రిక

మెంథ తుఫాన్ తో మునగాల మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షాల వల్ల తీవ్రమైన పంట నష్టాన్ని కలిగించాయి. వరి పంటలు తీవ్రస్థాయిలో దెబ్బతిన్నాయి. రైతులు తమ పొలాల్లో చేతికొచ్చిన పంటలు నేలరాలడం, ధాన్యం తడిసిపోవడం వంటి కారణాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంట ఇలా అకాల వర్షం వల్ల నష్టం వాటిల్లినందున తెలంగాణ ప్రభుత్వం నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలనివాపోతున్నారు. ఈదురు గాలులతో కూడిన అకాల వర్షం, కోత కోసిన తర్వాత




వర్షపు నీటికి ధాన్యం తడిసిపోవడం వంటివి నష్టానికి ప్రధాన కారణాలు. అప్పులు చేసి పండించిన పంటలు చేతికొచ్చే సమయంలో ఇలా జరగడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కష్టానికి తగిన ప్రతిఫలం దక్కక, పెట్టుబడి నష్టపోవడం వారిని కలచివేస్తోంది. భారీ వర్షాల కారణంగా ఈదురు గాలులతో కోతకు వచ్చిన వరిపైరు నేలకొరిగింది. దీంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. పది రోజుల్లో చేతికి వచ్చే పంట నేలకొరవడంతో రైతులు బోరున విలిపిస్తున్నారు. నేలకొరిగిన పంటను కోతల సమయంలో హార్వెస్టర్‌కు ఎక్కువ సమయం పడుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇటు దిగుబడి తగ్గి ఉన్న పంటను వర్ష ప్రభావం నుంచి కాపాడుకోవడానికి రైతులు నానా కష్టాలు పడుతున్నారు.అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతున్నారు.

# కల్లాలలో తడిచిన వరి రైతులను పరామర్శించిన బిజెపి మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్

వేములవాడ రూరల్, అక్టోబర్, 30, తెలంగాణ పత్రిక.

వేములవాడ రూరల్ మండలంలోని పలు గ్రామాలలో నిన్నటి రోజున కురిసినటువంటి భారీ వర్షాలతో వరి కొనుగోలు సందర్శించి కల్లాలలో తడిచిన వడ్ల రైతులను పరామర్శించిన భారతీయ జనతా పార్టీ రూరల్ మండలాధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది రోజుల క్రితం కొనుగోలు ఈ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినప్పటికీ ఇప్పటివరకు ఒక్క క్వింటాల్ వడ్లను కూడా



కొనలేదన్నారు. తక్షణమే ఈ కొనుగోలు కేంద్రాలలో ఉన్న ప్రతి గింజను మ్యాచర్ తో సంబంధం లేకుండా కొనుగోలు చేయాలని ఈ అకాల వర్షాలతో నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చేయాలని భారతీయ జనతా పార్టీ వేములవాడ రూరల్ తరఫున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లింగంపల్లి కుంటయ్య పల్లికొండ నారాయణ సోషల్ మీడియా కన్వీనర్ చింతకుంటగౌతమ్ బూత్ అధ్యక్షులు ఆడెపు విజయ్ ఆది జలంధర్ నల్ల వెంకట్ రెడ్డి కల్లెడ్ల నరేష్ బుర్ర వినోద్ బిజెపి నాయకులు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొనడం జరిగింది.

# వినియోగదారులకు స్వచ్ఛమైన ఆహార పదార్థాలను అందించి ఆరోగ్యాన్ని కాపాడాలి



**– రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచలో జనని హోమ్ ఫుడ్స్ ను ప్రారంభించిన కొత్వాల వినియోగదారులకు స్వచ్ఛమైన నూనెలతో తయారుచేసిన ఆహార పదార్థాలను అందించి,వారి ఆరోగ్యాన్ని కాపాడాలని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,అన్నారు.పాల్వంచ మునిసిపాలిటీ పరిధిలోని,ఒడ్డుగూడెం,లో నూతనంగా ఏర్పాటు చేసిన జనని



హోమ్ ఫుడ్స్, ను గురువారం,కొత్వాల, ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహార పదార్థాల తయారీలో వ్యాపారస్తులు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఆహార పదార్థాల తయారీలో కల్తీ లేని వంటనూనెలు నెయ్యిని వాడాలని,కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్,కాంగ్రెస్ నాయకులు ఉండేటి శాంతి వర్ధన్, చింతలచెరువు రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి ఇల్లు కూలిపోవడంతో ఆర్థిక సహాయం

**– తర్నికల్ మాజీ సర్పంచ్ పవన్ కుమార్ రెడ్డి..**



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) అక్టోబర్ 30.

భారీ వర్షానికి కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామంలో గారెల కొండలు ఇల్లు పూర్తిగా కూలిపోవడంతో తక్షణ సహాయం కింద 5000 రూపాయలను కాంగ్రెస్ పార్టీ నాయకులు తర్నికల్ మాజీ సర్పంచ్ చేన్ రెడ్డి పవన్ కుమార్ రెడ్డి ఆర్థిక సాయం చేశారు. ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శిథిలా వస్థకు చేరిన ఇళ్లలో నివసించకూడదన్నారు. వర్షానికి కూలిపోయిన గారెల కొండలు కుటుంబానికి రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లు వచ్చేటట్టు కృషి చేస్తానని, ఏదైనా సమస్య ఉంటే తమకు సమాచారం అందించాలని పవన్ కుమార్ రెడ్డి అన్నారు.

## వేములవాడ భీమేశ్వర స్వామిని దర్శించుకున్న బాంబే హైకోర్టు న్యాయమూర్తి



వేములవాడ, అక్టోబర్ 30, తెలంగాణ పత్రిక.

శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయం భీమేశ్వర స్వామి వారిని బాంబే హైకోర్టు న్యాయమూర్తి శ్రీ జస్టిస్ నందేశ్ ఎస్ దేశ్ పాండే కుటుంబ సమేతంగా గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వేద పండితులు, ఆలయ అర్చకులు వారికి ఆశీర్వచనం అందజేసి స్వామివారి శేష వస్త్రం కప్పి లడ్డు ప్రసాదంను అందజేశారు.

## మైనార్టీ గురుకుల పాఠశాలలో ఒక్కరోజు యోగా శిక్షణ కార్యక్రమం



వేములవాడ, అక్టోబర్,31,తెలంగాణ పత్రిక.

ఆయుష్ ఆరోగ్య మందిర్ ఆధ్వర్యంలో తెలంగాణ మైనారిటీ స్కూల్ తిప్పపూర్ వేములవాడ లో ఒక్క రోజు యోగ శిక్షణా తరగతులు ఎలిగేటి కృష్ణ నేర్పించడం జరిగింది.ఉదయం విద్యార్థులకు జ్ఞాపకశక్తి పెరుగుటకు, అనులోమ ప్రాణాయామం జీర్ణ వ్యవస్థ మెరుగు పడుటకు వజ్రాసనం నేర్పడం జరిగింది. ఈ కార్యక్రమం పట్ల పాఠశాల ప్రిన్సిపల్ పి లక్ష్మీనారాయణ స్పందిస్తూ విద్యార్థులకు ఈ విధమైనటువంటి యోగ శిక్షణ కార్యక్రమాన్ని అందించడం వలన విద్యార్థుల్లో క్రమశిక్షణ మరియు శారీరక పెరుగుదలకు ఎంత దోహదపడుతుందని ఇట్టి కార్యక్రమాన్ని పాఠశాలలో నిర్వహించి నందుకు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఇందులో జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ తిరుపతి, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మెడికల్ ఆఫీసర్ స్వరూప పర్యవేక్షణలో జరింగింది.

## కొనుగోలు కేంద్రాల పరిశీలన.



గుండాల, తెలంగాణ పత్రిక ప్రతినిధి:( యాదాద్రి)

పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహశీల్దార్ ఎస్.హరికృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇటీవల కురుస్తున్న వర్షాలకు తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులకు పలు సూచన సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిపిఓ లింగయ్య,నూరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా నిజాన్



## పంట నష్టాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తాం

**- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి...**



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) అక్టోబర్ 30.

మొంథా తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు కల్వకుర్తి నియోజకవర్గంలో జరిగిన పంట నష్టం వివరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి మండలంలోని మార్చాల వెంకటాపూర్ గ్రామాలలో పర్యటించారు. మార్చాల గ్రామంలో ఎర్రకుంట భారీ వర్షానికి గండిపడడంతో అధికారులతో కలిసి పరిశీలించారు. వెంకటాపూర్ గ్రామంలో కేఎల్ఐ కాలవ ఓవర్ ఫ్లో కావడంతో నాలుగు నుండి ఐదు అడుగులు పెంచాలని సంబంధిత అధికారులకు సూచించారు. భారీ వర్షాలకు ప్రజలు బయటికి వెళ్ళకూడదని సురక్షితంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ,అధికారులు పాల్గొన్నారు.

## ప్రవేట్ పాఠశాలల బస్సులను తనిఖీ చేసిన ఎస్ఐ. సునీల్



కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 30.

కోటగిరి మండల కేంద్రంలోని ప్రవేట్ పాఠశాలలు శ్రీవివేకానంద శ్రీవేద యశశ్రీ పాఠశాలలను సందర్శిస్తూ పాఠశాలలో ఉన్న బస్సులను స్థానిక ఎస్సై సునీల్ తనిఖీ చేశారు. వాహన పత్రాలు డ్రైవర్ లైసెన్స్ లను పరిశీలించారు. వివిధ పాఠశాలల్లో ఉన్న బస్సుల వాహన పత్రాలను రెన్యువల్ లేనియెడల రెనివల్ చేసుకోవాలని డ్రైవర్ లైసెన్సులను రెన్యువల్ చేసుకోవాలని పాఠశాలల యాజమాన్యనికి ఆదేశించారు. లేనియెడల చట్టరీత్య చర్యలు తీసు కోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంట పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అనిల్ రవికుమార్ గోగినేని శ్రీనివాస్ రావు పోలీస్ సిబ్బంది డ్రైవర్లు తదితరులు ఉన్నారు.

## గుంపుల గ్రామంలో వాహనాలను తనిఖీ చేసిన ఎస్సై దికొండ రమేష్



ఓదెల అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక)

ఓదెల మండలంలోని గుంపుల గ్రామ ప్రధాన రహదారిపై వెళ్తున్న వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ దీకొండ రమేష్ ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు భద్రత పాటించాలని వాహనాలకు ధృవీకరణ పత్రాలు డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ నంబర్ ప్లేట్స్ తప్పకుండా ఉండేలా చూడాలని లేనిపక్షంలో వాహనాలను సీల్ చేయడం జరుగుతుందని అదేవిధంగా మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని వాహనదారులు రూల్స్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ అన్నారు డ్రైవింగ్ లైసెన్స్ లేని పిల్లలకు వాహనాలు ఇవ్వడం వల్ల అనేక సమస్యలు ఎదురవుతాయి అని అదే విధంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహనం సీల్ చేయడం జరుగుతుందని తెలిపారు.

## మాగంటి సునీత గోపీనాథ్ కూతుర్ల ఇంటింటి ప్రచారం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 30 తెలంగాణ పత్రిక

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల నేపథ్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు యూసుఫ్ గూడా డివిజన్లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌ను గెలిపించాలని కొరుతు మాగంటి గోపీనాథ్ కూతుర్లు అక్షర, శిశిర, స్థానిక కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పావని గౌడ్ లు ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది.

# మొంధా తుఫాన్ వల్ల జిల్లాలో అధిక వర్షాలు అందరూ అప్రమత్తంగా ఉండాలి

**- తహసిల్దారులు నిరంతరం పర్యవేక్షించాలని**
**- తడిసిన ధాన్యం ఉంటే వెంటనే నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**
**- ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఒక ప్రత్యేక అధికారిని ఇంచార్జిగా నియమించాలి**
**- కలెక్టరేట్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో 24 గంటల పాటు 6281492368 నెంబర్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు**





సూర్యాపేట జిల్లా బ్యూరో, (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 30

భారీ వర్ష ప్రభావిత ప్రాంతాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా తడిసిన ధాన్యం ఉంటే వెంటనే నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ వి సి ఛాంబర్‌లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో ఆయన మాట్లాడుతూ మొంధా తుఫాన్ వల్ల జిల్లాలో అధిక వర్షాలు కురుస్తాయని అధికారులను, రైతులను అప్రమత్తం చేయడం వల్ల కొనుగోలు కేంద్రాల్లో ధాన్యపు రాశులపై టార్పాలిన్ పట్టాలు కప్పటం వల్ల ఎక్కువగా ధాన్యం తడవలేదని అడుగు భాగాన గాని, చివరి అంచుల్లో గాని తడిస్తే వెంటనే మిల్లులకి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలను మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దారులు నిరంతరం పర్యవేక్షించాలని, ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఒక ప్రత్యేక అధికారిని ఇంచార్జిగా నియమించాలని అవసరం ఉన్న చోట ధాన్యాన్ని దగ్గరలోని ఫంక్షన్ హాల్‌లో నిలువ చేసుకోవాలని, ప్రతి రోజు సాయంత్రం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యంపై నివేదిక తప్పని సరిగా సమర్పించాలని ఆదేశించారు. తడిసిన ధాన్యం పై అలాగే ఎక్కడైనా ధాన్యం కొట్టుకుపోయిన వెంటనే తమకు తెలియజేయాలని ఆదేశించారు. కలెక్టరేట్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో 24 గంటల పాటు 6281492368 నెంబర్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయనైనదని ఎవరికైనా ధాన్యం కొనుగోలు, వర్షం వల్ల ఏదైనా సమస్య ఉంటే వెంటనే ఫిర్యాదు చేస్తే తక్షణమే పరిష్కరించడం జరుగుతుందని స్పష్టం చేశారు. వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు మీ ప్రాంతంలోని పంట నష్టం అంచనాలను క్షేత్రస్థాయిలో పర్యటించి రూపొందించాలని, వరి పంట కోతకు రాని పొలాలను పచ్చిగా ఉన్నప్పుడు కోయకుండా రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. రెవిన్యూ అధికారులు, సివిల్ సప్లై అధికారులు మీ పరిధిలో ఉన్న బ్రాయిలర్ మిల్లులను సందర్శించి తడిచిన ధాన్యాన్ని బ్రాయిలర్ మిల్లులకు తరలించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పంచాయతీరాజ్,ఆర్ అండ్ బి అధికారులు పర్యటించి ఎక్కడైనా రోడ్లు, బ్రిడ్జిలు, కల్వర్టులు డ్యామేజ్ అయితే రవాణా సౌకర్యానికి భంగం కలగకుండా వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టాలని ఆదేశించారు. ఎలక్ట్రిసిటీ, త్రాగునీరు సరఫరాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఎక్కువ వర్షపాతం నమోదైనా చోట సీజనల్ వ్యాధులు, నీటి సంబంధిత వ్యాధులు వ్యాపించే అవకాశం వుంది కాబట్టి అక్కడ పంచాయతీ అధికారులు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, వచ్చే 21 రోజులు పాటు వైద్య ఆరోగ్య శాఖ వారు పంచాయతీరాజ్ శాఖ వారిని సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక హెల్త్ క్యాంపులు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో 80 శాతం చెరువులు పూర్తిగా నిండి ఉన్నాయని,మిగిలినవి 75% వరకు నిండి ఉన్నాయి కాబట్టి ఎక్కడైనా చెరువు కట్టలు బలహీనంగా ఉంటే తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని, చెరువు కింద ప్రాంత ప్రజలను కూడా అప్రమత్తం చేయాలని, మూసి, బికేరువాగు, పాలేరువాగు నిండుగా ప్రవహిస్తున్నందున పరివాహక ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఇరిగేషన్, పోలీస్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అధికారులను ముందుగానే అప్రమత్తం చేయటం ద్వారా ప్రాణ నష్టం, పశు నష్టం లు జరగకుండా చూసామని పంట నష్టం పై రెండు రోజుల్లో పూర్తి నివేదిక ఇవ్వాలని అగ్రికల్చర్ అధికారులను ఆదేశించారు. ఎస్పి కే నర్సింహ మాట్లాడుతూ మూసి పరివాహక ప్రాంతాల్లో ఎవరు ప్రాణాలకు ముప్పు కలవకుండా అన్ని శాఖలు సమన్వయం చేసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని లోతటు ప్రాంతాల్లో, కాలువలు ,బ్రిడ్జిలు వద్ద పై నుండి నీరు ప్రహహిస్తే రాకపోకలను ఆపేసి మరమ్మత్తులు చేపించిన తర్వాత రవాణాకు అవకాశం కల్పించాలని సూచించారు. అదనపు కలెక్టర్ కె సీతారామారావు మాట్లాడుతూ పంచాయతి సెక్రటరీ,గ్రామపాలనాధికారి అలాగే సీసీలలో ఒక్కరిని ప్రతి కొనుగోలు కేంద్రానికి ఇన్చార్జిగా నియమించి వారిని ఆ కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు చేపట్టే విధంగా చూడాలని తహసిల్దార్లను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జెడ్పి సీఈవో వి వి అప్పారావు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, డిపిఓ యాదగిరి,ఆర్ అండ్ బి ఈఈ సీతారామయ్య, పంచాయతీ రాజ్ ఈఈ లు వెంకటయ్య, మాధవి, ఇరిగేషన్ ఎస్సీ శివ ధర్మ,డిఎస్ఓ మోహన్ బాబు,డిఎం రాము, డి సి ఓ పద్మ, రవాణా అధికారి జయప్రకాష్ రెడ్డి,అగ్నిమాపక అధికారి కృష్ణారెడ్డి , డి ఎం హెచ్ ఓ చంద్రశేఖర్, సిపిఓ కిషన్, మిషన్ భగీరథ ఈఈ అరుణాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి తదితరులు హాజరయ్యారు.

# ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన వైరా ఏటిడిఓ

ఏన్కూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 30:

ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల మూలపోచారం పాఠశాలను వైరా గిరిజన సంక్షేమ అభివృద్ధి అధికారి (ఏటీడీఓ) పి.రమేష్, పూర్వ వైరా ఏటిడిఓ యస్. రాధా గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సమ్మేటివ్ అసెస్మెంట్ - ఒకటి పరీక్షలను పరిశీలించారు.మధ్యాహ్న భోజన సమయంలో భోజనాలను పరిశీలించి, మెను అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల పరిసరాలను,స్టోర్ రూమ్ లో నిల్వచేసిన నిత్యవసర సరుకులను, స్టాక్ రికార్డులను, పాఠశాల రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల



తో సమావేశం ఏర్పాటు చేసి గిరిజన విద్యాభివృద్ధి కోసం అందరు పాటుపడాలని కోరారు.గత సంవత్సరం నూరు శాతం ఫలితాలు సాధించిన ఉపాధ్యాయ సిబ్బందిని అభినందించారు.గత సంవత్సరం మాదిరిగా ఈ విద్యా సంవత్సరంలో కూడా నూరు శాతం ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయులను కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. నాగరాజు,డిప్యూటీ వార్డెన్ బి.రవి,సీనియర్ ఉపాధ్యాయులు డియస్. నాగేశ్వర రావు, ఉపాధ్యాయులు బి.శోభన్, బి.రవి, వి.రమేష్, ఏ.సుస్మిత, ఎం. చంద్రరావు, జె.నాగేశ్వర రావు, డి.ఉషశ్రీ, టి.హర్యానాయక్ ఏ.యన్.యం.సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ఉచిత క్యాన్సర్ పరీక్ష శిబిరం

తెలంగాణ పత్రిక దమ్మపేట అక్టోబర్ 30

అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం గండుగులపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ పరీక్షా శిబిరం విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ సెంటర్ వారు ఏర్పాటు చేయగా ఉదయం 9 గంటల నుండి పరీక్షలు నిర్వహించారు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి పురుషులు మహిళలు వృద్ధులు పొగాకు



మరియు మద్యం సేవించే వారు ఉచిత పరీక్షలు చేయించుకున్నారు వైద్యులు ప్రజలకు క్యాన్సర్ ఎలా వస్తుంది దాని మొదటి లక్షణాలు ఏమిటి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు ఈ ఉచిత శిభిరాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే ఆలోచనతో ప్రజల ఆరోగ్యాలను కాపాడటమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు ఆర్థిక సమస్యలు తొలగించడం కోసమే ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమం నిర్వహించి నియోజకవర్గ ప్రజలకు అండగా నిలిచిన బసవతారకం హాస్పిటల్ యాజమాన్యానికి వైద్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ముగిసిన ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లా ఆర్చరీ పోటీలు

**- ఉమ్మడి ఖమ్మం,భద్రాద్రి జిల్లా ఆర్చరీ అసోసియేషన్ కార్యదర్శి, పుట్ట శంకరయ్య**

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక )

ఉమ్మడి ఖమ్మం జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండల కేంద్రంలోని, కిన్నెరసాని ట్రైబల్ మోడల్ స్పోర్ట్స్ స్కూల్ లో జరగవలసిన సబ్ జూనియర్ బాలబాలికల సెలక్షన్ ట్రయల్స్ వర్షాల కారణంగా ర్యాంకింగ్ పద్ధతిలో ఈ యొక్క సెలక్షన్ ట్రైల్స్ ను నిర్ణయించి గత 15 రోజులలో క్రీడాకారులు కనబరిచిన ప్రతిభను ఆధారంగా తీసుకొని అధిక స్కోర్ పాయింట్స్ సాధించి ఎంపికైన క్రీడాకారులను రాష్ట్రస్థాయిలో జరిగే ఆర్చరీ టోర్నమెంటుకు పంపించడం జరుగుతుంది అని ఉమ్మడి ఖమ్మం



భద్రాద్రిజిల్లా ఆర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పుట్ట శంకరయ్య పత్రిక ప్రకటనలో చెప్పడం జరిగింది. ఈ యొక్క ఆర్చరీ టోర్నమెంట్ కు ఎంపికైన క్రీడాకారులు ఇండియన్ రౌండ్ బాలురు: కే.రామచరణ్, ఎం.చరణ్, కే.దిలీప్ కుమార్, కే.వినోద్ కుమార్, వి.సంతోష్, జి.విజయ వర్ధన్. ఇండియన్ రౌండ్ బాలికలు ఈ.అవంతిక, బి.సంజనా శ్రీ, పి.వర్షిత, కే.జోష్న, ఎంగౌతమి, జే.సంస్కృతి . రికర్వ్ బాలురు, టి.వెంకట యోగేశ్వర్, డి.ఆదిత్య ప్రకాష్ టి.మోహన్ రెడ్డి, పి.దేవాంగ్ స్వామి.కాంపౌండ్ బాలురు బి.శివ శశాంక్.


KHAMMAM DISTRICT ARCHERY ASSOCIATION

# 42% బీసీ రిజర్వేషన్ల సాధనకై తెలంగాణ జన సమితి పార్టీ ఆధ్వర్యంలో, నవంబర్ ఒకటవ తారీఖున జరుగు సదస్సును జయప్రదం చేయండి

- తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మల్లెల రామనాథం

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చుంచుపల్లి మండల కేంద్రంలోని రాంనగర్ ఏరియాలో గల జిల్లా కార్యాలయం నందు జరిగిన సమావేశం లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సమావేశం పాల్గొని మాట్లాడుతూ, వర్గాల పార్టీలను ప్రజాసంఘాలను అన్ని వర్గాల ప్రజలను కోరుతున్నది, ఈ సమాజంలో సగాన్ని కంటే ఎక్కువగా జనాభా గలిగిన బీసీ వర్గాలకు తెలంగాణ లోని సామాజిక ఆర్థిక రాజకీయ తదితర అన్ని రకముల అవకాశాలను అందించడం ద్వారా సామాజిక తెలంగాణ లక్ష్యంగా పనిచేస్తున్న తెలంగాణ జన సమితి పార్టీ స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయటానికి బీసీ రిజర్వేషన్ బిల్లును రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చుటకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ




తీసుకోవడం ద్వారా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి పెంచాలని కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో వెంటనే రిజర్వేషన్ల బిల్లును తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ సామాజిక తెలంగాణ నిర్మాణంలో బీసీ రిజర్వేషన్లు ఒక కీలక అడుగు కాబట్టి ఈ నేపథ్యంలో నవంబర్ ఒకటో తారీకు నాడు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ నందు నిర్వహిస్తున్న సదస్సును విజయవంతం చేయడం ద్వారా పాలకవర్గాలపై



ఒత్తిడి పెంచడానికి తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా జిల్లా కమిటీ సమావేశం కోరింది, ఈ సమావేశం నందు రాష్ట్ర కార్యదర్శి మల్లెల రామనాథం, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్కె నబిసాహెబ్, జిల్లా అధ్యక్షులు బరగడి దేవదానం,జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కర్ణాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాహుప్, జిల్లా ఉపాధ్యక్షులు పాండవుల బిక్షం, పాల్వంచ మండల అధ్యక్షులు బుడగం నాగేశ్వరరావు,పాల్వంచ పట్టణ అధ్యక్షులు ఎస్డిటి హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు .

# విద్యార్థులు నిత్యం క్రమశిక్షణ పాటిస్తూ కొత్త నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక):

విద్యార్థులు నిత్యం క్రమశిక్షణ పాటిస్తూ ఏదో ఒక కొత్త నైపుణ్యాన్ని పెంపొందించుకొని, ఉన్నత స్థాయికి చేరి తర్వాతి తరం విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. గురువారం పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్ కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులు కలెక్టర్ ఘన స్వాగతం పలికి కళాశాలలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కళాశాలలోని తరగతి గదులు, ల్యాబ్'లు సహా ఇతర సదుపాయాలను తనిఖీ చేసి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని సిబ్బందిని ఆరా తీశారు. బోధన సౌకర్యాలు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల గురించి అధ్యాపకుల ను అడిగి వివరాలను తెలుసుకున్నారు. కళాశాల ఆవరణలో నిర్మితమైన హాస్టల్ భవనాన్ని సందర్శించి అందులో విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు ఉన్నాయా లేవా అని తనిఖీ చేశారు. రెండు మూడు రోజుల్లో హాస్టల్ భవనాన్ని ప్రారంభించి విద్యార్థులకు



వసతి కల్పించే విధంగా అన్ని సిద్ధం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హాస్టల్ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం విద్యార్థుల తో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు నిత్యం క్రమ శిక్షణ పాటిస్తూ ఏదో ఒక కొత్త నైపుణ్యాన్ని పెంపొంది ంచుకొని, ఉన్నత స్థాయికి చేరి తర్వాతి తరం విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు చదువుకోవడానికి అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని, కాబట్టి విద్యార్థులు చక్కగా చదువుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఈ దశ ఎంతో కీలకమని ఇప్పుడు బాగా చదువుకుంటేనే భవిష్యత్తులో ఉన్నత స్థాయిల్లో స్థిరపడడానికి అవకాశం ఉంటుందని ఆ దిశగా చదువు



కోవాలన్నారు. గతంలో హాస్టల్ విషయంలో ఇబ్బంది ఉండేదని, ఇప్పుడు ఇక్కడే వసతి గృహం కూడా ప్రారంభం కాబోతోందని తెలియజేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడ వచ్చి చదువుకునే విద్యార్థులకు ఈ కళాశాల ఆహ్లాదకర వాతావరణాన్ని అందించే విధంగా కాపాడుకోవాలన్నారు. కలెక్టర్ కళాశాల సందర్శనకు వచ్చిన సందర్భంగా సిబ్బంది కలెక్టర్‌ని శాలువాతో సత్కరించి మొమెంటో అందజేశారు. కళాశాల ప్రిన్సిపల్ జయచంద్ర, అసిస్టెంట్ బీసీ సంక్షేమశాఖ అధికారి ఆంజనేయులు, మునిసిపల్ కమిషనర్,ఎంపీడీవో, ఇతర అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ యూనియన్ జిల్లా కమిటీ ఏకాగ్రీవం

- జిల్లా అధ్యక్షుడిగా ఎర్రవెల్లి ముత్యంరావు
- ప్రధాన కార్యదర్శిగా గాదం గంగయ్య

పెద్దపల్లి, జిల్లా ఆర్సి అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని హమాలి వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా 4వ మహాసభలు స్థానిక పాత ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో గురువారం జరిగాయి. హమాలీ కార్మికులు ఎదుర్కొంటున్న కూలీ రేట్ల పెంపుదల,తాడు మామూలు,సంక్షేమ బోర్డు తదితర సమస్యలను చర్చించి వాటి సాధనకై పోరాడాలని తీర్మానించారు.అనంతరం నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షులుగా ఎరవెల్లి




ముత్యంరావు, ప్రధాన కార్యదర్శిగా గాదం గంగయ్య, ఉపాధ్యక్షులుగా బొమ్మన వేణి అంజయ్య, సంకరి శంకరయ్య, కొండ నంబయ్య, క్యాదాశి నరసయ్య, రాజలింగం,జిల్లా కార్యదర్శులుగా సిపెల్లి రవీందర్, సత్తయ్య, గట్టయ్య, సుధాకర్, స్వామి,బుర్ర రమేష్, రాజయ్య తో పాటు మొత్తం 73 మందితో నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ,హమాలీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాబోయే రోజుల్లో రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని, నవంబర్ 15,16 రెండు రోజులు పెద్దపల్లిలో మొదటిసారి జరుగుతున్న సిఐటియు జిల్లా మహాసభలను హమాలి కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు ముత్యంరావు విజ్ఞప్తి చేశారు.

# ధాన్యం నీటిపాలు దిక్కుతోచని స్థితిలో రైతన్న

- అన్నదాతలకు ఊహించని నష్టం.

పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 30 ( తెలంగాణ పత్రిక )

అకాల వర్షాలు రైతన్నలను నట్టేట ముంచాయి. వందలాది ఎకరాల్లో పంటలు నీటమునిగాయి. కల్లాలు, కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడిసి ముద్దయింది. అకాల వర్షం అన్నదాతను నిలువునా ముంచేసింది. వర్షాలు పంటలపై తీవ్ర ప్రభావం చూపాయి. పంట వేసిన దగ్గర నుంచి పంట చేతికి వచ్చేవరకు, చిన్నపాటి యుద్ధాన్ని చేసే రైతన్న.. తీరా పంట చేతికి వచ్చాక దళారుల దగ్గర పోరాడలేక ఓడిపోతున్నాడు. తాజాగా అకాల వర్షాలు రైతన్నను నిండా ముంచేస్తున్నాయి. చేతికందొచ్చిన పంట కళ్లెదుటే మట్టిపాలు కావడంతో గుండెలు బాదుకుం టున్నారు అన్నదాతలు. ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దవడంతో భోరుమంటున్నారు.చివరిదశకు చేరిన పంట తీవ్రంగా దెబ్బతింది. రైతులను అకాల వర్షాలు ఆగమాగం చేస్తున్నాయి. ఆరుగాలం కష్టపడి పండించిన పంట వర్షార్పణం కావడంతో కన్నీటి పర్యంతమవుతున్నారు. దీంతో ముఖ్యంగా వరిరైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. వర్షం ప్రభావం తో కురుస్తున్న వర్షాలకు ధాన్యం తడిసిముద్దవు తున్నది. వర్షాలు రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. పత్తి రైతులు పక్షం రోజుల



క్రితం పెట్టుకున్న ఆశలు కూడా ఆవిరైపోయాయి .దంచికొడుతున్న వానలు అన్నదాతలను నట్టేట ముంచాయి. నోటి కాడి బుక్క నీటిపాలడంతో రైతన్నలు దిగులుతో తలలు పట్టుకుంటున్నారు. కళ్ళాల్లో ఆరబోసిన ధాన్యం వరదల్లో కొట్టుకు పోతుంటే, రైతన్న గుండె చెరువు అవుతుందికరువు మేఘాలు వెక్కిరిస్తున్నా కష్టాలకు ఎదురీది పంటలు సాగు చేసిన రైతులు ఇప్పుడు తల్లడిల్లిపోతున్నారు. పగబట్టిన ప్రకృతి రైతులు కుమిలి పోయేలా చేస్తోంది. చేతికి వచ్చిన పంట అమ్ముకునే సమయం లో అకాల వర్షాలు ఒక శాపంలా అన్నదాతలను నట్టేట ముంచాయి. వడగండ్ల వానలు రైతులకు ఊహించని విధంగా నష్టాన్ని కలిగిస్తున్నాయి. వడగండ్ల వానల ప్రభావంతో వరి పంటకు ఊహించని విధంగా నష్టం వాటిల్లింది. ఇప్పటికే కోతలు పూర్తయి అమ్మకం కోసం రైతులు



ఎదురుచూస్తున్నారు. చాలా ప్రాంతాల్లో కల్లాల్లో దాన్యం ఆరబోసుకొని అమ్ముకోవడానికి ఎదురు చూస్తున్నారు. మరి కొంతమంది రైతులు రోడ్లపై దాన్యం ఆరబోసుకుని అమ్ముకోవడానికి కళ్ళలో వత్తులు వేసుకుని ఎదురు చూస్తున్నారు. వడగండ్ల వానల నుండి పంటను కాపాడుకోవడం కోసం పడరాని పాట్లు పడుతున్నారు తడిసిన పంటను చూసి కన్నీళ్లు పెడుతున్న రైతు కొమురయ్య పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం లోని కొమిర గ్రామానికి చెందిన బొంగోని కొమురయ్య చెందిన 3 ఎకరాలు పంట చేతికి వస్తుందని భావిస్తున్న తరుణంలో కురిసిన వర్షం భారీగా పంట నష్టం జరిగింది. పంట నీటి పాలైంది.తమను నట్టేట ముంచిందని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తేలిన పంటను చూసి అన్నదాత బోరున విలపిస్తున్నారు. ప్రభుత్వం తమకు పరిహారం చెల్లిస్తే తప్ప తేరుకోలేమని వాపోతున్నారు.

# మంగలి చంద్రమౌళి కుటుంబానికి 2 లక్షల 75 వేల ఎల్ఓసి అందజేత



గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 30

నిరుపేదలకు ఆపత్కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని గంభీరావుపేట కాంగ్రెస్ మండల అధ్యక్షులు హమీద్ అన్నారు మండలంలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మంగలి చంద్రమౌళి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు మెరుగైన వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి అందించాలని హమీద్ ను కుటుంబ సభ్యులు సంప్రదించగా తాను నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించి 2,75, 000 ఎల్ వో సి మంజూరు చేశారు గురువారం రోజున వారి కుటుంబ సభ్యులకు ఎల్ఓసి పత్రాలు అందజేశారు ఎల్ ఓ సి అందుకున్న కుటుంబ సభ్యులు మాకు ఎల్ఓసి అందించి మా కుటుంబాన్ని ఆదుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి మండల అధ్యక్షులు హమీద్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు.

# మానవత్వం చాటుకున్న ఎస్సై రాజ్‌కుమార్



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం అక్టోబర్ 30

తెలంగాణ పత్రిక ప్రతినిధి మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రం పరిధిలోని కిష్టాపురం గ్రామానికి చెందిన, బూర్క ప్రశాంత్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా, ఆ కుటుంబానికి అండగా నిలిచిన పోలీస్ అధికారి ఎస్ఐ రాజ్‌కుమార్. తన వంతుగా నాలుగువేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. మరోసారి మానవత్వానికి ప్రతిరూపంగా నిలిచారు. ప్రజల కోసం, బాధలో ఉన్న వారికోసం ఎల్లప్పుడూ ముందుండే ఎస్సై రాజ్ కుమార్, మానవత్వమే మతం. సేవే ధర్మం" అని చెప్పినట్టు చాటి చెప్పిన ఎస్ఐ రాజ్‌కుమార్‌కు, ఆ కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# నేలకొరిగిన వరి పంటను లేపి కట్టలు కట్టుకోవాలి



మునగాల - ప్రతినిధి, అక్టోబర్ 30, తెలంగాణ పత్రిక

ఇటీవలి కురిసిన అకాల వర్షం కారణంగా మునగాల మండలంలో జరిగిన పంట నష్ట ప్రాథమిక అంచనాను మండల వ్యవసాయ అధికారులు గురువారం నిర్వహించారు. వరి పంట 4620 ఎకరాలలో, ప్రత్తి పంట 1110 ఎకరాలలో నష్టపోయినట్టుగా ప్రాథమిక అంచనా జిల్లా వ్యవసాయ శాఖకు పంపించడం జరిగింది. వ్యవసాయ శాఖ సిబ్బంది అన్ని గ్రామాలలో పర్యటించి పంటలను పరిశీలించడం జరిగింది. ప్రాథమిక అంచనాకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే రైతు వారిగా తుది జాబితా తయారు చేసి, ప్రభుత్వానికి నివేదిక పంపిస్తాము. ఈలోగా రైతులు కొన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు. వరి పొలంలో ఎక్కువగా నిలువు ఉన్న నీటిని కాలువలు చేసి బయటకు తీసేయాలి. వరి పంట గింజ గట్టిపడే దశ నుంచి కోత దశలో ఉండటం వల్ల బాగా పెరిగిపోయి కింద పడిపోయాయి, వరి పైరు నేలకొరిగితే ధాన్యం మొలకెత్తకుండా పంటను పైకి లేపి జడలు కట్టి నిటారుగా నిలబెట్టాలి. ధాన్యం మొలకెత్తకుండా 50 గ్రాముల ఉప్పును లీటర్ నీటికి కలిపి కంకులు, గింజలు బాగా తడిచేలాగా పిచికారి చేయాలి. ప్రతి పంట ఉన్న నల్ల రేగడి నేలల్లో తేమ ఎక్కువ రోజులు ఉండే అవకాశం ఉంది కాబట్టి రసం పీల్చే పురుగులు ఎక్కువ అయ్యే అవకాశం ఉంది, ఆకులపై మచ్చలు వచ్చే అవకాశం ఉంది కాబట్టి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా తెలిపారు. ఆయా క్లస్టర్ పరిధిలో గ్రామాల్లో ఆయా విస్తరణ అధికారులు పర్యటించి నష్టపోయిన వరి, ప్రతి పొలాలను పరిశీలించారు. కలకోవ గ్రామంలో వరి, పత్తి పంటలను మండల వ్యవసాయ అధికారితో పాటు, మండల అభివృద్ధి అధికారి రమేష్ దీన దయాల్, ఎంపీఓ నరేష్, ఏఈఓ రమ్య తేజ, మహిత, నాగు, భవాని, రైతులు పాల్గొన్నారు.

## తోటి కార్మికుని కుటుంబానికి పదివేల ఆర్థిక సహాయం.

**- హమాలి సంఘం అధ్యక్షులు విద్యాసాగర్..**



వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 30( తెలంగాణ పత్రిక)

వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో ఎస్సీ కాలనికి చెందిన హమాలీ కార్మికుడైన చంద్రగిరి సంజీవ్ తండ్రి ఇటీవల మృతి చెందిన వారి కుటుంబానికి హమాలి సంఘం తరపున 10,000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాంబవంతుని బిడ్డలు హమాలి సంఘం అధ్యక్షుడు బోయిని విద్యాసాగర్,ఉపాధ్యక్షుడు కృష్ణంరాజు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, గురువయ్య, చంద్రమోహన్, సతీష్, సురేష్,శేఖర్, పోచయ్య సమ్మయ్య,వినయ్, రజిని, సూర్యం మహేందర్, హేమంత్, హమాలి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు నివారణ టీకాలు వేయించండి



బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక- అక్టోబర్ 30:-

ఇచ్చోడ మండలంలోని ధరంపురిఅలాగే ధరంపురిగూడ గ్రామంలో గల గేదెలు మరియు గోజాతి పశువులలో గాలికుంటు నివారణ టికాలు వేయడం తో పాటు మరియు పశువులకు ఆధార్ చెవిపోగులను కూడా వేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది రమేష్, శేఖర్, శ్రీనివాస్, గంగయ్యతో పాటు పాడి రైతులు కూడా పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి వెండి నామాల అందజేత



కొడిమ్యాల, అక్టోబర్ 29 ( తెలంగాణ పత్రిక):

కొడిమ్యాల మండల కేంద్రంలో ఉన్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి కోడిమ్యాల వాస్తవ్యులు చెన్న రాజ మల్లయ్య, లలితాబాయి దంపతులు తమ కుటుంబ సమేతంగా స్వామివారికి వెండి నామాలు సమర్పించారు. స్వామి వారి పై భక్తి, విశ్వాసంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వెండి నామాల ను ఆలయ అర్చకులకు అందజేయగా, వారు తీర్థప్రసాదాలు ఇచ్చి కుటుంబ సభ్యులను స్వామివారి ఆశీస్సులతో ఆశీర్వదించారు. ఆలయ నిర్మాణం, అభివృద్ధికి సహకరిస్తున్న భక్తులందరికీ నిర్మాణ కమిటీ తరపున, గ్రామస్థుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అన్నదాతకు అరి(వరి)గోస

**- మెంథో తుపాను వల్ల తడిసిన ముద్దైన ధాన్యం**

**- ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే**

గంగాధర అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక) :



మెంథో తుపాను కారణంగా కొనుగోలు కేంద్రాలలో పోసిన ధాన్యం తడిసి ముద్దయింది. ఆరుగాలం కష్టపడి పండించిన పంట ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పోయగా మెంథో తుపాను వల్ల ధాన్యం తడిచి పోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. గంగాధర మండలంలోని గట్టుబుత్కూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొలుగోలు కేంద్రాన్ని బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ గురువారం సందర్శించారు. మూడు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని , పరిశీలించారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ, "తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి, రైతులకు మద్దతు ధరను ఇవ్వాలి. అలా కాకపోతే, రైతుల సంక్షేమం దృష్ట్యా బీఆర్ఎస్ పార్టీ తరఫున ధర్నా, రాస్తారోకో లాంటి ఆందోళనలకు మేము సిద్ధంగా ఉన్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, మండల అధ్యక్షులు, సర్పంచులు, రైతులు పాల్గొన్నారు.

# అకాల వర్షం - తీవ్ర పంట నష్టం బోరున విలపిస్తున్న రైతన్నలు

**- పంట నష్ట పరిహారం చెల్లించాలని రైతుల వేడుకోలు**

ఆత్మకూర్: అక్టోబర్ 30, (తెలంగాణ పత్రిక):

మోంథ తుఫాన్ ప్రభావం వలన ఆత్మకూర్ మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో ఈదురు గాలుల తో కూడిన వర్షాల వల్ల తీవ్రమైన పంట నష్టాన్ని కలిగించాయి. వరి పంటలు తీవ్రస్థాయిలో దెబ్బ తిన్నాయి. రైతులు తమ పొలాల్లో చేతికొచ్చిన పంటలు నేలరాలడం, ధాన్యం తడిసిపోవడం వంటి కారణాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంట ఇలా అకాల వర్షం వల్ల నష్టం వాటిల్లినందున తెలంగాణ ప్రభుత్వం నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని వాపోతున్నారు. ఈదురుగాలులతో కూడిన అకాల వర్షం, కోత కోసిన తర్వాత వర్షపు



నీటికి ధాన్యం తడిసిపోవడం వంటివి నష్టానికి ప్రధాన కారణాలు. అప్పులు చేసి పండించిన పంటలు చేతికొచ్చే సమయంలో ఇలా జరగడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కష్టానికి తగిన ప్రతిఫలం దక్కక, పెట్టుబడి నష్టపోవడం వారిని కలచివేస్తోంది. భారీ వర్షాల కారణంగా ఈదురు గాలులతో కోతకు వచ్చిన వరిపైరు నేలకొరిగింది. దీంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. పది రోజుల్లో చేతికి వచ్చే పంట నేలకొరవడంతో రైతులు బోరున విలపిస్తున్నారు. నేలకొరిగిన పంటను కోతల సమయంలో హార్వెస్టర్ కు ఎక్కువ సమయం పడుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇటు దిగుబడి తగ్గి ఉన్న పంటను వర్ష ప్రభావం నుంచి కాపాడుకోవడానికి రైతులు నానా కష్టాలు పడుతున్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతున్నారు. కొన్ని గ్రామాల్లో ఇదివరకే కురిసిన వర్షాలకు పత్తి పంట పూర్తిగా దెబ్బతినగా ఈ తుఫాను తాకిడితో పూర్తిస్థాయిలో వరి నేలమట్టం కావడం చేత రైతులు దిక్కు తోచని స్థితిలో పడిపోయారు. అధికారులు వెంటనే స్పందించాలని అఖిలపక్ష నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.

# ఇందిరమ్మ ఇళ్లకు ప్రొసీడింగ్ లు అందజేత

**- నిరుపేదలకు అండగా కాంగ్రెస్ పార్టీ...**

**- ఆమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి...**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) అక్టోబర్ 30.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల గృహ స్వప్నాన్ని సాకారం చేయాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో మరియు శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో కడ్తాల్ మండల కేంద్రంలో అర్హులైన లబ్ధిదారులకు కాంగ్రెస్ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ సందర్భం గా ఆమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే



పరమావధని, ప్రతి పేద కుటుంబానికి ఇల్లు కలగాల నే ఆత్మీయతతో తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు గృహ నిర్మాణానికి కావాల్సిన ఆర్థిక సహాయం అందించడం ద్వారా సామాజిక సమానత్వం దిశగా ప్రభుత్వం ముందడు గు వేసిందని పేర్కొన్నారు. అలాగే, పేద కుటుంబాల కు గృహం కేవలం ఇల్లు కాదు, అది వారి గౌరవ ప్రదమైన జీవితానికిపునాది అని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రతి పేద కుటుంబం జీవితంలో వెలుగు నింపుతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు స్పందిస్తూ ఇది కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలకు నిలువెత్తు నిదర్శనమని అన్నారు. ప్రజలతో ఉన్న బంధం వల్లే కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల మనసుల్లో నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లక్ష్మయ్య, జహంగిర్ ఆలి, జంగిర్ బాబా, బిక్షపతి, యాదయ్య, బుచ్చయ్య, మల్లయ్య, శ్రీను, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు ఇమ్రాన్ బాబా, నాయకులు పారేష్, నరసింహ, రమేష్, సత్యం, శ్రీశైలం, నరేష్, వెంకటేష్, పాండు మరియు తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ నాయకుడి కూతురి వివాహానికి మెమోటోను పంపించిన కేటీఆర్

**-నాఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావుచే అందజేత**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 30

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బంద రమేష్ కూతురు బంద అర్చన అజయ్ కుమార్ యొక్క వివాహానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు తాను రాలేక పోతున్నానని మెమోటోను పంపించగా నాస్కాబ్ చైర్మన్ కొండూరు, రవీందర్ రావు



వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి ముస్తఫానగర్ గ్రామ శాఖ అధ్యక్షులు ఐలేని నర్సింగరావు తో కలిసి మెమోటోను అందించారు ఈ కార్యక్రమంలో ముస్తాపనగర్ గ్రామ ,శాఖ అధ్యక్షుడు, ఐలేని నర్సింగరావు మాజీ ,ఉపసర్పంచ్ శివరాత్రి నర్సింలు ,మహిళా నాయకురాలు బండి శ్రీమతి పాపగారి పద్మ గంభీరావుపేట, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఎగదండి స్వామి నర్మల గ్రామ మాజీ సర్పంచ్ ఎడబోయిన రాజు నాయకులు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్ర యూట్యూబ్ ఛానల్ లో అసత్య ప్రచారాలు. బోధన్ సబ్ కలెక్టర్కు వినతి పత్రం ఇచ్చిన గౌడ సంఘ సభ్యులు

తెలంగాణ పత్రిక బోధన్ అక్టోబర్. 30.

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని బోధన్ గౌడ్ సంఘం అధ్యక్షుడు పి.గంగాధర్ టి.సి.ఎస్.1 అధ్యక్షుని పై బోధన్ ల ఎక్సైజ్ శాఖ ఉన్నందున ప్రభుత్వ గిడ్డంగుల శాఖ గోదాంలో కల్లు డిపో నిర్భయంగా నడుపుతున్న వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ అధికారులు ముఖ్యం గా ఎక్సైజ్ శాఖ వారు పట్టించుకోకపోవడం పి గంగాధర్ అనే వ్యక్తి అసత్య ప్రచారాల తో ఫిర్యాదు చేయడం ఇతను పై శాఖ పరిరమైన చర్యలు తీసుకోవాలని అలాగే చంద్ర యూట్యూబ్ ఛానల్ లో



అసత్య ప్రచారాలు చేయించడం. ఒకటవ మరియు రెండవ సొసైటీల మధ్య గొడవలు. మూలంగా లా అండ్ ఆర్డర్ కు టిసిఎస్ ఒకటవ నంబర్ కల్లు డిపో మయించాలని అదేవిధంగా గంగాధర్ గౌడ్ అనే వ్యక్తి బైరపురమని సాయి గౌడ్ అనే నన్ను చంపుతానని బెదిరించడం నువ్వేం చేస్తావో చెయ్యి అంటూ నన్ను బెదిరిస్తున్నాడు నా ఆస్తి నష్టం జరిగిన నాకు ప్రాణహాని ఉందని నాకు ఏం జరిగినా గంగాధర్ గౌడ్ మరియు వారి కుమారుల నుంచి నాకు చంపుతానని బెదిరించడం జరుగుతుంది నాకు ఏం జరిగినా వాళ్లే కారకులు ఇట్టి విషయంపై ప్రభుత్వ అధికారులు ఆయనపై తప్పనిసరిగా చర్య తీసుకోవాలని బైరపురం సాయి గౌడ్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

**- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి జిల్లా అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక):

పెబ్బేరు మండల కేంద్రంలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పనులు శరవేగంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ పెబ్బేరు మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నూతనంగా నిర్మిస్తున్న ముప్పై పడకల ఆసుపత్రి స్థలంతో పాటు నిర్మాణ మ్యాప్‌ను పరిశీలించి ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనులు వేగంగా చేపట్టాలని ఆదేశించారు. నూతన భవన నిర్మాణ పనులు చేపడుతున్న నేపథ్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పక్కన ఉన్న భవనాల్లోకి తరలించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని




ఆదేశించారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించి వేగంగా భవన నిర్మాణం పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశిం చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ వైద్యాధికారులతో మాట్లాడుతూ రోగులకు మెరుగైన సేవలు అందించాలని



సూచించారు. డెంగ్యూ పరీక్షలు కొనసాగించాలని కలెక్టర్ సూచిం చారు. అదేవిధంగా, టీబీ స్క్రీనింగ్, డయాబెటిస్ స్క్రీనింగ్ వివరాలను హెల్త్ యాప్‌లో అప్డేట్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో, ఇతర వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా శిరీష సత్తూర్ ప్రచారం

**కూకట్‌పల్లి అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక)**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా విజయం సాధించడం ఖాయమని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శిరీష సత్తూర్ అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.జగదీశ్వర్ గౌడ్, మంత్రులు జూపల్లి కృష్ణారావు, వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తో కలిసి శిరీష సత్తుర్ గురువారం నియోజకవర్గంలోని



వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఎర్రగడ్డ, మోతీనగర్, షేక్ పేట్ తదితర ప్రాంతాల్లో రాష్ట్ర మంత్రులతో కలిసి శిరీష సత్తూర్ కరపత్రాల ద్వారా విస్తృతంగా ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యావంతులైన నవీన్ యాదవ్‌ను గెలిపిస్తేనే ప్రజలకు చాలా మేలు జరుగుతుందన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలు ఎంతగానో ఉపయోగపడతాయని, ప్రతిఒక్కరూ నవీన్ యాదవ్ గెలుపు కోసం కృషి చేయాలని ఆమె కోరారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ బాధితులకు క్రెడాయి వరంగల్ వారు అన్నదానం, తాగునీరు పంపిణీ

**తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 30**

మొంథా తుఫాన్ కారణంగా నిరాశ్రయులైన ప్రజలకు సాయంగా క్రెడాయి వరంగల్ వారు తమ సిఎస్ఆర్ (CSR) నిధుల ద్వారా సుమారు 1,500 మందికి అన్నదానం మరియు వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. 100ft రోడ్ (శ్యామల గార్డెన్స్) మరియు పోతన నగర్ ప్రాంతాల్లో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. తుఫాన్ ప్రభావంతో కష్టాల్లో ఉన్న బాధితులకు ఈ సహాయం అందించడం ద్వారా క్రెడాయి వరంగల్ సభ్యులు తమ సామాజిక బాధ్యతగా అండగా నిలిచామని పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో ప్రెసిడెంట్ – నాయిని అమరేందర్ రెడ్డి జనరల్ సెక్రటరీ – శాఖమూరి అమర్,ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు – చైర్మన్ – తిరుపతి రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షుడు – సిహెచ్ సత్యనారాయణ రెడ్డి , ఉపాధ్యక్షుడు – ఎల్.



రజనీకాంత్ రెడ్డి, సంయుక్త కార్యదర్శులు – కొండా రెడ్డి, నాగరాజు, వెంకట మల్లా రెడ్డిబీ కోశాధికారి – వరుణ్ అగర్వాల్‌బీ ఆర్గనైజింగ్ సెక్రటరీ– ఎం రాజ్‌కుమార్, EC సభ్యులు – మనోహర్, బాబు రావు – క్రెడాయ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత దంత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**–లలిత దంత వైద్యశాల డాక్టర్ ఏ శ్రీకాంత్ రాజు**

**హుజురాబాద్ అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక)**

జమ్మికుంట పట్టణంలోని కొండూరి కాంప్లెక్స్ లో గల శ్రీ లలితా దంత వైద్యశాలలో ఈ నెల 31 శనివారం రోజున ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి డాక్టర్ ఏ శ్రీకాంత్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. లలితా దంత వైద్యశాల స్థాపించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శనివారం రోజున ఉచిత దళిత వైద్యశాల ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని పట్టణ మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. తమ మాతృమూర్తి లలిత దేవి పేరుమీద స్థాపించిన ఈ



ఆసుపత్రి ప్రజల ఆశీర్వాదంతో 25 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి అయిన సందర్భంగా శనివారం రోజున ఉచిత కన్సల్టెన్సీ తో పాటు ఉచిత వైద్యం అందించి మందులు కూడా అందిస్తామని డాక్టర్ శ్రీకాంత్ రాజు తెలిపారు. అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని వినియోగించుకోవాలని తెలిపారు. కొండూరు కాంప్లెక్స్ సంతోషిమాత గుడికి ఎదురుగా ఆసుపత్రి లో ఉచిత దంత వైద్య సేవ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

## సోమాజిగూడ లో కేటీఆర్ పర్యటన కోసం రూట్ మ్యాప్ ను పరిశీలిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 30 తెలంగాణపత్రిక**

సోమాజిగూడ డివిజన్ లో నవంబర్ 4వ తేదీన జరిగే కేటీర్ పర్యటన సందర్భంగా రూట్ మ్యాప్



ను పరిశీలిస్తున్న సబితమ్మ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఎం ఎల్ సి నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైలట్



రోహిత్ రెడ్డి సోమాజిగూడ డివిజన్ పార్టీ అధ్యక్షుడు అప్పుఖాన్ మాజీ కార్పొరేటర్ మహేష్ యాదవ్, మధు యాదవ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# అన్నదాతను అతలాకుతలం చేసిన మొంథా తుఫాన్



**–పంట పొలాలలో క్షేత్రస్థాయిలో సర్వేలు చేపట్టాలని రైతుల ఆవేదన..**

**వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 30( తెలంగాణ పత్రిక).**

వీణవంక మండల వ్యాప్తంగా గత రెండు రోజులుగా కురుస్తున్న మొంథా తుఫాన్ దాటికి భారీ వర్షాలకు పంట పొలాలు నీటితో మునిగి పోవడంతో అన్నదాతలు అతలాకూతులమయ్యారు. చేతికొచ్చిన వరి పొలాలు భారీ వరద ప్రవాహానికి పైరు పూర్తిగా నేలకు ఒరిగింది. గురువారం ఉదయం



నుండి సాయంత్రం వరకు పైనుండి వస్తున్న వరద ప్రవాహం పెరిగిపోయి, చెక్ డ్యాములు, మానేరు తీరాలు , లోతట్టు ప్రాంతాలు, చెరువులు కుంటలు నిండుకుండ లాగా కళకళలాడాయి. మండల వ్యాప్తంగా వ్యవసాధికారులు పారదర్శకంగా సర్వే చేయాలని, రైతు సోదరులు కోరుతున్నారు. తుఫాను తాకడికి నష్టపోయిన వీణవంక గ్రామానికి చెందిన రైతు కొమ్ము కొమురయ్య మాట్లాడుతూ.. రెండు



ఎకరాలు పూర్తిగా చేతికి వచ్చిన వరి ధాన్యం పూర్తిగా నేలకొరిగిందని, పంట పొలాలలో వర్షం నీరు నిలవడంతోపైరు పూర్తిగా వరి పైరు పూర్తిగా నేలకొరిగిందని, వ్యవసాయ అధికారులు సర్వే చేయడం జరిగిందని, అన్నదాతలను ఆదుకునే విధంగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేయాలని కోరుతున్నారు. అలాగే పత్తి రైతులు పూర్తిగా నష్టపోవడం జరిగిందని, పత్తి రేటును పెంచి రైతుల ఆదుకోవాలని అన్నదాతలు ప్రభుత్వన్ని వేడుకుంటున్నారు.

# త్యాగమూర్తులను స్మరించుకుందాం పోలీస్ అమరవీరులకు నివాళులర్పిద్దాం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 30 తెలంగాణ పత్రిక**

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాలలో భాగంగా గురువారం ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ వారు, విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరుల ఆశయాలను, మనము చట్టాలను గౌరవించుట ద్వారా రోడ్డు నియమాలను పాటించుట ద్వారా వారి ఆశయాలను గౌరవించవచ్చు వాటిని నెరవేర్చవచ్చని తెలియపరుస్తూ ఉప్పల్ రింగ్ రోడ్ లో బైకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. పోలీస్ అమరవీరులకు నివాళులు అర్పించడం జరిగింది.




## మహమ్మద్ నగర్ డివిజన్ మీనాక్షి నగర్ లో ప్రచారం చేస్తున్న ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 30 తెలంగాణ పత్రిక**

జూబ్లీహిల్స్ నియోజకవర్గం రెహమత్ నగర్ డివిజన్లోని మేనాక్షి నగర్ లో ఇంటింటి ప్రచారంలో భాగంగా కాలనీ వాసులతో కలిసి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను గురించి వారికి తెలియజేస్తూ జరగబోయే ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి వారి యొక్క పూర్తి మద్దతు ఇవ్వాలని కోరగా వారు దానికి సానుకూలంగా స్పందించి పూర్తి స్థాయి మద్దతు ఇస్తాను అని తెలియజేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ ఉధృతికి నేలమట్టమైన ఇల్లు

**–ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్**



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– అక్టోబర్ 30. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):–**

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రం పరిధిలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన, ఐలబోయిన శ్రీను ఇల్లు మొంథా తుఫాను ఉధృతికి నేలమట్టం అయింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ ఇంచార్జ్ బిట్ల శ్రీనివాస్ సంఘటన స్థలాన్ని పరిశీలించి, కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపి, తక్షణ సహాయంగా మూడు వేల రూపాయలు నగదుగా ఆర్థిక సహాయాన్ని అందించిన బిట్ల శ్రీనివాస్. తుఫాను బీభత్సంతో నిరాశలైన కుటుంబం పరిస్థితి గురించి, రాష్ట్ర మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క కు తెలియజేస్తామని, తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకం ఇందిరమ్మ ఇల్లు రెండవ విడతలో వీరికి మంజూరు చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీదని హామీ ఇచ్చి, మనోధైర్యాన్ని కల్పించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గట్టి సాంబయ్య, గట్టి సుధాకర్, రమ, దేవేంద్ర దొర పటేల్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ జేఏసీ కమిటీలతోనే ఉద్యమ పోరాటం

**–మండల ఉపాధ్యక్షులు సాపేవార్ కిష్టయ్య**



**ముధోల్:30అక్టోబర్(తెలంగాణ పత్రిక)**

బిసి జేఏసీ కమిటీలతోనే 42 శాతం ఉద్యమ పోరాటం సాధ్యమవుతుందని మండల బీసీ జేఏసీ ఉపాధ్యక్షులు సాపేవార్ కిష్టయ్య అన్నారు. గురువారం మండలంలోని కారేగాం,వెంకటాపూర్, రాంటెక్ గ్రామాల బీసీ జేఏసీ కార్యవర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులుగా బుద్దల్ వార్ శ్రీనివాస్ ,మాచర్ల సాయిలు, భుజంగరావు, ఉపాధ్యక్షులుగా పోలస దేవేందర్,కమ్మరి శ్రీకాంత్, రాజు,రాములు, బాబా రావు, భూమన్న లతో పాటు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన బీసీ జెఎసి కమిటీ సభ్యులను ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. బీసీల ఐక్యత, హక్కుల కోసం కృషి చేస్తామని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఆనారోగ్యాపాలై వ్యక్తి మృతి

ఆత్మకూరు : అక్టోబర్ 30, (తెలంగాణ పత్రిక):



ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడి అనారోగ్యానికి గురైన తనుగుల ప్రభాకర్ మృతి చెందినట్టు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన తనుగుల ప్రభాకర్ ఇటీవలే జరిగిన రోడ్డు ప్రమాదంలో అనారోగ్యానికి గురై గురువారం మృతి చెందడం జరిగిందని వారి కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా కుటుంబ సభ్యులు వివరణ కోరగా ఇటీవలే జాతీయ రహదారి (163) పై ఇండియన్ ఓవెర్సెస్ బ్యాంకు ఎదుట గుర్తు తెలియని కారు ఢీకొట్టడంతో అప్పటి నుండి తనుగుల ప్రభాకర్ అనారోగ్యనికి గురై మృతి చెందడం పట్ల వారి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేసారు. ఈ ఘటనతో తణుగుల ప్రభాకర్ కుటుంబానికి రాజకీయ పక్షాలు సహాయం చేస్తూ, ప్రభుత్వ అధికారులు న్యాయం చేయాలనీ స్థానికులు కోరుతున్నారు.

## జూబ్లీహిల్స్ ఎలక్షన్ ప్రచారంలో దూసుకుపోతున్న ఉప్పల్ నాయకులను ప్రశంసించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 30 తెలంగాణ పత్రిక

జూబ్లీహిల్స్ ఎలక్షన్ ప్రచారంలో తనదైన శైలిలో వినూత్న ప్రచారంతో దూసుకుపోతున్న ఉప్పల్ బూత్ ఇన్చార్జీలు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎదుల కొండల్ రెడ్డి,మాస శేఖర్,కోకొండ జగన్ ,చేర్యాల శ్రీనివాస్,నీ మాజీ మంత్రివర్యులు సబితా ఇంద్రా రెడ్డి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో మాట్లాడుతూ ఉప్పల్ నాయకులు బాగా కష్టపడి పని చేస్తున్నారని వారిని ప్రశంసించడం జరిగింది. అనంతరం మాజీ మంత్రివర్యులు మాట్లాడుతూ పార్టీకి అంకితభావంతో పనిచేసిన ప్రతి ఒక్కరికి పార్టీలోతగిన గుర్తింపు లభిస్తుందని మునుముందు మంచి అవకాశాలు వస్తాయని అంకితభావంతో ప్రతి ఒక్కరూ పనిచేసే పార్టీ విజయానికి కృషి చేయాలని అన్నారు కార్యక్రమంలో శ్యామ్ బంటి సాయి మొదలగురు పాల్గొన్నారు.

## శ్రీ మయూరి డెవలపర్స్ ఆధ్వర్యంలో మెగా బంపర్ డ్రా

-లక్కీ డ్రా రుసుము రూ,1100 లు డిటిపిసి లేఔట్ 220 గజాలు ప్లాట్

-నిర్వాహకులు, మంద వెంకటేశ్వర్లు, భవాని ప్రసాద్

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక )




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ మండల కేంద్రంలోని, నాయకులగూడెం, శ్రీ ఫార్మసీ కాలేజ్ పక్కన డిటిపిసి లేఔట్ మరియు కార్పొరేషన్ పరిధిలో, శ్రీ మయూరి డెవలపర్స్ వారి ఆధ్వర్యంలో, మెగా బంపర్ లక్కీ డ్రా నిర్వహిస్తున్నారు, యొక్క డ్రాలో 1600 మంది సభ్యులు, ఉంటారు ఈ యొక్క సదవకాశాన్ని కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఎవరైతే ఈ డ్రాలో పాల్గొంటారు, ఈ అదృష్టాన్ని ఎవరికి వరిస్తుందో, వారే అదృష్టవంతులు, డిటిపిసి లేఔట్ లో 220 గజాల స్థలము, ఇవ్వబోతున్నారు, ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నిర్వాహకులు కోరుతున్నారు, ప్లాట్ గెలుపొందిన వారు, రిజిస్ట్రేషన్ చార్జీలు వారే భరించుకోవాలని నిర్వాహకులు తెలియజేస్తున్నారు.

## వరి పొలాలు పరిశీలించిన కూటమి నాయకులు

అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక )

పొంగలి పాక పి శివరాంపురం గ్రామాల్లో తుఫాను పరంగా జరిగిన పంట నష్టాన్ని గురువారం సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ గణేషు, కింతలి పిఎసిఎస్ చైర్పర్సన్ ఉందూరు దేముడు, జనసేన నాయకులు పచ్చి కోర నాగు, కోన నల్లన్న, గుంది కన్నారావు తదితరులు వరి పొలాలు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దగా వరిచేలు పడిపోలేదనీ, అక్కడక్కడ చిన్నపాటి ఇబ్బంది తప్ప ముందు జాగ్రత్త చర్యలు వలన రైతులందరూ జాగ్రత్త పడ్డారన్నారు.ఉందూరు సుభద్రమ్మ, ఉందూరు లక్ష్మి పొలంలో ఉన్న వరి సుమారు ఒక హెక్టారు తుఫాన్ వలన గింజ నలుపు రోగికి మారటం, మానుపుడి కాయలు రావడం జరిగిందన్నారు. కొంతమేర వరి చేను పడిపోయింది అనేది గుర్తించడం జరిగిందన్నారు. దానికి మందులు కూడా సూచించడం జరిగిందనీ, అవకాశం మేరకు ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని రైతులు కోరారు. ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకోవడం వలన రైతులందరూ జాగ్రత్త పడ్డారు దీనికి కూటమి ప్రభుత్వానికి రైతులందరూ ధన్యవాదాలు తెలిపారు అన్నారు.

# వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

-ఎర్రబెల్లి సంపత్ రావు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు

హుజూరాబాద్ అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక)



రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలతో జిల్లాలో పంటలు నీట మునిగి అనేకమంది రైతులు తీవ్రంగా పోయారని, వారిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు కోరారు.వరి,పత్తి,మొక్కజొన్న పంటలకు పెట్టుబడులు పెట్టి పంట చేతికి వచ్చే సమయంలో ఇలాంటి వర్షాలు పడడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం సెంటర్లను ఓపెన్ చేసి చేతులు దులుపుకుందని సంపత్ రావు దుయ్యబట్టాడు. రైతులకు కావలసిన కనీస సదుపాయాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. గతంలో వరి ధాన్యం కొనుగోలు సమయంలో వర్షాలు పడి ధ్యానం మొత్తం తడిసి రైతులు త్రీవ్రంగ నష్టపోయారని, దాన్ని దృష్టిలో ఉంచుకొని ఈసారి కొనుగోలు సెంటర్లకు వరి ధాన్యం తెచ్చిన రైతులకు సరిపడా టార్పాలిన్ లు ఇవ్వవలసి వుండేదని, కానీ ఆ రకంగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించకపోవడం దురదృష్టకరమని అన్నారు. ముఖ్యమంత్రికి జూబ్లీహిల్స్ ఎన్నికలపైన ఉన్న శ్రద్ధ రైతుల పట్ల లేకపోవడం బాధాకరమని చురకంటించారు. రెండు రోజులుగా కురిసిన వర్షాలతో రాష్ట్రంలోని రైతులు నష్టపోయి తీవ్ర ఆందోళన చెందుతుంటే, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహారిస్తున్నదని, రైతు ప్రభుత్వం అంటే ఇదేనా అని సంపత్ రావు ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి వెంటనే పంట నష్టం పై వ్యవసాయ అధికారులతో సర్వే చేపించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. లేనట్లయితే రైతాంగానికి అండగా బిజెపి ఉద్యమిస్తుందని సంపత్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## వరంగల్ తాగునీటి సమస్యలపై స్పందించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 30 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



తెలంగాణ భవన్, హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం సందర్భంగా షేక్‌పేట్ డివిజన్ ఇన్‌ఛార్జి మంత్రి కొండా సురేఖ ప్రచారం నేపథ్యంలో, వరంగల్ నగరంలో తాగునీటి సరఫరా సమస్యలపై బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి తెలంగాణ భవన్‌లో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరంగల్ నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సదుపాయాల సమస్యలు, ముఖ్యంగా తాగునీటి సరఫరా లోపాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యానికి సంబంధించి మున్సిపల్ శాఖ, వాటర్ బోర్డ్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాబోయే ఉప ఎన్నికల నేపథ్యంలో ప్రజల సమస్యల పరిష్కారమే ప్రాధాన్యమని, రాజకీయ నేతలు విమర్శలు కాకుండా పరిష్కార మార్గాలపై దృష్టి పెట్టాలని రాకేష్ రెడ్డి సూచించారు. వరంగల్ నగరంలోని తాగునీటి సమస్యలు, ఎంజీఎం ఆసుపత్రిలో సౌకర్యాల లోపం, ప్రస్తుత మౌలిక సదుపాయాల పరిస్థితి గురించి కూడా ఆయన విపులంగా వివరించారు. ప్రజలకు తాగునీరు, ఆరోగ్య సేవలు, విద్య వంటి ప్రాథమిక హక్కులను సమకూర్చడం ప్రభుత్వం యొక్క ధర్మమని ఆయన అన్నారు. “ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేస్తే ప్రజలు స్వయంగా ఆశీర్వదిస్తారు. రాజకీయాలు విభజనకై కాక, పరిష్కారం కోసం వేదిక కావాలి” అని ఏనుగుల రాకేష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మీడియా ప్రతినిధులు భారీగా హాజరయ్యారు. ఇట్లు ఏనుగుల రాకేష్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు.

## నవంబర్ 1న చలో హైదరాబాద్ ను విజయవంతం చేయండి

-సుప్రీం చీఫ్ జస్టిస్ పై దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలి

-వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం

వేములవాడ, అక్టోబర్,30, తెలంగాణ పత్రిక.



భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయిపై దాడిని ఖండిస్తూ నవంబర్ 1న తలపెట్టిన చలో హైదరాబాదును ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు హైకోర్టు మాజీ జిపి, బార్ కౌన్సిల్ మెంబర్, మాదిగ లాయర్ ఫెడరేషన్ జాతీయ బృందం న్యాయవాదులు గురువారం వేములవాడ బార్ అసోసియేషన్ కు విచ్చేసి చలో హైదరాబాద్ ను విజయవంతం చేయాలని కోరడం జరిగిందని, వారి విజ్ఞప్తి మేరకు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు మాజీ జిపి బైరపాక జయకర్, మాదిగ లాయర్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు వి వి రత్నం, వేములవాడ న్యాయవాదులు పొత్తూరు అనిల్ కుమార్, గుండ రవి, నక్క దివాకర్, బొడ్డు గంగరాజు, బీమా మహేష్ బాబు, గుడిసె సుదర్శన్, పొత్తూరు మల్లేశం తదితరులున్నారు.

# రక్తదానం చేయండి..ప్రాణాన్ని కాపాడండి..








-బేగంపేట ఏసిపి పి.గోపాలకృష్ణమూర్తి

-బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ లో రక్తదానం శిబిరం

-రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఏసిపి గోపాలకృష్ణమూర్తి,ఇన్స్పెక్టర్ తిరుపతి రాజు

-పాల్గొన్న డిఐ ఇన్స్పెక్టర్,సబ్ ఇన్స్పెక్టర్లు..

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక అక్టోబర్ 30:

పోలీస్ అమరవీరుల వారోత్సవాలు పురస్కరించుకొని హైదరాబాద్ కమీషనర్ విసి సజ్జనార్ ఆదేశాల మేరకు ఉత్తర మండల డిసిపి సాధన రష్మీ పెరుమాళ్ ఉత్తర్వులతో బేగంపేట డివిజన్ ఏసిపి పి.గోపాలకృష్ణమూర్తి ఆధ్వర్యంలో బోయిన్ పల్లి ఇన్స్పెక్టర్లు ఎన్.తిరుపతి రాజు నేతృత్వంలో బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ లో రక్తదానం శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బేగంపేట డివిజన్ ఏసిపి పి.గోపాల కృష్ణమూర్తి హాజరయ్యారు.అనంతరం ప్రీమియర్ వాలంటరీ బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటైన బ్లడ్ డొనేషన్ శిబిరాన్ని ఏసిపి గోపాలకృష్ణమూర్తి,ఇన్స్పెక్టర్లు ఎన్.తిరుపతి రాజు కలిసి ప్రారంభించారు.అనంతరం బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఓల్డ్ బోయిన్ పల్లి, న్యూ బోయిన్ పల్లి యువత స్వచ్ఛందంగా 111 మందికి పైగా ఈ రక్తదాన కార్యాక్రమంలో పాల్గొని రక్తదానం చేశారు.ఈ సందర్భంగా ఏసిపి గోపాల కృష్ణమూర్తి మాట్లాడుతూరక్తదానం వల్ల ప్రాణాపాయ పరిస్థితుల్లో ఉన్నవారు,రోడ్ యాక్సిడెంట్ బాధితులు, తలసేమియా,క్యాన్సర్, హిమోఫిలియా వంటి వ్యాధిగ్రస్తులకుఎంతో ఉపయోగపడుతుంది.అరుదైన సమయంలో కేవలం ఒక యూనిట్ రక్తం లక్ష్యజీవితాన్ని కాపాడగలదు.ప్రతి ఏడాది వేలాది మంది రక్త కొరత వల్ల ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని,యువత పెద్ద సంఖ్యలో వచ్చి వాలంటీర్ గా రక్తదానం చేశారని బేగంపేట ఏసిపి గోపాల కృష్ణమూర్తి తెలియజేశారు.అనంతరం రక్తదానం చేసిన వారికి ప్రశంస పత్రం ఇచ్చి పోలీసులు అభినందించారు..ఈ కార్యక్రమంలో బోయిన్ పల్లి డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ఆనంద్ కుమార్,సబ్ ఇన్స్పెక్టర్లు వి.శివశంకర్, అవినాష్, నందిత , చందర్, పోలీస్ సిబ్బంది, ప్రీమియర్ వాలంటరీ బ్లడ్ సెంటర్ డాక్టర్ నాగరాజ్,డాక్టర్ మత్తూరు, టెక్నీషియన్లు ఆంజనేయులు, సునీల్, హేమలత,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు..

## శ్రీ లక్ష్మీనరసింహా స్వామి వారికి నిత్యాభిషేకములు

మఠంపల్లి, అక్టోబర్ 30(తెలంగాణ పత్రిక)

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి మహాక్షేత్రం నందు గురువారం శ్రీ స్వామి వారికి ప్రాతఃకాలమున నిత్యాభిషేకములు, నిత్య హోమములు జరిగినవి. కార్తీక మాస సందర్భంగా స్థానిక శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శ్రీ స్వామివారికి ప్రత్యేక అభిషేకములు విశేష అర్చనలు నిర్వహించబడినవి. తదుపరి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటి కృష్ణమాచార్యులు , పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి, ఆంజనేయ చార్యులు వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. దేవాలయం అన్నదానంలో 110 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగినది.



# రైతులను పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 30**

నిన్నటి రోజున అకాల వర్షంతో ధాన్యం తడిసినందున వాతావరణం కూడా రైతులకు అనుకూలంగా లేదని మ్యాచర్ కండిషన్ లేకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ను రాష్ట్ర ప్రభుత్వాన్ని బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి డిమాండ్ చేశారు మండలంలోని ఐకెపి వద్ల కొనుగోలు కేంద్రంను సందర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి మండల అధ్యక్షులు కోడె రమేష్ తో కలిసి పరిశీలించారు బాధిత రైతులను కలిసి వారితో మాట్లాడి పరిస్థితి అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది రోజుల క్రితం వడ్లు కొనుగోలు కేంద్రాలు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటికీ ఇప్పటివరకు నిన్నటి రోజున కురిసిన అకాల వర్షం కారణంగా వరి ధాన్యం కుప్పలు పూర్తిగా తడిసినందున వాతావరణం కూడా రైతులకు అనుకూలంగా లేదు కావున మ్యాచర్ కండిషన్ లేకుండా కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని రైతులకు నష్టం కాకుండా చూసే విధంగా కలెక్టర్



బాధ్యత తీసుకోవాలి రైస్ మిల్లర్లతో మాట్లాడి మ్యాచర్ తో పట్టించుకోకుండా రైతులందరికీ న్యాయం చేసే విధంగా తొందరగా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా రైతులకు క్వింటాలకు 500 బోనస్ ఇస్తామని చెప్పి ఇవ్వలేదని గుర్తు చేశారు రైతులకు పాలిథిన్ కవర్లు అందించాలని రైతులను విస్మరించకూడదని రైతుల పక్షాన కోరుతున్నామన్నారు అదేవిధంగా లారీల సమస్యను కూడా ఎవరైతే టెండర్ చేశారో వాళ్లు పంపితే గాని లారీలు వచ్చే పరిస్థితి లేదు దానివల్ల రైతులకు



ఇబ్బందులు కలుగుతాయని రైతులందరి కోసం రైస్ మిల్లర్ల మీద ఒత్తిడి తీసుకువచ్చి తొందరగా కొనుగోలు చేయాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ నాయకులు గంట అశోక్ నాగరాజు గౌడ్ మహేష్ యాదవ్ డాక్టర్ సత్యనారాయణ రవీందర్ సత్యనారాయణ సర్వోత్తమ్ శ్రీశైలం వాజిద్ హుస్సేన్ దేవేందర్ యాదవ్ నర్సింలు దేవరాజు శ్రీకాంత్ ప్రశాంత్ రాకేష్ సాయి కిరణ్ నర్మాల సాయి దేవేందర్ నాయక్ రవీందర్ నాయక్ నరేష్ రాజేష్ నరేష్ నవీన్ సంతోష్ చారి శేఖర్ వెంకటేష్ రెడ్డి గురుక మోహన్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ బ్యాంక్ మెంబర్లు మార్పు కోసం నిర్మల భరోసా ప్యానల్ కు మద్దతు ఇవ్వండి

**- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**

**కరీంనగర్ టౌన్,అక్టోబర్30(తెలంగాణ పత్రిక)**

గత పాలకవర్గాల హాయంలో అర్బన్ బ్యాంకు అద్వాన స్థితికి చేరుకుందనీ, అస్తవ్యస్తంగా మార్చారనీ, బ్యాంకును సమూలంగా ప్రక్షాళన చేస్తామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు స్పష్టం చేశారు. నీతి నిజాయితీతో మీ ముందుకు వచ్చిన మా ప్యానల్ అభ్యర్థులకు అర్బన్ బ్యాంకు మెంబర్లు మార్పు కోసం ఆశీర్వదించాలని మంచి మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గురువారం సాయంత్రం కరీంనగర్లోని మైత్రి హోటల్లో వెలిచాల రాజేందర్రావు అర్బన్ బ్యాంక్ ప్యానల్ అభ్యర్థులతో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ ప్రెస్ మీట్ లో తమ ప్యానెల్ ను గెలిపిస్తే అర్బన్ బ్యాంకు ను ఏ విధంగా తయారు చేస్తామనే అంశంపై ఒక మేనిఫెస్టో మేనిఫెస్టోను ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ



సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలం నుంచి అర్బన్ బ్యాంకు అద్వానస్థితికి చేరుకుందని, దీనికి గత పాలకవర్గాలే ప్రధాన కారణమని పేర్కొన్నారు. బ్యాంకు పాలకవర్గాలు బ్యాంకు అభివృద్ధి కోసం దోహదపడాలి కానీ వారి సొంత లాభం కోసం చూసుకున్నారు బ్యాంకును ఏ మాత్రం పట్టించుకోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. 8 సంవత్సరాలుగా ఎన్నికలు జరగకుండా కోర్టులో కేసులు వేసి అడ్డుకున్నారని మళ్ళీ వారే వచ్చి మాకు



అధికారం కావాలని ఓట్లు అడుగుతున్నారని పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో అర్బన్ బ్యాంకు ప్యానల్ అభ్యర్థులు మూల వెంకట రవీందర్ రెడ్డి, ఇ లక్ష్మణ్ రాజు, అనురాసు కుమార్, వజీర్ అహ్మద్, ఉయ్యాల ఆనందం, చిందం శ్రీనివాస్, నార్ల శ్రీనివాస్, మన్నె అనంత రాజు, మునిఫల్లి ఫణిత, దామెర శ్రీలత రెడ్డి కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున రాజేందర్, ఆకుల నరసన్న, కొత్తపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పంజాల స్వామి గౌడ్, అనంతుల రమేష్, బట్టు వరప్రసాద్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖమ్మంలో జరిగే సిపిఐ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చెయ్యండి

**-అఖిలభారత స్థాయిలో ఐదు లక్షల మంది తో భారీ బహిరంగ సభ**

**-మహిళా సమైక్య ఆర్గనైజ్ సెక్రటరీ, కరిష రత్నకుమారి**

**కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ మహిళా సమాఖ్య జన సమీకరణలోను నిధి సమీకరణలో ముందంజలో ఉంటూ మహిళా వాలంటరీలని కూడా ఏర్పాటు చేయుటకు మా వంతు కృషి చేస్తామని శేషగిరి భవన్లో నిర్వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి తెలియజేశారు, అలాగే అధ్యక్షులు చంద్రకళ, వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మజ, ఆర్గనైజ్ సెక్రెటరీ, కరిష రత్నకుమారి, సహాయ కార్యదర్శి ధనలక్ష్మి, కోశాధికారి షాహిన్,ఆశ వర్కర్ నిర్మల, అంగన్వాడి, మణి, మేదిని లక్ష్మి, మిడ్ డే మిల్స్ విజయలక్ష్మి,




లక్ష్మి, వీరంతా మాట్లాడుతూ ఈ శత దినోత్సవ వేడుకలు ఒక పండుగ వాతావరణంల డిసెంబర్ 26 లోపు మన ఏరియాల లో కూడా ఎర్ర తోరణాలతో జండాలతో పండుగ వాతావరణం తేవాలని అలాగే డిసెంబర్ 26 న అధిక సంఖ్యలో మహిళలను తరలించాలని కోలాటం, బతుకమ్మలతో,



ఎంతో ఉత్సాహంగా పాల్గొని ఈ మహాసభను జయప్రదం చేయాలని వారి వారి అభిప్రాయాలను తెలియజేయడం జరిగినది, ఈ కార్యక్రమంలో దార్ల లక్ష్మి, మార్తమ్మ, పో లమూరు ధనలక్ష్మి, భాగ్య,,మద్దెల విజయలక్ష్మి, , బానోతు శాంతి, గుంటి సునీత, కైసర్, విజయలక్ష్మి, సునీత, తదితరులు పాల్గొనడం జరిగినది.

# BRS పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, ఆయన బృందం, BRS పార్టీ నాయకులు, కార్యకర్తలు






**(తెలంగాణ పత్రిక అక్టోబర్ 30 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**

వరద బీభత్సంతో గ్రేటర్ వరంగల్ పరిధిలోని అనేక హన్మకొండ కాపువాడ, అదాలత్, జులై వాడ, అమరావతి నగర్, సమ్మయ్య నగర్, ప్రగతి నగర్, డ్రైవర్స్ కాలనీ కుమార్ పల్లె, మార్కెట్, బొక్కల గడ్డ, హన్మకొండ, చౌరస్తా, గుండ్ల సింగారం పునరావాస కేంద్రం, రామన్నపేట, హంటర్ రోడ్డులో ప్రాంతాల్లో లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, ఆహార పదార్థాలు, మంచినీటిని అందించడం జరిగింది. ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి మాట్లాడుతూ..మెంథా కాలనీలు నీటి మునిగి, నగరం జల దిగ్బంధం అయింది. నిత్యావసర వస్తువులు సహా, విలువైన టీవీ, బీరువాలు సైతం నీట మిగిని ఆస్తి నష్టం వాటిల్లింది. వృద్ధులు, వికలాంగులు, బాలింతలు రాత్రంతా నీటమునిగిన ఇళ్లల్లోనే గడిపాడు. తుఫాన్ తీవ్రతను ముదస్తుగా గ్రహించి అంచనా వేయడంలో, ప్రజలను సురక్షిత అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది.దముందస్తుగా ప్రజలను అలెర్ట్ చేయడంలో, సురక్షిత ప్రాంతాలకు తరలించడం లో అధికార యంత్రాంగం ఫెయిల్ అయిందన్నారు. జిల్లాకో మంత్రి ఇంచార్జ్ గా ఉండి, పంట నష్టం, ఆస్తి నష్టం కలిగిన ప్రజలకు బాసటగా నిలబడాల్సింది పోయి, జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో డివిజన్ కు ఇద్దరు మంత్రులు ఊరేగుతున్నారు. స్వయంగా ముఖ్యమంత్రే మంత్రులు ఎమ్మెల్యేలు హైదరాబాద్ ధాటి పోవద్దని ప్రజల కంటే ఉప ఎన్నికలు గెలవడమే ప్రాధాన్యమని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. తక్షణమే నీటి మునిగిన ప్రాంతాల్లో ఆస్తి నష్టం అంచనా వేసి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేయడం జరిగింది.

# తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటల పరిశీలన

**-పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం**

**-ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**



**ఆత్మకూరు: అక్టోబర్ 30, (తెలంగాణ పత్రిక):**

మోంథ తుఫాను ప్రభావంతో ఆత్మకూరు మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో దెబ్బతిన్న వరి ,పత్తి పంటలను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంట నష్టానికి గల కారణాలను రైతుల నుండి అడిగి తెలుసుకున్నారు.నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని,సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టితో ప్రతి రైతు యొక్క నష్టపోయిన పంట నష్టంను అంచనా వేయాలని ఆదేశించారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఆరుగాలం కష్టించి రైతు సాగు చేసి, పండించిన పంట చేతికి వచ్చే దశలో రైతులు నష్టపోయి మొంథా తుఫాన్ ప్రభావంతో బాధపడుతున్నారని,నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి యాదగిరి, వ్యవసాయ విస్తరణ అధికారులు,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

**-మహేశ్వరం డీసీపీ సునీతా రెడ్డి**



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక ):-**

పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని మహేశ్వరం డీసీపీ సునీతా రెడ్డి పేర్కొన్నారు.పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా డీజీపీ శివధర్రెడ్డి,రాచకొండ సిపి సుధీర్ బాబు ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం పట్టణ కేంద్రంలో ఏసీపీ కెపివి రాజు ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ రక్తదాన శిబిరాన్ని డీసీపీ సునీతా రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీసు అమరవీరులను స్మరిస్తూ వారి త్యాగాలను గుర్తు చేస్తూ వారికి ఘన నివాళులు అర్పించారు.మొత్తం ఆరు పోలీసు స్టేషన్ల ఎస్ హెచ్ వో లు,సిబ్బంది పాల్గొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేశారని తెలిపారు.ఇబ్రహీంపట్నం డివిజన్ లోని ఆదిభట్ల,యాచారం,మంచాల,మాడుగుల,గ్రీన్ ఫార్మసిటీ పోలీస్ స్టేషన్ సిబ్బంది హాజరయ్యారు.ఈ యొక్క కార్యక్రమంలో సిఐ లు నందీశ్వర్ రెడ్డి,మహేందర్ రెడ్డి,మధు,రవికుమార్,సత్యనారాయణ,వేణుగోపాల్, ఎస్సైలు,పోలీసు సిబ్బంది,యువజన సంఘాల సభ్యులు,క్రీడాకారులు,వివిధ ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థిని,విద్యార్థులు,ప్రజలు రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు.

# గోడకూలి వృద్ధురాలు మృతి



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- అక్టోబర్ 30. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-**



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని గాజులగట్టు గ్రామంలో, మోంథా తుఫాన్ విలయతాండవంతో సృష్టించిన బీభత్సానికి, పెంకుటిల్లు గోడ కూలడంతో, కోలా రామక్క (65) సంవత్సరాల వృద్ధురాలు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషయాన్ని పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వగా, స్థానికగూడూరు మండల పోలీస్ స్టేషన్ ఎస్సై బి. గిరిధర్ రెడ్డి గాజుల గట్టు గ్రామంలోని మృదురాలి గృహానికి చేరుకొని, పరిసరాలను పరిశీలించి జరిగిన సంఘటన వివరాలను వారి కుటుంబ సభ్యులను, వారి గృహానికి ఇరుపక్కల గల కుటుంబాల సభ్యులను అడిగి తెలుసుకున్నట్లుగా సమాచారం. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## భరోసా కోసం కారు గుర్తుకు ఓటు వేయండి

-ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 30 :**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలను పురస్కరించుకొని బోరబండ డివిజన్ బాబా సైలానీ నగర్‌లో ఎన్నికల ప్రచారాన్ని బోరబండ డివిజన్ ఇంచార్జ్, బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ప్రారంభించారు. మాగంటి సునీత గోపీనాథ్ కి మద్దతుగా ఆమె కుమార్తెలు దీక్షిత, అక్షితలతో కలిసి ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ – “పేద ప్రజల బ్రతుకులకు భరోసానిచ్చిన పార్టీ బిఆర్ఎస్ అని అన్నారు. అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసి ఇప్పుడు వెనుకడుగు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందన్నారు. ఈ ఉప ఎన్నిక బిఆర్ఎస్ గెలుపుతో కాంగ్రెస్‌కు కనువిప్పు కావాలి” అని అన్నారు. నవంబర్ 11న జరిగే ఎన్నికల్లో మన భవిష్యత్తు, మన బ్రతుకుల భరోసా కారు గుర్తుకి ఓటు వేయాలన్నారు. అందరూ ఐక్యంగా 3వ నెంబర్ పై బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ని ఘనవిజయం సాధించేలా గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యా సంస్థల వాహనాలను తనిఖీ చేసిన బోధన్ మోటార్ వెహికల్ ఇన్స్ పేక్టర్

**తెలంగాణ దినపత్రిక : అక్టోబర్ 30.**






నిజామాబాదు కమీషనర్ పి.సాయి చైతన్య, ఆదేశాలను సారంగా బోధన్ మోటార్ వెహికల్ ఇన్స్ పేక్టర్ శ్రీనివాస్ స్థానిక పోలీస్ సిబ్బందితో గురువారం రోజున ప్రవేటు విద్యా సంస్థల స్కూల్ బస్సులు నూ, తనిఖీలు నిర్వహించారు. భద్రతా చర్యలు అనుసారంగా వాహనాల పత్రాలు డ్రైవింగ్ లైసెన్సులు ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు ఇన్సూరెన్స్ వివరాలను పరిశీలించారు. పలు విద్యాసంస్థల వాహనాలకు సంబంధించిన పత్రాలను తనిఖీ చేయడం జరిగింది. ఎవరైతే భద్రతా చర్యలు తీసుకోరో వారిపై చట్ట పరమైన చర్య తీసుకుంటామని అన్నారు. పాఠశాలల బస్సు డ్రైవర్లు బస్సు నడిపేటప్పుడు రహదారి భద్రతా నియమాలు తప్పక పాటించాలని సూచించారు. విద్యా సంస్థ యజమానులకు విద్యార్థులతో వెళ్లే వాహనాల్లో తప్పకుండా సహాయకులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా. ప్రైవేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ నియ మాలను పాటించాలని తెలియజేశారు.

## గుండాల మండల కేంద్రంలో భారీ ప్రదర్శనను జయప్రదం చేయాలి.

-అఖిల భారత రైతు కూలి సంఘం గుండాల మండల కమిటీ పిలుపు.

**గుండాల అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక).**

అఖిల భారత రైతు కూలి సంఘం గుండాల మండల కార్యదర్శి కొమరం సీతారాములు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ, అఖిలా భారత రైతుకూలి సంఘం ఆధ్వర్యంలో గుండాల మండల కేంద్రంలో భారీ ప్రదర్శన జయప్రదం చేయాలని పిలుపునిసస్తూ,మోంథా తుఫానుకు తడిసిన మొక్కజొన్నలను ప్రభుత్వంమే కొనుగోలు చేయాలి,క్వింటా కు 2928రూ మద్దతు రేటు ప్రకటించాలని డిమాండ్ చేస్తూ, 1/ 11/ 2025న గుండాల మండల కేంద్రంలో భారీ ప్రదర్శనను జయప్రదం చేయాలి అని రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరుతున్నాము, 2400 మొక్కజొన్నల రేటు ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిందని మొక్కజొన్నలు ప్రారంభం అయి నెల రోజులు కావొస్తుందని మధ్య దళరులు దోచుకుంటున్నారుకావున, ఫార్మిషన్ లేని చిల్లర కాంటల్ని అరికట్టాలి మోంథా తుపాన్ వాళ్ళ నష్టం జరిగిన రైతు లకి నష్టపరిహారం చెల్లించాలి, సాయినపల్లి ప్రాంతం కొమ్ముగూడెం మరియు ముత్తాపురం గ్రామాలలో తడిచి ముద్ద అయినా జొన్నల్ని ప్రభుత్వంమే కొనుగోలు చేయాలని,అఖిలా భరత్ రైతుకూలి సంఘం గుండాల మండల కమిటీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గడ్డం లాలయ్య, బానోత్ లాలు, బచ్చల సారయ్య,పూనేం నరసయ్య, సూర్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచలో గురువారం పలు శుభకార్యలో పాల్గొన్న

-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

**కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండల కేంద్రంలో, గురువారం పలు శుభకార్యాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. పాత పాల్వంచ,తూర్పు బజార్, లో నివసిస్తున్న,ముత్యాల సత్యనారాయణ,త్రివేణి దంపతుల కుమార్తె,నవ్య శ్రీ,నవీన్ కుమార్, ల వివాహం సందర్భంగా,కొత్వాల, పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు, పాల్వంచ,రాహుల్ గాంధీనగర్, నివాసి,కటుకూరి ఉమామహేశ్వర రావు(మహేష్), రమాదేవి, దంపతుల



కుమార్తె,జాహ్నవి(కిరణ్మయి),మనోజ్ కుమార్, ల వివాహ సందర్భంగా,కొత్వాల,పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో, కాంగ్రెస్ నాయకులు ఉండేటి శాంతి వర్ధన్,



చింతలచెరువు రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను కారణంగా ఇల్లు కూలిపోయిన బాధితులకు అండగా ఉంటాం

-ఎమ్మెల్యే మల్ రెడ్డి సహకారంతో వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయిస్తాం

-కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

-ఆరుట్లలో కూలిపోయిన ఇండ్లను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

**మంచాలు అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక):-**

గతకొన్ని రోజులుగా మొంథా తుఫాన్ వల్ల కురిసిన భారీ వర్షాల కారణంగా మంచాల మండలంలో ఇండ్లు కూలిపోయిన బాధితులను ఆదుకొని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర



విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.గురువారం తుఫాన్ కారణంగా కూలిపోయిన ఆరుట్ల గ్రామానికి చెందిన గట్ల గణేష్,నూకం రమేష్,చిందం యాదయ్య,బొద్రమోని మల్లేష్,నూకం బన్ని తదితరుల ఇండ్లను ఆయన పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా తుఫాను వల్ల ఇండ్లు కూలిపోగా వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తామని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుట్టి కృష్ణ,కంబాలపల్లి బుగ్గరాములు,మార లక్ష్మణ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మార సురేష్,ఎన్నిదుల సురేష్,మానిపాటి వెంకటేష్,నూకం మల్లేష్,బాలరాజు,భాస్కర్,రైనా,ఎండి అశ్రఫ్,ఇంద్రోజు ఆంజనేయులు,నూకం సత్యనారాయణ,లక్ష్మయ్య,ఆడెపు మధు,నూకం భాస్కర్,శంకర్,రమేష్,ఆడెపు బాలయ్య,ఆవ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి 15 వేల రూపాయల ఆర్థిక సహాయం

-అందజేసిన బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి

**యాచార అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక ):-**

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి గొప్ప మనసుని చాటుకున్నారు బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి.యాచారం మండలం మేడిపల్లి నకర్త గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం అయినటువంటి గేరే గండయ్య కుమారుడు,గేరే విగ్నేష్ గత మూడు రోజుల క్రింద హైదరాబాదులో సెంట్రింగ్ పని చేస్తుండగా మూడో అంతస్తు నుండి అకస్మాత్తుగా కిందికి పడిపోవడంతో అతని కాళ్లు విరగడం జరిగింది.ఇట్టి విషయం తెలుసుకున్న



బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి హైదరాబాద్ కొత్తపేట ఒజోన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న గేరే విగ్నేష్ ని వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని,పరామర్శించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పడంతో పాటు అతని చికిత్స నిమిత్తం వారి నిరుపేద కుటుంబ పరిస్థితులను తెలుసుకొని 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.కష్టాలలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఎప్పుడూ అండగా ఉంటానని,వారు త్వరగా కోలుకుంటారని తల్లిదండ్రులకు ధైర్యం చెప్పడం జరిగింది.బిలకంటి శేఖర్ రెడ్డి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ముచ్చర్ల సంపత్ కుమార్,మన్యం అజయ్,గేరే విజయ్ కుటుంబ సభ్యులు ఉన్నారు.

## నవంబర్ 1న సామాజిక సమరసత కార్తీక దీపోత్సవ వేడుకనువిజయవంతం చేయండి

-గుత్తా వెంకటేశ్వర్లు విజ్ఞప్తి

**అక్టోబర్ 30 రఘునాధపాలెం (తెలంగాణ పత్రిక)**

ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో నేడు జరుగు సామాజిక సమరసత కార్తీక దీపోత్సవం కార్యక్రమం నవంబర్ 1న సాయంత్రం 5 గంటలకు కార్తీక దీపోత్సవ వేడుకను నిర్వహిస్తున్నామని కార్యక్రమ నిర్వాహకులు గుత్తా వెంకటేశ్వర్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మహామండలేశ్వరులు శ్రీశ్రీశ్రీ సిద్దేశ్వరానందగిరి స్వామీజీ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం బర్దిపూర్, సిద్దిపేట,. శ్రీ అప్పల ప్రసాద్ జి. సామాజిక సమరసత కళా విభాగం జాతీయ కన్వీనర్ పాల్గొంటారని గుత్తా వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుత్తా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ కార్తీక మాసమునకు శివ కేశ మాసమని కూడా శివునికి విష్ణువునకు ప్రీతికరమైన మాసం ఈ కార్తీక మాసం హైందవ ధర్మాన్ని అనుసరించి ప్రతి ఒక్కరు ప్రాంతకాల



సన్నాధులు శివ కేశవార్చన దీపారాధన దేవాలయ సందర్శన పురాణ శ్రవణం పట్టణాదులు ఉపవాస వ్రత దీక్షలు ధన దాతృత్వములు అనుచరించాలని పురాణములు ధర్మశాస్త్రములు పేర్కొంటున్నాయి కలియుగమునకు ఆది నాయకుడైన కలి ప్రభావానికి ప్రజలు గురవకుండా కాపాడుతూ కలి బాధల నుండి విముక్తి కలిగించే ఎన్నో ధార్మిక మార్గములను మన ఋషులు చూపించారు వాటిలో ఈ కార్తీకమాస వ్రతం ఒకటి. కనుక భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి దీపారాధన మహోత్సవములో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో ఆహ్వానించువారు గుత్తా వెంకటేశ్వర్లు, కోటేరు మోహన్ రెడ్డి, దొండపాటి శ్రీనివాసరావు, గాడిచర్ల సత్యనారాయణ, బోయినపల్లి కోటిరెడ్డి, భూక్య బన్సీ లాల్, ఎర్ర రమేష్, గుండ్ల ముత్తయ్య, నల్లమోతు రంగారావు తదితరులు ఈ కార్తీక మాసం దీపోత్సవం విజయవంతం చేయాలని మండల ప్రజలు పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కాగలరని మనవి

## జీవితంలో క్రీడలు చాలా ముఖ్యమైనవి

- హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు సర్దార్ దల్ జిత్ సింగ్
- కృష్ణవేణి స్కూల్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు ప్రారంభం

**పటాన్‌చెరు నియోజకవర్గం అక్టోబర్ 30 తెలంగాణ పత్రిక**

పటాన్‌చెరు మండలం ముత్తంగిలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజేష్ ఆధ్వర్యంలో బుధవారం క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు సర్దార్ దల్ జిత్ సింగ్, సెక్రటరీ బసవరాజ్, పటాన్‌చెరు ఎంఈఓ నాగేశ్వర్ నాయక్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్, మాస్టర్ మైండ్స్, ఓక్ లీ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ రాజు సంగాని, అలాగే సికెఎస్ సీనియర్ కోచ్, ఐపీఎల్ ప్లేయర్ షేక్ ఖాజా హాజరయ్యారు. అతిథులు ఒలింపిక్ జ్యోతిని వెలిగించి క్రీడా పోటీలను ప్రారంభించారు.




ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్రీడలు జీవితంలో అత్యంత ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి అని పేర్కొన్నారు. అవి విద్యార్థుల్లో జట్టు భావన, క్రమశిక్షణ, ఓర్పు వంటి విలువలను పెంపొందిస్తాయని చెప్పారు. క్రికెట్ వంటి ఆటలు విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధికి దోహదపడతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నాణ్యమైన పత్తి పంటకు రైతులకు మద్దతు ధర లభిస్తుంది

-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

నిర్మల్ జిల్లా:- ప్రతినిధి అక్టోబర్ 30 తెలంగాణ పత్రిక





నాణ్యమైన పత్తి పంటకు రైతులందరికీ మద్దతు ధర లభిస్తుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి తో కలిసి, పట్టణంలోని కేదార్నాథ్ జిన్నింగ్ మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని రిబ్బను కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పత్తి పంట కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని వివరించారు. పత్తి రైతులందరికీ ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం మద్దతు ధర అందివ్వాలని అన్నారు. రైతులు పండించిన పంటను మొత్తం సిసిఐ ( కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ద్వారానే సేకరించాలని అన్నారు. ఆ విధంగా రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. రైతులు పంటను అమ్మిన వెంటనే వారి ఖాతాల్లోకి డబ్బులు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని వివరించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లను చేయాలని సూచించారు. పత్తి పంటను అమ్మేందుకు వచ్చిన రైతుతో మాట్లాడుతూ, సాగు చేసిన విస్తీర్ణం, పంట పెట్టుబడి, దిగుబడి, తదితరాంశాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పత్తి పంటకు క్వింటాకు 8 వేల 110 రూపాయల మద్దతు ధర అందిస్తుందని అన్నారు. పత్తి రైతులు తాము పండించిన పంటను ప్రభుత్వం నిర్ణయించిన తేమశాతం ప్రకారం అమ్మి, మద్దతు ధరను పొందాలని పేర్కొన్నారు. ప్రైవేటుకు తమ పంటను అమ్మి, రైతులు నష్టపోవద్దని సూచించారు. రైతులు కపాస్ కిసాన్ యాప్ ద్వారా పంట అమ్మకానికి సంబంధించి స్లాట్ బుక్ చేసుకోవాలని చెప్పారు.

**పత్తి పంట అమ్మకంలో రైతులకు ఇబ్బందులు కలగకూడదు: ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.**

పత్తి పంట అమ్మకంలో రైతులకు ఇబ్బందులు కలగకూడదని నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. రైతులందరికీ ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరను అందించాలని పేర్కొన్నారు. తేమ నిర్ధారణ పారదర్శకంగా జరగాలని చెప్పారు. రైతులకు తమ పంటను అమ్మేందుకుగాను కపాస్ కిసాన్ యాప్ స్లాట్ బుకింగ్ గురించి అవగాహన కల్పిస్తూ ఉండాలని చెప్పారు. పత్తి పంట కొనుగోలులో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఎప్పటికప్పుడు సమయానికి పత్తి పంట కొనుగోలును పూర్తి చేస్తూ ఉండాలని సూచించారు. తేమశాతం లేని పంటను తీసుకువస్తే రైతులు మద్దతు ధర పొందవచ్చునని తెలిపారు. పత్తి పంట కొనుగోలు విధానాన్ని కలెక్టర్, ఎమ్మెల్యే పరిశీలించారు. అంతకుముందు పత్తి పంట కొనుగోలు ప్రారంభోత్సవానికి వచ్చిన కలెక్టర్, ఎమ్మెల్యేలకు జిన్నింగ్ మిల్లు నిర్వాహకులు పూల మొక్కలు అందజేసి స్వాగతం పలికారు. శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ అధికారి గజానంద్, వ్యవసాయ శాఖ అధికారి అంజిప్రసాద్, ఇతర అధికారులు, సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మోంథా తుఫాన్ వలన నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

-తెలంగాణ రైతుకూలీ సంఘం రాష్ట్ర నాయకులు మోర రవి

పినపాక,, అక్టోబర్ 30(తెలంగాణ పత్రిక)



మోంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతాంగ పంటలను, ఇండ్లు కోల్పోయిన సాధారణ ప్రజల ఆస్తి నష్టాన్ని సర్వే చేసి ప్రభుత్వం పరిహారం ఇచ్చి ఆదుకోవాలని తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు మోర రవి డిమాండ్ చేశారు. మోంథా తుఫాన్ వల్ల గత మూడు రోజులుగా కురిసిన వర్షాలకు పంట నష్టపోయిన రైతాంగాన్ని, ఆస్తి నష్టం జరిగిన ప్రజలను గుర్తించి ఆదుకోవాలని కోరుతూ.. గురువారం తెలంగాణ రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మోర రవి మాట్లాడుతూ..మోంథా తుఫాన్ వలన గాలి-వానతో వరి, పత్తి, మిరప, మొక్కజొన్న, బొప్పాయి, కూరగాయల తోటలు, పండ్ల తోటలు తదితర రైతుల పంటనష్టం తో పాటు, సాధారణ ప్రజల ఇండ్లు కూలిపోయి ఆస్తి నష్టం జరిగింది. ప్రభుత్వం వెంటనే స్పందించి జరిగిన పంట నష్టాన్ని, ఆస్తి నష్టాన్ని గుర్తించి, తగిన పరిహారం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యంతో రైతులు ఆరుగాలం కష్టపడి పండించి చేతికొచ్చిన పంటలు నేలమట్టం అయ్యాయని, తుఫాన్ ప్రభావంతో అన్ని రకాల పంటలు తడిసిపోవడం వలన ప్రభుత్వమే కనీస మద్దతు ధరకు పంటలను కొనుగోలు చేయాలని కోరారు. లోతట్టు గ్రామాలు నీట మునిగి పేదల ఇండ్లు ధ్వంసం అయ్యాయని, అధికారులు నిర్వాసితులను గుర్తించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కుంజ వెంకటేశ్వర్లు, దండి కొమరయ్య, కారం భద్రయ్య, తోలెం మమత, జిగట లక్ష్మయ్య, తెల్లం రాము, తర్వాత కత్తుల ప్రశాంత్, ఈసం ఉపేందర్ కంగాల గౌతమి తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలు కండి.. తిరుమలగిరి ఏసిపి జి. రమేష్

-పాల్గొన్న ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు..

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక అక్టోబర్ 30:






పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా హైదరాబాద్ కమీషనర్ విసి సజ్జనార్ ఆదేశాల మేరకు ఉత్తర మండల డిసిపి సాధన రష్మీ పెరుమాళ్ ఉత్తర్వులతో తిరుమలగిరి డివిజన్ ఏసిపి జి.రమేష్ ఆధ్వర్యంలో కారా?నా పోలీస్ స్టేషన్ లో డివిజన్ లోని మూడు పోలీస్ స్టేషన్లు ఇన్స్పెక్టర్లు నేతృత్వంలో రక్తదానం శిబిరాన్ని నిర్వహించారు.అనంతరం తిరుమలగిరి డివిజన్ ఏసిపి జి.రమేష్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పోలీసులు,తిరుమలగిరి డివిజన్ పరిధిలోని యువత పెద్ద సంఖ్యలో వచ్చి వాలంటీర్ గా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా తిరుమలగిరి ఏసిపి రమేష్ మాట్లాడుతూ రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అని పిలుపునిచ్చినారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు ప్రధానం చేసి వారిని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో కారా?నా ఇన్స్పెక్టర్ అనురాధ, తిరుమలగిరి ఇన్స్పెక్టర్ నాగరాజు,బొల్లారం ఇన్స్పెక్టర్ రవికుమార్, సబ్ ఇన్స్పెక్టర్లు రవికుమార్, లకన్ రాజ్, అర్జున్ రెడ్డి పోలీస్ సిబ్బంది, యువత తదితరులు పాల్గొన్నారు.

# నేల వాలిన వరిచేలు... ఆందోళనలో రైతులు... పత్తి పంటకు తీవ్ర నష్టం

-ఫసల్ బీమా యోజన పథకం అమలు చేయాలి

-పంట పొలాలను పరిశీలించిన బిజెపి బృందం

-బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్

( తెలంగాణ పత్రిక అక్టోబర్ 30 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



పంట చేతికి వచ్చే సమయంలో మొంథా తుఫాన్ ప్రభావంతో తుఫాను దాటికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ డిమాండ్ చేశారు గురువారం మండల పరిధిలోని కాకరవాయి గ్రామానికి చెందిన రైతుల పంట పొలాలను బిజెపి బృందం పరిశీలించి ఈ సందర్భంగా బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ మొంథా తుఫాన్ ప్రభావంతో మండలంలో వందలాది ఎకరాలు వరి పంట పాలు పోసి దశలో రాగానే తుపాన్ ప్రభావంతో వరి పంటలు నేల వాలినాయని గత బిఆర్ఎస్ ప్రభుత్వం నేడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పసల్ బీమా యోజన పథకం అమలు చేయకపోవడం చాలా విచారకరమని అదే పసల్ బీమా యోజన పథకం అమలు చేస్తే ప్రతి రైతుకు ఎకరాకు 30 నుండి 40 వేల రూపాయల అసలు భీమా యోజన పథకం వర్తించదని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పసల్ బీమా యోజన పథకం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు మొంథా తుఫాన్ ప్రభావంతో మండలం లోని పలు గ్రామాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. అనేక ఎకరాల్లో వరి నేల వాలగా, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇప్పటి వరకు ఆశించినంత దిగుబడి రాకపోగా కొద్దోగొప్పో చేతికి అంగుతుందని అనుకునే సమయంలో తుఫాను దాటికి పత్తి చేలు పెద్ద మొత్తంలో దెబ్బతిన్నాయి. ప్రభుత్వం ప్రతి ఎకరాకు నష్టం పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని బిజెపి బృందం డిమాండ్ చేసింది ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ నల్లగట్టు రాములు కొమ్ము వెంకన్న ఊడుగుల వీరయ్య నల్లగట్టు నవీన్ నల్లగట్టు వేణు వెంకటయ్య దుర్గయ్య సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మోంథా తుఫాను విలయతాండవానికి నలభై గొర్రెలు మృత్యువాత



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- అక్టోబర్ 30. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని పొనుగోడు గ్రామానికి చెందిన, పోతరాజు యాకయ్య యాదవ్ కు చెందిన ఇరవై గొర్రెలు, అదే గ్రామానికి చెందిన పోతరాజు కట్టయ్య సంబంధించిన పది గొర్రెలు, అదేవిధంగా పోతరాజు వీరయ్య కు సంబంధించిన పది గొర్రెలు, మొత్తం నలభై గొర్రెలు మోంథా తుఫాన్ సృష్టించినా, మునిపెన్నడు లేని విధంగా, విరామం లేకుండా పన్నెండు గంటలు ఏకధాటిగా విళయతాండవం ఆడిన వర్షానికి, విలవిలలాడి నలభై గొర్రె లు అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి. నలభై గొర్రెలు మృత్యువాత పడడంతో గొర్రెల కాపరుల రోదనలు విన్నంటాయి. వారిరువురి కుటుంబ సభ్యులు అందరూ కన్నీటి పర్యంతమయ్యారు. ఈ తుఫాను సృష్టించిన బీభత్సానికి నలభై గొర్రెలు మృత్యువాత పడడంతో, ఆర్థికంగా దివాలా తీసిన తమను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, గొర్రె కాపరులు ప్రభుత్వాన్ని, ప్రభుత్వ ఉన్నతాధికారులను కోరుచున్నారు.

# "గ్రామ సంఘాలను బలోపేతం చేయాలి!

-ఏపిఎం ప్రసాద్.



సదాశివనగర్, అక్టోబర్ 29(తెలంగాణ పత్రిక):

సదాశివనగర్ మండలంలోని వివిధ గ్రామాల్లో గ్రామ సంఘాలను బలోపేతం చేయాలని ఏపీఎం ప్రసాద్ సూచించారు.బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదిక కోణంలో మండల సమైక్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామాల్లో కొత్త సంఘాలు ఏర్పాటు చేయడంతో పాటు వృద్ధుల సంఘాలు వికలాంగుల సంఘాలను ఏర్పాటు చేయడంలో ప్రధాన పాత్ర వహించాలని సూచించారు.గ్రామ సంఘాల సభ్యులు బ్యాంకులో నుంచి తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించేలా చూడాలన్నారు సకాలంలో రుణాలు చెల్లించి 100% రికవరీ అయ్యేటట్లు చూడాలన్నారు.వరి కొనుగోలు కేంద్ర నిర్వహణ బాధ్యతలు చేపట్టడంతో వ్యాపార అభివృద్ధి జరుగుతుందన్నారు. గ్రామ సంఘాలు ఆర్థిక అభివృద్ధిని సాధించడానికి అవకాశం ఉంటుంది అన్నారు.ఇందిరమ్మ గృహాలు కట్టుకునే లబ్ధిదారులు గ్రామ సంఘాల నుంచి రుణం పొంది సదుపాయం కల్పించినట్లు పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు బాలంబాయ్,సీసీలు పాల్గొన్నారు.

# 'విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం'

-ఎస్సై పుష్పరాజ్.



అక్టోబర్ 29(తెలంగాణ పత్రిక):

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా గురువారం సదాశివనగర్ పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదర్శ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.పోలీసులు విధి నిర్వహణలో వినియోగించే వివిధ ఆయుధాలు,అత్యవసర సమయంలో ఉపయోగించే పనిముట్ల గురించి ఎస్సై పుష్పరాజ్ వివరించారు.దొంగల వేలిముద్రలను గుర్తించడం,మాదకద్రవ్యాలు,పేలుడు పదార్థాలను కనుగొనే జాగిలాల పనితీరును,షీటీం,భరోసా,ట్రాఫిక్,సైబర్ నేరాల నియంత్రణ విభాగాల గురించి అవగాహన కల్పించారు.కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం

మఠంపల్లి, అక్టోబర్ 30(తెలంగాణ పత్రిక)



తెలంగాణ రాష్ట్రంలోని జూబ్లీహిల్స్ శాసనసభఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్యాదవ్ విజయం సాధిస్తారని మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు సాముల ఆదినారాయణరెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేశారని హైదరాబాద్ లో ప్రజల కోసం అన్ని రకాల అభివృద్ధి పనులు అమలు చేస్తున్నారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వై ఎస్ ఆర్ తర్వాత అంతటి ప్రజాపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజల మన్ననలు పొందుతున్నారని అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ, పౌరసరా ల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ, హుజుర్ నగర్ నియోజకవర్గాలలో చేస్తున్న అభివృద్ధి, ముఖ్యంగా నిరుద్యోగులు కోసం ఏర్పాటు చేసిన జాబ్ మేళా అనేక మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం అభినందనీయమన్నారు. ఇలాంటి ప్రజాపాలన ఇప్పటి వరకు ఎన్నడూ చూడలేదన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా గడపగడప ప్రచారం

-బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 30 తెలంగాణ పత్రిక

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో శ్రీనగర్ కాలనీ ఇన్చార్జ్ ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశం మేరకు గడపగడపకు ప్రచారం చేసి ఓటు అభ్యర్థించడం జరిగినది, ప్రజలు కూడా బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకి ఓటు వేసి మాగంటి సునీత గోపీనాథ్ ను భారీ మెజారిటీతో గెలిపిస్తామని తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజు ముదిరాజ్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## మోంథా పెను తుఫాను బీభత్సం - అన్నదాత ఆగమాగం



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- అక్టోబర్ 30. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, మొంతా తుఫాన్ ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు, మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలంలో సుమారుగా 980 ఎకరముల వరి నేలకొరిగింది, అలాగే 190 ఎకరాలలో పత్తి నష్టం జరిగినట్టు ప్రాథమికంగా అంచనా వేశారు. గురువారం వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ మాలిక్, వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, రైతుల వద్దకు వెళ్లి వివరాలు సేకరించారు. రైతులెవరు ఆందోళన చెందవద్దని సూచించారు. ఈ నివేదికను జిల్లా ఉన్నత అధికారులకు అందజేయనున్నట్లు, గూడూరు మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ అబ్దుల్ మాలిక్ తెలిపారు.

## కమ్యూనికేషన్స్, ఐటీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 30 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ఢిల్లీ: కమ్యూనికేషన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ స్టాండింగ్ కమిటీ సమావేశం గురువారం ఢిల్లీలో జరగగా.. ఆ కమిటీ సభ్యులైన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. డిజిటల్ వృద్ధికి చేపట్టాల్సిన ప్రణాళికకు సంబంధించి.. పలు సూచనలు చేశారు. నూతనంగా ఏర్పాటైన ఈ కమిటీలో.. వరుసగా రెండోసారి స్థానం దక్కించుకున్న ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి.. స్పెక్ట్రమ్ నిర్వహణకు సంబంధించి పలు కీలక సూచనలు చేశారు.

## జప్తు చేయబడి గోదాములలో నిల్వ ఉంచిన బియ్యం బహిరంగ వేలం

-జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ ) మాధురి

సంగారెడ్డి అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థ కింద పంపిణీ చేయబడుతున్న బియ్యాన్ని అక్రమంగా వ్యాపారం చేస్తున్న వ్యక్తుల నుండి జప్తు చేయబడి గోదాములలో నిల్వ ఉంచిన బియ్యం సుమారు 3,872.05 క్వింటాళ్ల సరుకు యేలా వున్నదో అలా పద్ధతిన తేదీ 11.11.2025 సాయంత్రం 4:00 గంటలకు బహిరంగ వేలం ద్వారా విక్రయించబడుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ ) మాధురి , నేడు ఒక ప్రకటనలో తెలిపారు . వేలంలో పాల్గొనదలచి ఆసక్తి కలిగిన వారు ప్రభుత్వ ఎక్సైజ్ శాఖ గుర్తింపు పొందిన బీవరేజెస్ మరియు డిస్టిలరీ సంస్థల ప్రతినిధులు (ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖల ద్వారా ఆమోదం పొందిన వారు మాత్రమే) తమ సీల్డ్ కోటేషన్లు మరియు సంబంధిత పత్రాలను సమర్పించవలసిందిగా కోరారు. కోటేషన్లు తేదీ 11.11.2025 సాయంత్రం 3:00 గంటల వరకు స్వీకరించబడతాయి. ప్రతినిధుల సమక్షంలో కోటేషన్లు తెరచి పరిశీలించబడతాయి, అదే రోజు సాయంత్రం 4:00 గంటలకు బహిరంగ వేలం నిర్వహించబడుతుంది. వేలానికి సంబంధించిన పూర్తి వివరాలకు జిల్లా పౌర సరఫరాల శాఖ కార్యాలయములో సంప్రదించవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ ) మాధురి తెలిపారు.

## బోధన్ స్థానిక మున్సిపాలిటీలో మహిళా సమైక్య సంఘాల సమావేశం

తెలంగాణ దినపత్రిక :అక్టోబర్ 30.





బోధన్ పట్టణ స్థానిక మున్సిపాలిటీలో గురువారం రోజున మహిళా సమాఖ్య సర్వ సభ్య సమావేశం కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.గత ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన కార్యక్రమాలను 2025 వార్షిక ప్రణాళికను సమావేశంలో తెలియ జేశారు.. మహిళ మహాజన సభకు ముఖ్య అతిది గా మునిసిపల్ కమీషనర్ కృష్ణ యాదవ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ సంఘంలో లేని మహిళలు కొత్త సంఘాలు ఏర్పాటు చేసుకోవాలని, మహిళా సంఘాలు ఆర్థిక పురోగతి ఎదిగి ,బ్యాంకుల మహిళా సంఘాలకు ఇచ్చే రుణాలు సద్వినియోగం చేసుకొని సక్రమంగా తిరిగి చెల్లించాలని తెలిపారు.మెప్మా డి ఎం సి. మాధురి లత మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళా సంఘాలను ఆర్థికంగా సాయం చేసి వారిచేత పెట్రోల్ బంకులు, మహిళా శక్తి క్యాంటీన్ లు, ఇటుక బట్టీలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, ఈవెంట్ మేనేజ్మెంట్, మహిళా స్టిచింగ్ సెంటర్లు మొదలైనవి మహిళా సంఘాలకు జీవనోపాదులు మెరుగు పరుచుకొనేందుకు కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ జాదవ్ కృష్ణ, మెప్మా జిల్లా సమన్వయకర్త మాధురిలత, స్త్రీనిధి రీజినల్ మేనేజర్ రామ్ దాస్, మేనేజర్ వరలక్ష్మి, మెప్మా పట్టణ సమన్వ యకర్త శ్రీనివాస్, కమ్యూనిటీ ఆర్గనైసర్లు ఎ. శ్రీనివాస్, పి. శ్రీనివాస్, ఆపరేటర్ జ్యోతి, పట్టణ సమాఖ్య ఆర్ పి సురేఖ, పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు రఫియా సుల్తానా, కార్యదర్శి స్వరూప, కోశాధికారి సుజాత, ఉపాధ్యక్షురాలు లలిత మరియు పట్టణములోని సమాఖ్యల అధ్యక్షులు, రోసార్స్ పర్సన్ లు పాల్గొన్నారు.

## ది నెస్ట్ వృద్ధ ఆశ్రమాన్ని జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ న్యాయవాది సంస్థ చైర్మన్ సందర్శించారు

సంగారెడ్డి అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి





ది నెస్ట్ వృద్ధాశ్రమన్ని సందర్శన జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి. భవానిచంద్ర గారి ఆదేశాల ప్రకారం ఈ రోజు ది నెస్ట్ వృద్ధాశ్రమన్ని, అమీనాపూర్ నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు గారు తనికి నిర్వహించటం జరిగినది. ఈ తనికి లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు మాట్లాడుతూ వృద్ధుల పట్ల చిన్న చూపు చూడకుండా వాళ్ళ యొక్క బాగోగులు చూసుకుంటూ వారిని గౌరవంగా చూడాలి అన్నారు. అదేవిదంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి అని తెలిపారు. న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు. ఈ తనికి లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు, వృద్దులు, ది నెస్ట్ వృద్ధాశ్రమమం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గ రైస్ మిల్లులో ప్రమాద ఘటనపై పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే దాసరి

పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక)



సుల్తానాబాద్ మండలంలోని కనకదుర్గ రైస్ మిల్లులో బాయిలర్ పేలడంతో జరిగిన దుర్ఘటన స్థలాన్ని బి ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పరిశీలించారు.ఈ ప్రమాదంలో గాయపడిన కార్మికుల పరిస్థితిని అడిగి తెలుసుకొని,మిల్లు యాజమాన్యంతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మాట్లాడుతూ, ప్రమాదంలో గాయపడిన కార్మికుల్ని తక్షణమే ప్రభుత్వ ఖర్చులతో మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. అలాగే మిల్లు యాజమాన్యాన్ని బాధిత కార్మికులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు.మాజీ ఎమ్మెల్యే దాసరిబాధిత కుటుంబాలకు ధైర్యం చెబుతూ,ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా సంబంధిత విభాగాలు నిరంతర పర్యవేక్షణ చేయాలని కోరారు. వారి వెంట సింగిల్ విండో చైర్మన్ లు జూపల్లి సందీప్ రావు, మహిపాల్ రెడ్డి,మాజి ఎంపీపీ పాల రామారావు, రాజమల్లు,శ్యామ్, దయాకర్, చంద్రమౌళి,మనోజ్ గౌడ్, తీష్ శంకర్,అరుణ్,శ్రవణ్, రాజు,సంపత్,కుమార్,సర్వర్, మహేష్,రాజు,సరేష్ శంకర్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గూడెం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం

ఓదెల అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక)




ఓదెల మండల0 లో నీ గూడెం గ్రామ ఎస్సీ కాలనీ లో గురువారం పౌర హక్కుల దినోత్సవం రెవెన్యూ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ జిపిఓ సదయ్య ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారుఈ సందర్భంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ మాట్లాడుతూ స్వేచ్ఛ సమానత్వం సోదరి భావం అనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అదేవిధంగా ఎస్సీ ఎస్టీలకు రెండు గ్లాసుల పద్ధతిని నివారించడం ఎస్సీలను దేవాలయంలోనికి ప్రవేశించడం అదేవిధంగా అంటరానితనం నిర్మూలించడంతోపాటు విందులకు వినోదాల తారతమ్యాలు లేకుండా నిర్వహించుకోవడం కోసం ఇలాంటి సమావేశాలు దోహదపడతాయని అన్నారు చివరి వారం దళితవాడలో సమావేశం నిర్వహించుకోవడం జరుగుతుందని అదేవిధంగా ఎస్సీ ఎస్టి నిధులు సరియైన లబ్దిదారులకు అందుతున్నా లేదా అనేది తెలుసుకోవడం కోసమే దళితవాడలో సమావేశాలు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని అదేవిధంగా అందరికీ సమానత్వం కలిగించే విధంగా ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అదేవిధంగా బాల కార్మికుల నియంత్రణ అరికట్టాలని సూచించారు ఏదైనా ఇబ్బందులు ఏర్పడితే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్. జిపిఓ సదయ్య తోపాటు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు యువకులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి - సిఐటియు

**-బిస్లెరీ పరిశ్రమలో సిఐటియు యూనియన్ ఏర్పాటు**

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 30 తెలంగాణ పత్రిక

పాశమైలారం ఐడిఏలోని బిస్లెరీ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో సిఐటియు అనుబంధంగా బిస్లెరీ ఎంప్లాయిస్ యూనియన్ ఏర్పాటు చేయబడింది. గురువారం పటాన్‌చెరు శ్రామిక్‌భవన్‌లో జరిగిన కార్మికుల సమావేశంలో యూనియన్ అధ్యక్షుడు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అతిమేల మాణిక్ మాట్లాడుతూ ు "కార్మికుల సంక్షేమం కోసం సిఐటియు నిరంతరం పాటుపడుతుంది. బిస్లెరీ పరిశ్రమలోని కార్మికులు ప్రజాస్వామ్య పద్ధతిలో ఐక్యంగా యూనియన్ ఏర్పాటు చేసుకోవడం ప్రశంసనీయం. సిఐటియు




తరఫున అందరికీ అభినందనలు తెలియజేస్తున్నాం" అన్నారు. యూనియన్ ఏర్పాటుకు సంబంధించిన రిజిస్ట్రేషన్ కాపీని యాజమాన్యానికి అందజేశామని, త్వరలోనే యూనియన్ పరిచయానికి సంయుక్త సమావేశం నిర్వహిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో యాజమాన్యం సానుకూలంగా స్పందించాలని ఆయన కోరారు. యూనియన్ ఏర్పాటుపై సమాచారం డిప్యూటీ లేబర్ కమిషనర్, జాయింట్ లేబర్ కమిషనర్, సిఐ భానూర్, పటాన్‌చెరు డీఎస్పీ ప్రభాకర్లకు లేఖల ద్వారా అందజేయబడిందని తెలిపారు. కార్మిక సమస్యల పరిష్కారానికి యూనియన్ కృషికి అందరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు పటాన్‌చెరు ఏరియా నాయకులు బి.నాగేశ్వరరావు, ఐడిఏ పాశమైలారం క్లస్టర్ నాయకులు రాజు, బిస్లెరీ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రటరీ ఎన్.శేఖర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు, జాయింట్ సెక్రటరీ అజయ్ ఠాకూర్, కోశాధికారి నవీన్, కమిటీ సభ్యులు రాము నాయక్, అమిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఫర్నిచర్ అసిస్టెంట్ మూడు నెలల రెసిడెన్షియల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్

**- భద్రాద్రి కొత్తగూడెం యువతకు జిల్లా కలెక్టర్ పిలుపు**

**- నవంబర్ 6న కలెక్టరేట్‌లో డ్రాయింగ్‌పై టెస్ట్**

**- ఈ రెండవ విడత బ్యాచ్‌కు రిజిస్ట్రేషన్, వసతి మరియు భోజనం ఏర్పాటు**

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ అక్టోబర్ 30( తెలంగాణ పత్రిక)

ఫర్నిచర్ అసిస్టెంట్ మూడు నెలల రెసిడెన్షియల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా ఉపాధి పొందే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడెం జిల్లా యువతకు కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ గారు పిలుపునిచ్చారు. దీనికి గాను నవంబర్ 6న కలెక్టరేట్‌లో డ్రాయింగ్‌పై టెస్ట్ నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా యువత ఫర్నిచర్ ప్రొడక్షన్, ఇన్‌స్టలేషన్ మరియు మెషిన్ ఆపరేషన్ రంగాల్లో నైపుణ్యం సాధించి స్థిరమైన ఉద్యోగ అవకాశాలు పొందగలరని ఆయన చెప్పారు. జిల్లాలో ఇప్పటికే మొదటి విడతలో 8 మంది గిరిజన యువత NSTI-FFSC, హైదరాబాద్‌లో శిక్షణ పూర్తి చేశారని, వారు ?15,000 వేతనంతో అప్రెంటిస్‌గా ఉన్నారని




తెలిపారు. ఇప్పుడు ఈ కార్యక్రమం ద్వారా రెండవ విడతకు 20 మంది అభ్యర్థులు ఎంపిక చేయబడనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఒక బ్యాచ్ తరువాత మరో బ్యాచ్‌కు శిక్షణ ఇవ్వనున్నట్లు కూడా తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు నవంబర్ 5 లోపు ఈ క్రింది గూగుల్ ఫారం ద్వారా లేదా క్యూ ఆర్ కోడ్ ద్వారా రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. డ్రాయింగ్‌పై టెస్ట్ నవంబర్ 6, 2025 న ఉదయం 10 గంటలకు కలెక్టరేట్‌లో నిర్వహించబడుతుందని, ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ నవంబర్ 15, 2025 నుండి హైదరాబాద్‌లో ప్రారంభమవుతుందని తెలిపారు. అభ్యర్థుల అర్హతలు - కనీసం 10వ తరగతి ఉత్తీర్ణత. - 18 - 35 సంవత్సరాల వయస్సు. - డ్రాయింగ్ టెస్ట్‌లో ఉత్తీర్ణత. - ఆధార్, బ్యాంక్ అకౌంట్, పాన్ కార్డు తప్పనిసరి. - ఆధార్ మరియు బ్యాంక్ అకౌంట్‌లు అభ్యర్థి మొబైల్ నంబర్‌తో లింక్ అయి ఉండాలి. శిక్షణ పూర్తయిన తర్వాత నెలకు రూ.15,000 నుండి రూ.30,000 వరకు వేతనంతో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ వివరించారు. రిజిస్ట్రేషన్, వసతి మరియు భోజనం ఏర్పాటు కాగా, రిజిస్ట్రేషన్ ఫీజు జిల్లా యంత్రాంగం తరఫున అందించనుండగా, దిలీప్ వర్మ పథకం కింద అభ్యర్థుల కోసం హైదరాబాద్‌లో వసతి మరియు భోజన సదుపాయం అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

# రక్తదానం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

**-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్**

**-పోలీస్ అమరవీరుల సంస్మరణ లో బాగంగా రక్తదాన శిబిరం**

అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక)

పోలీస్ అమరవీరుల సంస్మరణ లో భాగంగా పోలీసు అమరవీరుల త్యాగలను స్మరిస్తూ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. బ్లడ్ డొనేషన్ క్యాంప్ కు ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ హాజరుకావడం జరిగింది.ఈ సందర్భంగా డీఎస్పీ లు వెంకటరమణ ,రఘు చంధర్, వివిధ సర్కిళ్ల సి. ఐ లు, ఎస్సై లు మరియు పోలీస్ సిబ్బంది, యువత స్వచ్ఛంద రక్తదానం చేశారు సుమారు 200 యూనిట్ల బ్లడ్ ను సేకరించడం జరిగిందని రెడ్ క్రాస్ సొసైటీ తెలిపింది. పోలీస్ అమరవీరుల సంస్మరణలో భాగంగా ప్రతీ సంవత్సరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాకు నిర్వహిస్తున్నామన్నారు. పోలీస్ అమరవీరులను ఎప్పటికీ మర్చిపోకుండా,నిత్యం



గుర్తు చేసుకోవడానికి జిల్లాలో పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పోలీసులు చేపడుతున్న ఇట్టి కార్యక్రమాలకు యువత నుండి అనూహ్య స్పందన రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ద్వారా తాజాగా శరీరంలోకి కొత్త రక్తం ఉత్పత్తి అయ్యి ఆరోగ్యంగా ఉంటామని



సూచించారు. కావున ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడడటానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క రక్తదాన శిబిరంలో పాల్గొని బ్లడ్ డొనేట్ చేసిన ప్రతి ఒక్కరికి పోలీస్ శాఖ తరపున అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీలు వెంకటరమణ ,రఘు చందర్, డాక్టర్ దీపిక, ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ సిరిసిల్ల శ్రీనివాస్, ఎస్ బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సైదులు, వేణు,సి.ఐ లు రామ్ నరసింహ రెడ్డి, రవి, కరుణాకర్, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, యువత పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని పురస్కరించుకొని 5కే రన్ పరుగు

**-శుక్రవారం ఉదయం 6 గంటలకు స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ప్రారంభం.**

**-ప్రజలు, యువత, విద్యార్థులు ఉద్యోగులు, మహిళలు అందరికీ ఆహ్వానం.**

**-పట్టణంలోని ప్రధాన కూడళ్ల గుండా కొనసాగనున్న పరుగు.**

**-మండలాల వారీగా ర్యాలీ నిర్వహణ.**

**-ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్**

అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక)

ఆదిలాబాద్ పట్టణంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నందు రేపు ఉదయం సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని పురస్కరించుకొని నిర్వహిస్తున్న 5కే రన్ కార్యక్రమంలో ప్రజలు విద్యార్థులు యువత ఉద్యోగులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్ పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్




ఐపీఎస్ ఆదేశాల మేరకు రేపు నిర్వహించబడుతున్న 5కే రన్ కార్యక్రమం అదనపు ఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్ చే ఉదయం ఇందిరా ప్రదర్శిని స్టేడియం నందు ప్రారంభమై పట్టణంలోని ప్రధాన కూడళ్ల లైనా కలెక్టర్ చౌరస్తా ఎన్టీఆర్ చౌక్ వినాయక చౌక్ నేతాజీ చౌక్ అంబేద్కర్ చౌక్ వరకు కొనసాగి తిరిగి అదే మార్గంలో ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ముగుస్తుందని తెలిపారు. జాతీయ సమగ్రత ఐక్యతను కాపాడే విధంగా నిర్వహించే ఈ పరుగు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. పట్టణంలోని వన్ టౌన్, టూ టౌన్, మావల, సాయుధ పోలీసు దళం, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది ప్రత్యేకంగా పాల్గొంటూ పరుగున విజయవంతం చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ పోలీస్ స్టేషన్లో పరిధిలో ప్రజలు యువత యూనిటీ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## అమరవీరుల వారోత్సవాలు....పోలీసుల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

ఇబ్రహీంపట్నం అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక):-



పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా ఇబ్రహీంపట్నంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి,ఇబ్రహీంపట్నం ఏసిపి కేపీవీ రాజు, ఇబ్రహీంపట్నం, యాచారం,ఆదిభట్ల,మంచాల,గ్రీన్ ఫార్మా సీటీ,మాడ్గుల పోలీస్ స్టేషన్ల పరిధిలోని సీఐ లు,ఎస్ఐ లు,యువకులు,విద్యార్థులు వివిధ సంఘాల నేతలు పాల్గొనడం జరిగింది.యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ నందిశ్వర్ రెడ్డి,ఎస్ఐ మధు ఆధ్వర్యంలో ఈగ నవీన్ రెడ్డి,వంగ సంజీవ రెడ్డి రక్తదాన శిభిరంలో పాల్గొనడం జరిగింది.

## జనవిజ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ సంబరాల గోడపత్రిక ఆవిష్కరణ.




కోదాడ : అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక)

నవంబర్ నెలలో నిర్వహించే సైన్స్ సంబరాల చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ కు సంబంధించిన గోడపత్రిక ను గురువారం కోదాడ పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు చేతుల మీదుగా ఆవిష్కరించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక విద్యార్థుల్లో ఉన్న శాస్త్రీయ విజ్ఞానాన్ని అంతర్గతంగా దాగి ఉన్న మేధా సంపత్తిని వెలికితీయడానికి నిర్వహిస్తున్న ఈ సైన్స్ టాలెంట్ టెస్ట్ జిల్లాలోని ప్రతి హై స్కూల్లో తప్పకుండా నిర్వహించాలని తెలియజేశారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ జాఫర్, జిల్లా ఉపాధ్యక్షుడు బడుగుల సైదులు, జిల్లా ఉపాధ్యక్షుల పుప్పాల కృష్ణమూర్తి, జిల్లా కార్యదర్శి మక్బూల్ పాషా, రిటైర్డ్ ఉద్యోగులు రాంబాబు పాల్గొన్నారు.పాఠశాల స్థాయి నవంబర్ 7న,మండల స్థాయి నవంబర్ 21 నా, జిల్లాస్థాయి 28న, రాష్ట్రస్థాయి డిసెంబరు 12 నుండి 14 వరకు జరుగునని నిర్వాహకులు తెలిపారు.

## కరకగూడెం పోలీస్ స్టేషన్‌పై డీఎస్పీ రవీందర్ రెడ్డి ఆకస్మిక తనిఖీ



పినపాక,, అక్టోబర్ 30(తెలంగాణ పత్రిక)

కరకగూడెం పోలీస్ స్టేషన్‌లో గురువారం డీఎస్పీ రవీందర్ రెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. స్టేషన్ రికార్డులు, విధులు నిర్వహణ విధానం, స్టేషన్ పరిసరాలు పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. పోలీసు సిబ్బంది క్రమశిక్షణ, ప్రజల పట్ల మర్యాద, కేసుల విచారణలో వేగం వంటి అంశాలపై సూచనలు చేశారు. ఈ తనిఖీలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## మళ్లీ తెగిన కాజ్వే నిలిచిపోయిన రాకపోకలు

**-మరలా స్పందన ఎప్పుడు?**

అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక)



చోడవరం వడ్డాది రహదారి మధ్యలో విజయరామరాజుపేట వద్ద తాచెరు నదిపై గల డైవర్షన్ మరలా గండిపడింది. నెల రోజుల క్రితం సుమారు 16 లక్షల రూపాయలతో ఈ కాజ్వే నిర్మించారు. ఇంతలోనే మరలా వరదలు రావడం ఆ పేరుతో గండి కొట్టడం షరా మామూలుగా మారిపోయింది. అప్పట్లోనే సుమారు రెండు మాసాలపాటు రాకపోకలు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఇప్పుడు కూడా అదే పరిస్థితి నెలకొనడంతో అధికారులు ప్రజాప్రతినిధులు ఎప్పుడు స్పందిస్తారని ప్రశ్నిస్తున్నారు. బి ఎన్ రోడ్డుల గల ఈ ప్రధాన రహదారి మీదుగా మాడుగుల నర్సీపట్నం పాడేరు వంటి ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటారు. విశాఖ ఉమ్మడి జిల్లాలో ఇదొక ప్రధాన రహదారి. ఈ నేపథ్యంలో ఈ రహదారి నిర్మాణానికి ఎన్నో అవతారాలు అడ్డంకులు ఏర్పడుతున్నాయి. అధికారులు ప్రభుత్వం కూడా చిత్తశుద్ధితో పనిచేయడం లేదంటూ ప్రజాసంఘాలు ప్రజలు మండిపడుతున్నారూ. తాజాగా సంబంధించిన తుఫాన్ మూలంగా ఈ కాజు వే కోతకు గురైంది ఈ నేపథ్యంలో అధికారులు ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి ఉన్న నిర్మాణ పనులు ప్రారంభించాలని ముఖ్యంగా ప్రధాన బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.